# మన్నెంలో...

సంపుటి 21 సంచిక 3 జూలై - సెప్టెంబరు - 2017


## ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



ప్రైవేటు సర్క్యులేషన్ కొరకు

**ఎడిటోరియల్ టీం**

పి.యస్. అజయ్‌కుమార్

ఎల్. మల్లిక్

పి. రఘు

పి. త్రినాధరావు

టి. కాంతారావు

**అడ్వైజరీ కమిటీ**

కె. గంగారావు

ఇ. మహాలక్ష్మి

బి. సూర్యం

బి. చక్రధర్

ఎ. సూర్యనారాయణ

ఎ. కృష్ణారావు

పి. గున్నమ్మ

**చిత్రకారులు**

బి. హరి



**ప్రచురణకర్త**

'పరిచయ్'
ప్లాట్ నెం. 110, ఎండాడ
సెనోరా బీచ్ రిసార్ట్స్ దగ్గర
విశాఖపట్నం - 530 045
ఫోన్ : 0891-2526663
2735332
e-mail : mannemlo@laya.org.in
Web : www.laya.org.in

**ముద్రణ**

**రియల్‌టైమ్ కంప్యూటర్ సర్వీసెస్**
29-42-18,
ఎస్.బి.ఐ. కోలని
జడ్జికోర్టు ఎదురుగా
విశాఖపట్నం - 530 020
ఫోన్ : (0891) 2565270


## సంపాదకీయం

ఆదివాసీ ప్రాంతాలలో భూమి హక్కుల స్థిరీకరణ లేదా నిర్ధారణ జరిగినప్పుడల్లా ఆదివాసేతరుల చేతిలో వున్న భూ విస్తీర్ణం పెరిగిపోతూ వస్తుంది. ఇది ఒక చారిత్రిక సత్యం. కోనేరు రంగారావు కమిటీ నివేదికలలో అధ్యాయం తొమ్మిదిలో ఆదివాసీ ప్రాంతాలలో భూ పరాయికరణను వివరంగా చర్చించి చాలా సూచనలు చేసింది. ఆదివాసీలు వున్న రాష్ట్రాలలో వారి భూముల రక్షణకు చట్టాలు వున్నమాట నిజమే అయినా వాటన్నిటిలో మన రాష్ట్రంలో వున్న 1/70 చట్టమే చాలా మెరుగైనది. విప్లవాత్మకమైనది అయిన అది ఆదివాసీల నుండి భూములు పోకుండా అడ్డుకోలేకపోయింది. చట్టాలు ఎంత గొప్పగానైనా ఉండవచ్చు కానీ వాటిని అమలు చేయునప్పుడు అవి షో కేసులో అందమైన బొమ్మల పుస్తకాలలో ఉండగలవు. అంబేద్కరు ఒకసారి ఏమన్నారంటే మంచి రాజ్యాంగం చెడ్డవారి చేతిలో వుంటే దానివల్ల ప్రజలకు ఏ మేలు జరగదు. అదే మంచివారి చేతిలో ఉన్న రాజ్యాంగం చెడ్డదే అయినా అది మంచి చేయడానికి ఆటంకం కాబోదు. అంతిమంగా అధికారంలో వున్న మనుషుల రాజకీయ సంకల్పం మీదనే చట్టాల చట్టాలు అమలు కావడం కాకపోవడం వుంటుంది. ఆదివాసీలకు సంబంధించి ఈ సంకల్పం గతంలో ఎంతో కొంత వుండేదేమో ఇప్పుడైతే అది భూతద్దం పెట్టి వెతికి చూసినా కనిపించటం లేదు. ఇందుకు భూములు వరకు పోనవసరం లేదు. నిన్న మొన్నటి వరకు మన్యాన్ని కుదుపేసిన మలేరియా జ్వరాల సంగతే చూద్దాం. జూలైలో మలేరియా జ్వరాలు రావడం పరిపాటి. అది అందరికీ తెలిసిన విషయం కాని జనవరి నుండి ప్రభుత్వం ఏమి చేయలేదు. తీరా పత్రికలు, మీడియాలో మరణాల వార్తలు రాగానే అధికారులు పరుగులు పెట్టారు. 2018 జూలైలో కూడా మనం ఇదే నాటకం చూడబోతాము. ఈ పరిస్థితి మారాలంటే అది ఆదివాసీల చేతిలోనే వుంది.

---

ఇందులో....


మారుతున్న చట్టాలు - వ్యవసాయ కార్మికులు ........ 1
వరమా? శాపమా? ........ 6
ఆదివాసీల అనారోగ్యానికి వారి అమాయకత్వమే కారణమా? ........ 10
భరోసానివ్వని హెల్ప్‌లైన్‌లు ........ 17
ఉత్తమ యువ సామాజిక కార్యకర్త పురస్కారం ........ 19
వెబ్ ల్యాండ్ సమస్యలకు పరిష్కారం? ........ 24
భవన నిర్మాణ కార్మికుల అవగాహన సదస్సు ........ 27
పరిచయ్ కార్యక్రమాలు ........ 30



'మన్నెంలో...' ప్రచురింపబడే వ్యాసాల్లోని అభిప్రాయాలు ఆయా రచయితలవి మాత్రమే. పత్రిక వాటితో ఏకీభవించిందని అనుకోరాదు.

1990కి ముందు




1990 తరువాత




# మారుతున్న చట్టాలు - వ్యవసాయ కార్మికులు

> 1990కి ముందు చట్టాలను గనుక మనం చూస్తే అవి ప్రాథమికంగా శ్రమ దోపిడీ నుండి కార్మికులను రక్షించడం, వనరులు, ప్రధానంగా భూమిపై వ్యవసాయ కార్మికులకు హక్కు కల్పించడం, వారి చేతిలో వున్న భూమి, వారి నుండి జారిపోకుండా రక్షించడానికి ఉద్ధేశించినవిగా మనకు కన్పిస్తాయి.

సరళీకరణ విధానాలు అమల్లోకి వచ్చి 25 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో వ్యవసాయ కార్మికులపై వాటి ప్రభావాలను గూర్చి వ్యాసం చర్చిస్తుంది. నేడు 30 సంవత్సరాల లోపు వయస్సు వున్నవారు 1990 నాటికి 5 సం॥రాల వయస్సు వారై వుంటారు. 45 సం॥రాలు దాటినవారు 20 సంవత్సరాల యువతీ, యువకులై వుండి వుంటారు. ప్రపంచీకరణ, సరళీకరణ విధానాలకు ముందున్న గ్రామీణ, పట్టణ సమాజం, 1990ల తరువాత అదే గ్రామీణ, పట్టణ సమాజం ఒకటి కావని మనకు జీవిత అనుభవం, పరిశీలనా జ్ఞానం స్పష్టంగా తెలియజేస్తున్నాయి. వివిధ ప్రజా (సాంఘిక) సమూహాలపై మార్పుల ప్రభావాలను అన్ని కోణాల నుండి మదింపు జరపవలసి వుంది. వ్యవసాయ కార్మికులు వారికి సంబంధించి చట్టాలలో వచ్చిన మార్పులు, ప్రభాలను గూర్చి కొన్ని ఆలోచనలు.

వ్యవసాయ కార్మికుల కోణం నుండి వారికి ఉపకరించే, ప్రభావితం చేసే చట్టాలు 1990కి ముందు ఏమి వున్నాయి? 1990 తరువాత ఏమి వచ్చాయి? వాటికి వీటికి తేడాలు ఏమిటో మనం పరిశీలించాలి.

1990కి ముందు చట్టాలను గనుక మనం చూస్తే అవి ప్రాథమికంగా శ్రమ దోపిడీ నుండి కార్మికులను రక్షించడం, వనరులు, ప్రధానంగా భూమిపై వ్యవసాయ కార్మికులకు హక్కు కల్పించడం, వారి చేతిలో వున్న భూమి, వారి నుండి జారిపోకుండా రక్షించడానికి ఉద్ధేశించినవిగా మనకు కన్పిస్తాయి.

1947 స్వాతంత్రం తరువాత రాజ్యాంగం అమలులోకి రావడానికి (1950 కి) ముందు, 1947-1950 మధ్య కాలంలో కార్మికులు, అందునా అసంఘటిత కార్మికుల శ్రమ దోపిడిని నిలువరించేందుకు వచ్చిన చట్టం, కనీస వేతనాలు చట్టం - 1948. ఈ చట్టం ప్రకారం, చట్టం నిర్ధేశించిన (కనీస) వేతనాల కంటే యజమాని తక్కువ ఇవ్వరాదు. (ఎక్కువ ఎంతైనా ఇవ్వవచ్చును). అలా తక్కువ ఇవ్వడం చట్టం ప్రకారం నేరం. ఈ చట్టం పట్టణ అసంఘటిత కార్మికులకేగాక గ్రామీణ వ్యవసాయ కార్మికులకు కూడా వర్తిస్తుంది. అయితే ఈ చట్టం నిజమైన అర్ధంలో (అసంఘటిత) కార్మికులకు కనీస వేతనాలు ఇప్పించలేకపోయిందనేది మనందరికీ అనుభవమే.

వ్యవసాయ కార్మికులు అంటే ఎవరు? అసలు కార్మికుడు/కార్మికురాలు అంటే ఎవరు? అంటే తనను శరీరంలోని శ్రమశక్తిని ఒక సరుకుగా (వస్తువుగా) వేతనానికి అమ్ముకొని జీవించే వారే 'కార్మికులు అని' మనం అర్థం చెప్పుకోవచ్చు. ఇదే పనిని వ్యవసాయ

తీగంటి బిడ్డంటే తేగ తెమ్మని ఏడ్పించదట

రంగంలో చేస్తున్న ప్రజా సమూహాన్ని మనం 'వ్యవసాయ కార్మికులు' అంటున్నాం. అయితే పట్టణ కార్మికునికి, గ్రామీణ వ్యవసాయ కార్మికునికి ఒక తేడా వుంది. గ్రామాలలో అనేకమంది చిన్న రైతులు వ్యవసాయం మీద వచ్చే ఆదాయం చాలక కార్మికులుగా కూడా పనులకు పోతుంటారు. ఒక్క సెంటు భూమిలేని కార్మికులు భూములను కౌలుకు తీసుకొని ఇటు కౌలు రైతులుగా అటు కార్మికులుగా జీవిస్తుంటారు. వీరుగాక ప్రభుత్వ భూ పంపిణీ ద్వారా బంజరు భూములు పొంది, అది చాలక కార్మికులుగా పనులకు వెళ్లేవారు వుంటారు. పశుపోషణ, ఇతర జీవాల పోషణ ద్వారా తమ గ్రామ పరిధిలో లభించే సహజ వనరుల నుండి కొంత ఆదాయం పొందుతూ కార్మికులుగా వున్న వారుంటారు. వీరందరూ వ్యవసాయ కార్మికులనే ప్రజా (సాంఘిక) సమూహంలోకే వస్తారు. వీరి వద్ద వ్యవసాయం చేసే నేర్పు, నైపుణ్యం, శక్తి వున్నాయి. కానీ ముఖ్యమైన భూమి లేదు. కొందరికి చాలినంత భూమి లేదు. భూమిలేని ఈ వ్యవసాయ కార్మికులకు భూమిపై హక్కును కల్పించడానికి, ఉన్న భూమిని కాపాడేందుకు, లేని భూమిని ఇచ్చేందుకు 1990కి ముందు చట్టాలు వచ్చాయి. 51990కి ముందు చట్టాలను గనుక మనం చూస్తే అవి ప్రాథమికంగా శ్రమ దోపిడీ నుండి కార్మికులను రక్షించడం, వనరులు, ప్రధానంగా భూమిపై వ్యవసాయ కార్మికులకు హక్కు కల్పించడం, వారి చేతిలో వున్న భూమి, వారి నుండి జారిపోకుండా రక్షించడానికి ఉద్ధేశించినవిగా మనకు కన్పిస్తాయి.

1956లో ఆంధ్రప్రదేశ్ రక్షిత కౌలుదారి చట్టం వచ్చింది. దీని ప్రకారం కౌలుదారుని భూమి నుండి ఏకపక్షంగా తొలగించడానికి వీలులేదు. మనం ఈ చట్టాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే కౌలుదారుల యొక్క కౌలు హక్కును కాపాడటంతోబాటు అతడ్ని ఆమెను క్రమానుగతంగా హక్కుదారుగా మార్చడం ఈ చట్టం యొక్క లక్ష్యంగా మనకు కనిపిస్తుంది.

1973లో భూసంస్కరణ చట్టం వచ్చింది. చట్టం నిర్ధేశించిన పరిమితికి మించి, అధికంగా ఉన్న భూమిని తీసుకొని, దాన్ని భూమిలేని వ్యవసాయ కార్మికులకు పంచడం దీని ఉద్దేశ్యం.

ఆంధ్రప్రదేశ్ అసైన్‌మెంటు భూముల బదలాయింపు నిషేధ చట్టం 1977. పేదలకు ఇచ్చిన (డి పట్టా / డి.కె.టి. పట్టా) పట్టా భూములు, సీలింగు మిగులు భూములు వారి చేజారిపోకుండా కాపాడేందుకు వచ్చింది. 1990కి ముందు ప్రభుత్వ భూముల పంపిణీ ప్రభుత్వం యొక్క ఒక ఎజెండాగా వుండింది.

అయితే ముందు చెప్పిన చట్టాలు ఏవీ వాటి నిజమైన స్ఫూర్తితో అమలు కాలేదన్నది నిజం, అందులో రెండవమాటకు తావులేదు. కాని ఈ చట్టాల వెనుక శ్రమదోపిడిని అరికట్టాలని, భూ పంపిణీ జరగాలనే స్ఫూర్తి వుంది, తద్వారానే సామాజిక న్యాయం, సమాజ ప్రజా స్వామీకీకరణ జరుగుతాయని మనం చేస్తూ వచ్చిన వాదనలను పాలక ప్రభుత్వాలు వీటి రూపంలో – కనీసం – సైద్ధాంతిక స్థాయిలోనైనా ఆమోదించాయి. రాజ్యాంగం ఆదేశిక సూత్రాలలో వున్న వనరుల వికేంద్రీకరణ, మొత్తం సమాజ ప్రయోజనాలకు వనరుల వినియోగం అనే సూత్రాలను వారు ఆమోదించవలసి వచ్చింది. కనుకనే ముందు ప్రస్తావించిన చట్టాలు ఉనికిలోకి వచ్చాయి. అయితే ఏ చట్టం వూరికే రాదు. దాని వెనుక సాంఘిక, రాజకీయ సమీకరణాలు, భావజాలాలు ఎన్నో వుంటాయి.

1990 తరువాత వచ్చిన మార్పు ఏమిటంటే, పైన ప్రస్తావించిన సైద్ధాంతిక అవగాహన నుండి పాలకవర్గాలు, వారి ప్రభుత్వాలు పూర్తిగా బయటపడ్డాయి. ఉదాహరణకి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వున్న రోజులలో ఒక విదేశీ కంపెనీ ద్వారా విజన్ 2020 అనే పత్రాన్ని తయారు చేయించారు. అందులో "చిన్న కమతాలు గిట్టుబాటు కావు" అనే సూత్రీకరణలు ఉన్నాయి. (ఆయన మాత్రం చిన్న కమతం నుండి ఎదిగి వచ్చినవాడేనన్న సత్యం ఇక్కడ గ్రహించాలి).



**1956లో ఆంధ్రప్రదేశ్ రక్షిత కౌలుదారి చట్టం వచ్చింది. దీని ప్రకారం కౌలుదారుని భూమి నుండి ఏకపక్షంగా తొలగించడానికి వీలులేదు. మనం ఈ చట్టాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే కౌలుదారుల యొక్క కౌలు హక్కును కాపాడటంతోబాటు అతడ్ని ఆమెను క్రమానుగతంగా హక్కుదారుగా మార్చడం ఈ చట్టం యొక్క లక్ష్యంగా మనకు కనిపిస్తుంది.**

**అయితే ముందు చెప్పిన చట్టాలు ఏవీ వాటి నిజమైన స్ఫూర్తితో అమలు కాలేదన్నది నిజం, అందులో రెండవమాటకు తావులేదు. కాని ఈ చట్టాల వెనుక శ్రమదోపిడిని అరికట్టాలని, భూ పంపిణీ జరగాలనే స్ఫూర్తి వుంది, తద్వారానే సామాజిక న్యాయం, సమాజ ప్రజా స్వామీకీకరణ జరుగుతాయని మనం చేస్తూ వచ్చిన వాదనలను పాలక ప్రభుత్వాలు వీటి రూపంలో – కనీసం – సైద్ధాంతిక స్థాయిలోనైనా ఆమోదించాయి.**

చిన్న కమతాలు గిట్టుబాటు కావు అంటే అర్థం ఏమిటి?దాన్ని తిరగేస్తే పెద్ద కమతాలు మాత్రమే గిట్టుబాటు అవుతాయని అర్థం. నేను ముందు ప్రస్తావించిన 1990కి ముందు భూమి చట్టాలన్నీ పెద్ద కమతాలను విభజించి చిన్న కమతాలను సృష్టించేవే, అలాగే అప్పటికే వున్న చిన్న కమతాలను రక్షించేవే. చిన్న కమతాలు గిట్టుబాటు కావు అని ఒకసారి అనుకున్న తరువాత అటువంటి చిన్న కమతాలను సృష్టించే చట్టాలను ఎవరైనా ఎందుకు అమలు పరుస్తారు? అందుచేత ఈ చట్టాలను సాంకేతికంగా రద్దు చేయకపోయినా, వాటి సంగతి పాలక వర్గాలు మర్చిపోయాయి.

మరోలా చెప్పాలంటే రాజ్యాంగంలోని వనరుల పంపిణీ, సామాజిక న్యాయం, సమాజ హితం వంటి ఆదేశిక సూత్రాలను కనీసం నోటి మాటగానైనా చెప్పేందుకు వారిప్పుడు సిద్ధంగా లేరు. 'శ్రమ' కూడా సరుకైనప్పుడు మార్కెట్ నియమాల ప్రకారం దాని (ధర) హెచ్చు తగ్గులను అనుమతించాలి. అంతేగాని కనీస వేతనాల చట్టం వంటి చట్టాల ద్వారా ప్రభుత్వం దాన్ని నియంత్రణ చేయకూడదు. మార్కెట్ ఆధారిత అభివృద్ధికి ఎలాంటి అడ్డంకులు వుండకూడదు. ఇదే 1990 తరువాత పాలకులు, పాలక ప్రభుత్వాలు తీసుకున్న వైఖరి.

'శ్రమ' కూడా సరుకైనప్పుడు మార్కెట్ నియమాల ప్రకారం దాని (ధర) హెచ్చు తగ్గులను అనుమతించాలి. అంతేగాని కనీస వేతనాల చట్టం వంటి చట్టాల ద్వారా ప్రభుత్వం దాన్ని నియంత్రణ చేయకూడదు. మార్కెట్ ఆధారిత అభివృద్ధికి ఎలాంటి అడ్డంకులు వుండకూడదు. ఇదే 1990 తరువాత పాలకులు, పాలక ప్రభుత్వాలు తీసుకున్న వైఖరి.

1990 తరువాత వ్యవసాయ కార్మికులకు ఉపకరించే కొన్ని చట్టాలు వచ్చాయి. ఇవి 1990కి ముందు నాటి చట్టాలకు భిన్నమైనవి. వనరులపై అధికారం, హక్కు, శ్రమ దోపిడి నుండి రక్షణగాకుండా శ్రమకు కొంత వేతన నగదు చెల్లింపు, కొన్ని సాంఘిక సంక్షేమ ఉపశమనాలను 'హక్కులు'గా గుర్తించడం ఈ చట్టాల లక్ష్యంగా కన్పిస్తుంది.

2006 మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజులు నైపుణ్యం అవసరంలేని శారీరక శ్రమ చేసి వేతనం పొందడాన్ని హక్కుగా గుర్తించింది. మిగిలిన 256 రోజులు కార్మికులు తమ శ్రమను బహిరంగ మార్కెట్ సూత్రాల ప్రకారం అమ్ముకోవాలి. ఈ చట్టంలోని సెక్షన్ 6 (1) ప్రకారం ఉపాధి హామీ పథకంలో వేతనాలను కనీస వేతనాల చట్టం 1948 నుండి మినహాయించారు. అంటే ఏమిటి? ఉపాధి హామీలో కనీస వేతనం అన్నది ఇక హక్కుకాదు. ఇప్పటి వరకు కనీస వేతనాల చట్టం 1948ని ప్రైవేటు వ్యక్తులు ఉల్లంఘిస్తూ వచ్చారు. ఇప్పుడు ప్రభుత్వం పబ్లిక్‌గా దాన్ని ఉల్లంఘించింది.

1948 కనీస వేతనాల చట్టాన్ని ప్రభుత్వాలు అమలు చేయకపోవడమంటే అది రాజ్యాంగం ప్రాథమిక హక్కులోని బలవంతపు శ్రమ క్రిందకు వస్తుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కులకు వ్యాఖ్యానం చెప్పగలదు. అట్టి వివరణలు అప్పుడు ప్రాథమిక హక్కుల నిర్వచనంలో భాగమౌతాయి. ప్రాథమిక హక్కులు రాజ్యాంగం ప్రాథమిక (బేసిక్) నిర్మాణంలో భాగం - దాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు కూడా లేదు. అయినా పార్లమెంటు ఉపాధి చట్టంలోని సెక్షన్ 6 (1) ని ఆమోదించింది. సుప్రీం కోర్టు దాన్ని రద్దు చేయలేదు.

సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కులకు వ్యాఖ్యానం చెప్పగలదు. అట్టి వివరణలు అప్పుడు ప్రాథమిక హక్కుల నిర్వచనంలో భాగమౌతాయి. ప్రాథమిక హక్కులు రాజ్యాంగం ప్రాథమిక (బేసిక్) నిర్మాణంలో భాగం - దాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు కూడా లేదు. అయినా పార్లమెంటు ఉపాధి చట్టంలోని సెక్షన్ 6 (1) ని ఆమోదించింది. సుప్రీం కోర్టు దాన్ని రద్దు చేయలేదు.

విద్యా హక్కు చట్టం 2009 సార్వత్రిక ప్రాథమిక విద్యను 'హక్కుగా' గుర్తించింది. ఆహార హక్కు చట్టం 2013 ప్రతి మనిషికి 5 కేజీల ఆహారం పొందే హక్కును గుర్తించింది. లైసెన్సుడు సాగుదార్ల చట్టం కౌలుదార్లకు బ్యాంకు నుండి పంట ఋణాలు పొందేందుకు ఉద్దేశించబడింది. కొత్త భూ సేకరణ చట్టం భూములపై ఆధారపడి జీవించే సాగుదార్లు, కౌలుదార్లు, కార్మికులను కూడా నిర్వాశితులుగా గుర్తించి వారికి పునరావాసం, పునర్నిర్మాణం హక్కులుగా గుర్తించింది.

అటవీ హక్కుల చట్టం ఆదివాసీలకు అటవీ భూములపై హక్కులను గుర్తించింది. సమాచారహక్కు చట్టం సమాచారాన్ని పొందడం ప్రతి ఒక్కరి హక్కుగా మార్చింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం వారికి కొన్ని



**ఒంటి కాలి మనిషి వానలో తిరుగుతాడు ? (బుడగలు)**

సౌకర్యాలను హక్కులుగా ఇస్తున్నది.

ఇందులో అటవీ హక్కుల చట్టాన్ని మినహాయిస్తే మిగిలినవన్నీ కొన్ని సంక్షేమ చర్యలకు 'హక్కుల' స్థాయి కల్పించేందుకు ఉద్దేశించినవి. **అయితే ఈ చట్టాలలో, ఆ హక్కులను పొందేందుకు వున్న అవకాశాలు, వాటి ఉల్లంఘన జరిగితే అందుకు బాధితులకు పరిహారాలు, రక్షణలు ఎంతో దుర్భలంగా వున్నాయి.**

వ్యవసాయ కార్మికులను గూర్చి మాట్లాడే సందర్భంలో భవన నిర్మాణ కార్మికుల చట్టాన్ని ప్రస్తావించడానికి ఒక కారణం వుంది. 1990 తరువాత ప్రపంచీకరణ విధానాలు వివిధ ప్రజా సమూహాలపై తమ ప్రభావాన్ని చూపాయని మనం ముందు ప్రస్తావించుకున్నాం కదా! మరి వ్యవసాయ కార్మికులపై ఎలాంటి ప్రభావాన్ని చూపాయి? ఆ కారణంగా 'వ్యవసాయ కార్మికుడు / కార్మికురాలు' అనే సాంఘిక పాత్రలో వచ్చిన మార్పులు ఏమిటో మనం తప్పక తెలుసుకోవాల్సి వుంది.

ముందుగా మనం జ్ఞాపకం వుంచుకోవాల్సిన అంశం ఏమిటంటే, మనది చాలా సంక్లిష్టమైన సమాజం. ఎంతో వైవిధ్యం కలది. ఒక జిల్లాలోనే భిన్న పరిస్థితులను చూస్తాం. కనుక వ్యవసాయ కార్మికులపై ప్రపంచీకరణ విధానాల ప్రభావం అన్ని ప్రాంతాల వ్యవసాయ కార్మికుల మీద ఒకేలా వుండకపోవచ్చును. సాంద్ర వ్యవసాయం వ్యాప్తి చెందిన డెల్టా ప్రాంతాల వ్యవసాయ కార్మికులు, మెట్టు ప్రాంతాలు, తోటలు (ప్లాంటేషన్) వ్యాప్తి చెందిన ప్రాంతాలు, ఆదివాసీ ప్రాంతాల వ్యవసాయ కార్మికుల మధ్య వైవిధ్యం కన్పిస్తుంది. పైన ప్రస్తావించిన అన్ని రకాలు తూర్పుగోదావరి జిల్లాలో కన్పిస్తాయి.

'చిన్న కమతాలు గిట్టుబాటు కావు' అన్న సూత్రీకరణ గూర్చి మనం ప్రస్తావించుకున్నాం కదా! 1990 తరువాత చిన్న కమతాలు గిట్టుబాటు గాకుండా వుండాలంటే ఏం చేయాలో అవన్నీ పాలకులు చేయడం మొదలుపెట్టారు. యూరోపియన్ దేశాలలో గ్రామీణ ప్రాంతాల భూములను స్వాధీనం చేసుకొని నగరాలలో వున్న పరిశ్రమలకు చవకైన శ్రామికులను అందజేయడానికి రైతులను భూముల నుండి బలవంతంగా వెళ్ళగొట్టారు. ప్రజాస్వామ్యంలో అది కుదరదు. ఎందుకంటే ప్రతి 5 సం॥రాలకు ఒకసారి ఓట్ల కోసం నాయకులు ప్రజలవద్దకు పోవాలి. కనుక పొమ్మనకుండా పొగ పెట్టినట్లుగా చిన్న రైతులను వ్యవసాయం నుండి బయటకు పంపే విధానాలను అనుసరిస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే పెద్ద రైతులు మాత్రమే వ్యవసాయంలో వుండి మిగిలిన చిన్న, చితక రైతులు భూములు వదిలేసి నగరాలకు చేరుకోవాలి. వారందరూ చవకైన శ్రామికులుగా మారాలి.

పాలక పార్టీల మధ్య ఎన్ని విభేదాలు వున్నప్పటికీ వారందరి మధ్య ఈ విషయంలో స్థూలంగా ఏకాభిప్రాయం వున్నది. అందుకే ఎన్నికలలో ఎవరు గెలిచినా ముందు ప్రస్తావించిన విధానానికి ఏ ఆటంకము లేదు. ఆ కారణంగా వారు వ్యవసాయాన్ని గిట్టుబాటుకాని విధంగా మార్చారు. చిన్న రైతులు, కౌలుదార్లు, వ్యవసాయ కార్మికులు, చేతిపనివారలు పూర్తిగా వ్యవసాయంలోని ఉపాధి మీద ఆధారపడి జీవించగలిగే పరిస్థితులు నేడు లేవు. వ్యవసాయరంగాన్ని సంక్షోభంలోకి నెట్టారు. మరోవైపు విద్య, ఆరోగ్యం మార్కెట్‌లో సరుకుగా మారాయి. దాంతో ఖర్చులు పెరిగాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయ కార్మికులు జీవన సమరంలో నిలబడేందుకు వ్యవసాయానికి బయట కూడా ఉపాధి పనులు వెతుక్కుంటున్నారు. చేపలు, రొయ్యల చెరువులలో కూలీగా, దగ్గరి పట్టణాలు, నగరాల్లో పాక్షిక వలసకూలీగా, భవన నిర్మాణ కార్మికునిగా, రవాణా రంగంలో కార్మికునిగా, క్వారీ, ఇటుకబట్టీల కార్మికులుగా ఇలా వారు పలు రూపాలను మార్చుకుంటూ ఇటు వ్యవసాయంలో వుంటూనే అటు దశావతారాలను ఎత్తడం ద్వారా జీవన సమరాన్ని సాగిస్తున్నారు. వ్యవసాయ కార్మికుని పాత్రలో ప్రపంచీకరణ విధానాలు తెచ్చిన మార్పు ఇదే. వ్యవసాయం ఇక ఏ మాత్రం గిట్టుబాటుకాని స్థితిలో రైతుకు భూమిపై ఆసక్తి తగ్గింది.



యూరోపియన్ దేశాలలో గ్రామీణ ప్రాంతాల భూములను స్వాధీనం చేసుకొని నగరాలలో వున్న పరిశ్రమలకు చవకైన శ్రామికులను అందజేయడానికి రైతులను భూముల నుండి బలవంతంగా వెళ్ళగొట్టారు. ప్రజాస్వామ్యంలో అది కుదరదు. ఎందుకంటే ప్రతి 5 సం॥రాలకు ఒకసారి ఓట్ల కోసం నాయకులు ప్రజలవద్దకు పోవాలి. కనుక పొమ్మనకుండా పొగ పెట్టినట్లుగా చిన్న రైతులను వ్యవసాయం నుండి బయటకు పంపే విధానాలను అనుసరిస్తున్నారు.

చేపలు, రొయ్యల చెరువులలో కూలీగా, దగ్గరి పట్టణాలు, నగరాల్లో పాక్షిక వలసకూలీగా, భవన నిర్మాణ కార్మికునిగా, రవాణా రంగంలో కార్మికునిగా, క్వారీ, ఇటుకబట్టీల కార్మికులుగా ఇలా వారు పలు రూపాలను మార్చుకుంటూ ఇటు వ్యవసాయంలో వుంటూనే అటు దశావతారాలను ఎత్తడం ద్వారా జీవన సమరాన్ని సాగిస్తున్నారు. వ్యవసాయ కార్మికుని పాత్రలో ప్రపంచీకరణ విధానాలు తెచ్చిన మార్పు ఇదే.

భూమికావాలనే భూదాహం తగ్గింది.

మారిన పరిస్థితులలో వ్యవసాయ కార్మికుల నిర్మాణానికి మన ముందున్న సవాళ్ళు, అవకాశాలు ఏమిటో చూడాలి. **'ఇంత వరకూ తత్త్వవేత్తలు ప్రపంచాన్ని నిర్వచించారు. కానీ అసలు విషయం దాన్ని మార్చడం'** అని మార్క్స్ మహాశయుడు అన్నాడు. అందుచేత వ్యవసాయ కార్మికుల జీవితాల మార్పుకు మనం ఏమిచేయాలో, ఏమి చేయవచ్చునో లోతుగా ఆలోచించాలి. ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూనే 1990 తరువాత వచ్చిన కొత్త చట్టాలు ఇస్తున్న అవకాశాలను తప్పక ఉపయోగించుకోవాలి. ఈ చట్టాలను మనం జాగ్రత్తగా పరిశీలిస్తూ వీటిలో వున్న "హక్కులు" పట్ల కార్మికులకు చైతన్యం కల్గించి, వాటి అమలుకు డిమాండ్ చేసే విధంగా వారిని సంఘటిత పర్చాలి. వీటిని సాధించుకుంటూనే వాటిని విస్తృతపర్చాలి.

ఉదాహరణకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని 100 రోజుల పని తమ 'హక్కు' అనుకునే స్థితిలో గ్రామీణ కార్మికులు లేరు. గ్రామాలలో అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలల్లో వున్నది పేదల పిల్లలు. 'స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ' (ఎస్.ఎమ్.సి.) విద్య హక్కు చట్టం ఏర్పాటు చేసిన పర్యవేక్షణ సాధనం. కానీ ఎక్కడా ఇవి వుండవు. గ్రామీణ పేదలకు మనిషికి 5 కేజీలు ఆహారం పొందే హక్కు వుందని ఆహార భద్రత చట్టం చెపుతుంది. ప్రభుత్వం భూమిని సేకరిస్తే ఆ భూమిపై ఆధారపడిన సాగుదార్లు, కౌలుదార్లు, వ్యవసాయ కార్మికులు, చేతి వృత్తుల వారు పునరావాసం పొందుటకు అర్హులని కొత్త భూసేకరణ చట్టం (2013) చెపుతుంది. కౌలుదార్లను లైసెన్సుడు సాగుదార్లుగా గుర్తించి వారికి ఋణ అర్హత కార్డులు ఇవ్వాలంటుంది లైసెన్సుడు సాగుదార్ల చట్టం. పట్టణాలు, నగరాలలో పని చేస్తున్న భవన నిర్మాణం కార్మికులు వాస్తవంగా గ్రామాల నుండి నెట్టి వేయబడిన వ్యవసాయ కార్మికులే. వారి కుటుంబాలన్నీ గ్రామంలోనే వున్నాయి. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం వారికి కొన్ని సంక్షేమ పథకాలను హక్కుగా గుర్తించింది.

అవినీతిని అరికట్టే పేరున ప్రభుత్వం తెస్తున్న "బయోమెట్రిక్" టెక్నాలజీ చట్టం ఇచ్చిన హక్కులను అడ్డుకుంటున్నది. వేలిముద్రలు సరిపోలేదని రేషన్ ఇవ్వడం లేదు. ఆధారు సీడింగ్ అవ్వలేదని ఉపాధి పనికి జాబ్‌కార్డులు ఇవ్వడం లేదు. చట్టం ఇచ్చిన హక్కులను టెక్నాలజీ ఎలా తీసేస్తుంది? 'వెబ్‌లేండ్' పేరుతో డిజిటలైజ్ చేసిన భూమి రికార్డులు గ్రామీణ పేద సాగుదార్లు, కౌలుదార్ల (వీరందరూ మన వ్యవసాయ కార్మికులలో భాగమే) హక్కులను ఏకపక్షంగా తొలగిస్తున్నది. ఇలా కొత్త చట్టాల రూపంలో కొత్త అవకాశాలు, టెక్నాలజీ రూపంలో సరికొత్త సవాళ్లు మన ముందుకు వస్తున్నాయి. 'ముల్లును ముల్లుతోనే తీయాలి' అన్నట్లుగా టెక్నాలజీని దానితోనే కొట్టాలి. ప్రతీనెల 20వ తేది తరువాత, వచ్చే నెల రేషన్‌దార్ల రిజిష్టర్లు ఆన్‌లైన్‌లో మనకు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుత నెల, వచ్చే నెల రెండు రిజిష్టర్లను మనం డౌన్‌లోడ్ చేసుకొని రేషన్‌షాపుల వద్ద ప్రజా పర్యవేక్షిక శిబిరాన్ని 1వ తేదీ నుండి 10వ తేదీ మధ్య మన వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్వహించవచ్చు. ఎవరికి రేషన్ అందలేదో, ఎవరి కార్డులు తొలగించబడ్డాయో తెలిసిపోతుంది. వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఈ కొత్త టెక్నాలజీపై పట్టు సాధించాలి. మారిన పరిస్థితులలో బహుముఖ కోణాలలో, బహుముఖ రంగాలలో పనిని విస్తరింపచేయడం ద్వారాను, సృజనాత్మకంగా పని పద్ధతులను రూపొందించుకోవడం ద్వారా మాత్రమే వ్యవసాయ కార్మికులను మనం చేరుకోగలమని, వారిని సంఘటిత పర్చగలమని మనం తప్పక గుర్తించాలి.



**పి.యస్. అజయ్‌కుమార్**
రాష్ట్ర కో-కన్వీనర్, రైతు స్వరాజ్య వేదిక & ఎపివివియు
E-mail : psajay123@gmail.com

**ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూనే 1990 తరువాత వచ్చిన కొత్త చట్టాలు ఇస్తున్న అవకాశాలను తప్పక ఉపయోగించుకోవాలి. ఈ చట్టాలను మనం జాగ్రత్తగా పరిశీలిస్తూ వీటిలో వున్న "హక్కులు" పట్ల కార్మికులకు చైతన్యం కల్గించి, వాటి అమలుకు డిమాండ్ చేసే విధంగా వారిని సంఘటిత పర్చాలి. వీటిని సాధించుకుంటూనే వాటిని విస్తృతపర్చాలి.**

**అవినీతిని అరికట్టే పేరున ప్రభుత్వం తెస్తున్న "బయోమెట్రిక్" టెక్నాలజీ చట్టం ఇచ్చిన హక్కులను అడ్డుకుంటున్నది. వేలిముద్రలు సరిపోలేదని రేషన్ ఇవ్వడం లేదు. ఆధారు సీడింగ్ అవ్వలేదని ఉపాధి పనికి జాబ్‌కార్డులు ఇవ్వడం లేదు. చట్టం ఇచ్చిన హక్కులను టెక్నాలజీ ఎలా తీసేస్తుంది?**

**నెమలి కూసినట్లు పికిలి కూయబోయి పిత్తుక చచ్చిందట**




## వరమా? శాపమా?

తెలంగాణా ప్రభుత్వం ప్రారంభించిన భూ రికార్డుల ప్రక్షాళన సమగ్ర భూ సర్వే (CLS) రాష్ట్రంలోని గిరిజన భూమి హక్కులకు సంబంధించి కందిరీగల తుట్టెను కుదిపినట్లే కనబడుతున్నది. నిజాం కాలం నుంచి నేటి వరకు వివిధ ప్రభుత్వాలు అనేక భూ విధానాలు ప్రవేశపెట్టాయి. అవన్నీ గిరిజనులను వారి భూమి నుంచి వేరుచేసి, వారిని ఆందోళన బాటనే పట్టించాయి. నిజాం కాలంలో 1920లలో అమలు చేసిన బయటి వారిని పిలిచి భూములు ఇచ్చే విధానం గిరిజన ప్రాంతాలలోకి గిరిజనేతరుల వలసలకు దారివేసింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపైన, జనాభా సమీకరణాలపైన అది ప్రభావం చూపింది. సివాయే జమాబంది భూములపై (ప్రభుత్వ భూములు) ఆక్రమణ ల్యాండ్ రెవిన్యూ చెల్లించిన వారికి రెవిన్యూ అధికారులు భూమిని కేటాయించడం ప్రారంభించారు. దానితో బయటి సంపన్నులు గిరిజన ప్రాంతాల్లో భూములను పాదాక్రాంతం చేసుకోగలిగారు. నిజాం ప్రభుత్వం అమలులోకి తెచ్చిన మరో విధానం "హర్రాజ్" వల్ల (రైతులకు భూమిని అమ్మే కార్యక్రమం) 1940–50లలో గిరిజనులు భూమిని కోల్పోవడం మరింత ఎక్కువైంది. ప్రభుత్వ భూ అమ్మకాలలో భూమి కొనాలనుకున్న వారు "డిన్నర్ టాక్సు" రెవిన్యూ అధికారులకు కడితే చాలు భూమి వారి స్వంతమయ్యేది. ఇది 'జల్సాపట్టీగా' పేరుమోసింది. ఆదిలాబాద్ జిల్లా గిరిజనుల భూములను దీని ద్వారా గిరిజనేతరులు పొందారు. మరోవైపు అధికారులు రిజర్వు ఫారెస్టులను విస్తరింపజేశారు. దీనివల్ల గిరిజనులు మరింత భూమిని కోల్పోయారు. నిజాం అనుసరించిన ఇటువంటి విధానాల వల్లనే కొమరం భీమ్ తిరుగుబాటు జరిగింది. బయటి పెట్టుబడిదారులు ప్రవేశించి, కౌలుదారీ వ్యవస్థ ద్వారా గిరిజనుల సంప్రదాయిక భూమిహక్కు, ప్రకృతి వనరుల హక్కులను కొల్లగొట్టడం కొనసాగింది. రెండు సంస్కృతుల మధ్య ఘర్షణలో పాలనా యంత్రాంగం గిరిజనేతరులకే కొమ్ముకాసింది.

ఈ సంఘర్షణల వల్ల ట్రైబల్ ఏరియా రెగ్యులేషన్ చట్టం, 1359 ఫసలీ (1949), నోటిఫైడ్ ట్రైబల్ ఏరియా రూల్స్, 1949 వచ్చాయి. తర్వాత ట్రైబల్ ఏరియా రెగ్యులేషన్ 1959 ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ఏరియా ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్స్ 1 ఆఫ్ 59 (ఎల్.టీ.ఆర్) గా మారింది. ఇది తెలంగాణలో 1963 డిసెంబరు 1 నుంచి అమల్లోకి వచ్చింది. భూమి బదలాయింపు నిబంధనల్లో లోపాలను 1970లో సవరణల ద్వారా సరిచేసారు. షెడ్యూల్ ఏరియాల్లో గిరిజనులుకానీ, గిరిజనేతరులుకానీ భూమి బదలాయింపును గిరిజనుల పేర

**నిజాం కాలం నుంచి నేటి వరకు వివిధ ప్రభుత్వాలు అనేక భూ విధానాలు ప్రవేశపెట్టాయి. అవన్నీ గిరిజనులను వారి భూమి నుంచి వేరుచేసి, వారిని ఆందోళన బాటనే పట్టించాయి. నిజాం కాలంలో 1920లలో అమలు చేసిన బయటి వారిని పిలిచి భూములు ఇచ్చే విధానం గిరిజన ప్రాంతాలలోకి గిరిజనేతరుల వలసలకు దారివేసింది.**

చేయకపోతే అవి చెల్లనివిగా మారాయి. ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్స్ 1 ఆఫ్ 70లో న్యాయపరమైన అంచనాల క్లాజు ప్రకారం షెడ్యూల్ ఏరియాలో భూమి ఏదైనా ఒకప్పుడు అది గిరిజనుల భూమిగానే భావించాలి. అలాకాదని నిరూపించబడనంతవరకు, ఆ భూమి గిరిజనులకు చెందినదిగానే భావించబడుతుంది. ఇది చట్టపరంగా చూస్తే న్యాయపరమైన భావన మాత్రమే, వాస్తవానికి ఇది గిరిజనులకు ఉపయోగపడే చట్టబద్ధమైన నిబంధనగా మారలేదు. ఫలితంగా న్యాయవ్యవస్థ మధ్యవర్తిపాత్రలో ఒదిగిపోయింది. భూమి యాజమాన్యం, భూమిని వాడుకోవడానికి సంబంధించి గిరిజనేతరుల కోసం మధ్యవర్తిత్వం వహించే ఏజన్సీగా మారిపోయింది. అందువల్ల ఈ న్యాయపరమైన నిబంధన ఉన్నప్పటికీ, గిరిజనేతరులు షెడ్యూల్ ప్రాంతాల్లో ఉన్న గిరిజన భూములను హస్తగతం చేసుకునే అవకాశం లభించింది. ఇప్పుడు స్పష్టంగా కనబడుతున్న చేదువాస్తవమేమిటంటే, ఖమ్మంలో సాగుభూమి 53 శాతం, అదిలాబాద్‌లో 60 శాతం, వరంగల్‌లో 71 శాతం గిరిజనేతరుల చేతుల్లో ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ నివేదిక 1995 ద్వారా మనకు తెలుస్తోంది.

**న్యాయపరమైన నిబంధన ఉన్నప్పటికీ, గిరిజనేతరులు షెడ్యూల్ ప్రాంతాల్లో ఉన్న గిరిజన భూములను హస్తగతం చేసుకునే అవకాశం లభించింది. ఇప్పుడు స్పష్టంగా కనబడుతున్న చేదువాస్తవమేమిటంటే, ఖమ్మంలో సాగుభూమి 53 శాతం, అదిలాబాద్‌లో 60 శాతం, వరంగల్‌లో 71 శాతం గిరిజనేతరుల చేతుల్లో ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ నివేదిక 1995 ద్వారా మనకు తెలుస్తోంది.**

**స్వాతంత్ర్యానంతరం గిరిజనభూముల దురాక్రమణ :** గిరిజనేతర పెట్టుబడిదారీ శక్తులతో కలిసిపోయి అవినీతి అధికారులు చేసిన అవకతవకలకు గతంలో జరిగిన ల్యాండ్ సర్వేలు, సెటిల్‌మెంట్లే ఉదాహరణలు. గిరిజనేతరులు ఆక్రమించుకున్న గిరిజన భూములను గతంలో జరిగిన సర్వేల్లో గుర్తించడమైతే జరిగింది. కానీ, ఆ తర్వాత గిరిజన భూములకు భద్రత కల్పించేందుకు వచ్చిన భూ చట్టాలను నిర్వీర్యం చేస్తూ సెటిల్‌మెంట్లు జరిగాయి. తరచుగా ప్రభుత్వాలు అనుసరించే సాధరణ భూమి విధానాలు గిరిజనులను నిర్లక్ష్యం చేయడానికి, వారి భూమి హక్కులను దెబ్బతీయడానికి దారితీస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన రెండు రైత్వారీ సర్వేల్లోనూ ఇదే ప్రక్రియ జరిగింది. 1971లో ఖమ్మం జిల్లాలోని భద్రాచలం తాలూకా అల్బాకా, చెర్లలోను, 1970లో నూగూర్‌లోను ఆం.ప్ర.మహల్స్ (అబాలిషన్ ఆఫ్ కన్వర్షన్ ఇన్ టు రైత్వారీ) లో1969 లోను ఇలాంటి కార్యక్రమమే జరిగింది. ఈ సర్వే సెటిల్‌మెంట్ ప్రక్రియలో గిరిజనేతరులు రెవిన్యూ అధికారుల సహకారంతో మోసపూరితంగా సెటిల్‌మెంట్ పట్టాలు పొందగలిగారు. ఉదాహరణకు, ప్రభుత్వ కార్యదర్శి నివేదిక (1992) ప్రకారం, ఖమ్మం జిల్లాలోని భద్రాచలం డివిజనులో 8297 మంది గిరిజనేతరులకు పట్టాలు జారీ అయ్యాయి. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో భూములను, గిరిజన భూ చట్టాలకు విరుద్ధంగా, రైత్వారీ సెటిల్‌మెంట్ల ద్వారా గిరిజనేతరులకు కట్టబెట్టడంపై ఆందోళన వెలిబుచ్చుతూ ప్రభుత్వ కార్యదర్శి గోవింద రాజన్ (1992) "ఒక కేసులో గిరిజనేతరులు 101 ఎకరాల భూమికి రైత్వారీ పట్టా పొందారు. నిజానికి ఆ భూమి గిరిజనుల ఆధీనంలో, వారి వాడకంలో ఉంది" అని రాశారు.

**ల్యాండు రికార్డుల క్రమబద్దీకరణలో గిరిజన భూముల కబ్జా :** రికార్డ్ ఆఫ్ రైట్స్ చట్టం, 1989 వచ్చిన తర్వాత షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజనేతరుల చేతుల్లో ఉన్న భూమికి చాలా వరకు ఎలాంటి లీగల్ టైటిల్ లేనిదని తేలింది. కాగా, రికార్డు ఆఫ్ రైట్స్ చట్టం 1989లో గిరిజన భూములకు భద్రత కల్పించే నిబంధన ఉన్నప్పటికీ ఈ చట్టం క్రింద విచారణకు అవకాశాలు చాలా తక్కువ. ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ చట్టంలో గిరిజనేతరుల భూమి హక్కు నిర్ధారించడానికి పూర్తి స్థాయి ప్రక్రియ ఉంది. ఈ చట్టం నుంచి తప్పించుకోడానికి గిరిజనేతరులు పాత తేదీలతో రిజిష్టరు కాని అమ్మకపు పత్రాలు సృష్టించగలిగారు. తెలంగాణా ప్రభుత్వం జి.ఒ. 153 జారీ చేసింది.



**రికార్డ్ ఆఫ్ రైట్స్ చట్టం, 1989 వచ్చిన తర్వాత షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజనేతరుల చేతుల్లో ఉన్న భూమికి చాలా వరకు ఎలాంటి లీగల్ టైటిల్ లేనిదని తేలింది. కాగా, రికార్డు ఆఫ్ రైట్స్ చట్టం 1989లో గిరిజన భూములకు భద్రత కల్పించే నిబంధన ఉన్నప్పటికీ ఈ చట్టం క్రింద విచారణకు అవకాశాలు చాలా తక్కువ.**

**ఒంటి కంటితో వెలిగేది, ఏది ? (బెడ్ లైట్)**

జూన్ 2, 2014కు ముందు సాదా బైనామాలా ద్వారా జరిగిన భూ బదలాయింపుల్లో ఐదెకరాల వరకు రిజిస్ట్రేషన్ రుసుము మాఫీ చేసింది. ఈ ఉత్తర్వులను అమలు చేయడానికి జిల్లా కలెక్టర్లకు రికార్డ్ ఆఫ్ రైట్స్ చట్టం క్రింద అధికారాలు ఇచ్చింది. సాదా బైనామాల క్రింద సాగుభూముల బదలాయింపుల్లో వన్‌టైమ్ సెటిల్‌మెంట్లను నియంత్రించే అధికారాలు ఇచ్చింది. ప్రభుత్వం జరిపే ప్రతి భూమి సర్వే గిరిజనేతరులు అక్రమంగా భూమి హక్కు పొందడానికి దోహదపడింది.

రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో సర్వే జరగని భూముల సర్వే స్కీము, బేసిక్ ల్యాండ్ రికార్డులను తాజా ఏడవ ప్రణాళిక కాలంలోనూ జరిగింది. ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం కింద ఇది జరిగింది. 1986-87లో ప్రారంభమైన ల్యాండ్ సర్వే కార్యక్రమం 1996-97 వరకు కొనసాగింది. ఖమ్మం జిల్లాలో 2,09,971 ఎకరాల్లోను, వరంగల్ జిల్లాలో 34,242 ఎకరాల్లోను జరిగిన ఈ ల్యాండ్ సర్వే సందర్భంగా కూడా గిరిజనేతరులు గిరిజన భూములను కబళించారు. ల్యాండ్ సర్వే జరిగిన ప్రతిసారీ గిరిజనులు భూమి కోల్పోతున్నారు.

**1986-87లో ప్రారంభమైన ల్యాండ్ సర్వే కార్యక్రమం 1996-97 వరకు కొనసాగింది. ఖమ్మం జిల్లాలో 2,09,971 ఎకరాల్లోను, వరంగల్ జిల్లాలో 34,242 ఎకరాల్లోను జరిగిన ఈ ల్యాండ్ సర్వే సందర్భంగా కూడా గిరిజనేతరులు గిరిజన భూములను కబళించారు. ల్యాండ్ సర్వే జరిగిన ప్రతిసారీ గిరిజనులు భూమి కోల్పోతున్నారు.**

**వేలాది ఎకరాలు గిరిజనేతరుల అక్రమ కబ్జాలో :** ఖానాపూర్ మండలంలోని ఒక గ్రామంలో గిరిజనులకు అసైన్ చేయబడిన 50 ఎకరాల భూమి గిరిజనేతరుల చేతుల్లోకి మారిపోయింది. కొత్తగూడెంలో 21000 ఎకరాల బిల్లా నెంబర్ (నెంబరులేని) భూమి గిరిజనేతరుల చేతుల్లో ఉంది. గోవిందరావుపేట మండలంలోని గ్రామాల్లో కోస్తా జిల్లాల గిరిజనేతరుల చేతుల్లో భూమి ఉంది. అదేవిధంగా, ములుగు మండలంలో దాదాపు 1200 ఎకరాల ప్రభుత్వ భూమి గిరిజనేతరుల చేతుల్లో ఉంది. ఇది గిర్ గ్లానీ కమీషన్ (2006) ప్రకారం సీలింగ్ మిగులు భూమి. కొత్తగూడెం మండలంలో ఐదారు గ్రామాల్లో 1000 ఎకరాల భూమి అజాయిబ్‌సింగ్ పేర ఉంది. అయనెవరో ఎవరికీ తెలియదు. ఈ భూమిలో కొంత గిరిజనేతరుల కబ్జాలో ఉంది. నార్సింగ్ పేట మండలంలోని ఒక షెడ్యూల్డ్ గ్రామంలో 2400 ఎకరాల ప్రభుత్వ భూమిలో 1700 ఎకరాలు గిరిజనులతో పాటు గిరిజనేతరులకు కూడా అసైన్ చేయడం జరిగింది.దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో గిరిజనేతరులు తమ కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములకు రద్దయిన జి.ఒ.ఎం.ఎస్.నెం. 41 (1971) ప్రకారం భద్రత కోరుతున్నారు. చంద్రగుండ మండలంలో షెడ్యూల్డ్ గ్రామాల్లో 40130 ఎకరాల పట్టా భూముల్లో 26753 ఎకరాలు గిరిజనేతరుల చేతుల్లో ఉన్నాయి. ముక్తదార్ క్రింద వాళ్ళు హక్కులు కోరుతున్నారు. ఏజన్సీ ప్రాంతాల్లో 6000 ఎకరాలకు ముక్తదార్ పట్టాలు ఉన్నాయి. ఇవి ఒకప్పుడు గిరిజనుల చేతుల్లో ఉన్న భూములు. నేడు గిరిజనేతరుల కబ్జాలో ఉన్నాయి. నకిలీ ఫర్మాన్ల ద్వారా ముక్తదార్ పట్టాలు, ఖస్రా ఎంట్రీలు చేశారని గిర్ గ్లానీ రిపోర్టు బయటపెట్టింది. చంద్రగుండ మండలంలో 3653 ఎకరాలు 1775 మంది గిరిజనేతరుల దురాక్రమణలో ఉన్నాయి. ఇల్లెందు మండలంలో 12000 ఎకరాలు పాతపట్టా కేటగిరీలో గిరిజనేతరుల చేతుల్లో ఉన్నాయి. మేడపల్లి గ్రామంలో బిల్లా నెంబరు (నెంబరు అసైన్ చేయకుండా సర్వే జరిగిన భూమి) 536 ఎకరాల్లో 180 ఎకరాలు ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం మిగులుభూమిగా ప్రకటించబడింది. ఇందులో 90 ఎకరాలు గిరిజనేతరుల కబ్జాలో ఉన్నాయి. ఎండోమెంట్ భూములు ఎన్నో దురాక్రమణకు గురైనవి. ఎల్.టి.ఆర్. నిబంధనలకు వ్యతిరేకంగా కబ్జా అయిన భూముల విలువ 500 నుంచి 1000 కోట్ల వరకు ఉంటుందని రిపోర్టు వల్ల తెలుస్తోంది. గిర్‌గ్లానీ రిపోర్టు ప్రకారం కేవలం భద్రాచలం ఏజన్సీ ప్రాంతంలోనే 15000 ఎకరాల ప్రభుత్వ భూమి



**ఎల్.టి.ఆర్. నిబంధనలకు వ్యతిరేకంగా కబ్జా అయిన భూముల విలువ 500 నుంచి 1000 కోట్ల వరకు ఉంటుందని రిపోర్టు వల్ల తెలుస్తోంది. గిర్‌గ్లానీ రిపోర్టు ప్రకారం కేవలం భద్రాచలం ఏజన్సీ ప్రాంతంలోనే 15000 ఎకరాల ప్రభుత్వ భూమి దురాక్రమణలో ఉంది. తెలంగాణాలోని షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనేతరుల భూ దురాక్రమణకు సంబంధించి ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే.**

దురాక్రమణలో ఉంది. తెలంగాణాలోని షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనేతరుల భూ దురాక్రమణకు సంబంధించి ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే.

సమగ్ర భూ సర్వే (CLS) కు సంబంధించి ఇక్కడ కీలకమైన ప్రశ్న ఏమంటే, షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనేతరుల  సాగుబడిని గుర్తించడం. హైకోర్టు 2007లో ఇచ్చిన రూలింగ్ ప్రకారం ఎల్.టి.ఆర్.ఆఫ్ 70 ప్రకారం ప్రభుత్వ భూములపై గిరిజనేతరుల కబ్జా చెల్లదు (ఉప్పలూరి వెంకటపతి రాజు వర్సెస్ స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్, గంగవరం). సుప్రీంకోర్టు 1997లో సమత వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేసులో చెప్పిన తీర్పు ప్రకారం ప్రభుత్వ భూములపై హక్కును ప్రభుత్వం కూడా గిరిజనేతరులకు అసైన్ చేయడం కుదరదు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 1998లో పి. గంగమ్మ వర్సెస్ వసుధ మిత్ర, జిల్లా కలెక్టరు, పశ్చిమ గోదావరి కేసులో పాత జి.ఒ.లైన 41,951,129,971 జి.ఒ.లు, ప్రభుత్వ భూములపై గిరిజనేతరుల హక్కులను కాపాడే జి.ఒ.లన్నీ చట్టవిరుద్ధమని చెప్పింది. కాబట్టి టి.ఆర్.యస్. ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళన సమగ్ర సర్వేలో భాగంగా ప్రభుత్వ భూములపై గిరిజనేతరులకు ఇచ్చిన హక్కులను రద్దు చేస్తూ, అక్రమ కబ్జాలను తొలగించడానికి ప్రయత్నిస్తుందా? లేదా? అన్నదే ప్రశ్న.

ప్రభుత్వాలన్నీ గతంలో గిరిజనుల హక్కులను కాలరాశాయని చరిత్ర చెబుతోంది. గిరిజనులకు భద్రత కల్పించే చట్టాలను ప్రక్కన పెట్టి, రికార్డ్ ఆఫ్ రైట్స్‌లో బాధ్యతారహితమైన ఎంట్రీల ద్వారా గిరిజనేతరుల వ్యవసాయాన్ని సమర్థించాయి. జైనూరు మండలంలో గిరిజనేతరుల కోసం రెవిన్యూ అధికారులు పహాణీలు తయారు చేయడంపై ఇటీవల భారీ స్థాయిలో జరిగిన ఆందోళన గిరిజనుల్లోని ఆగ్రహావేశాలకు నిదర్శనం.

పంచాయత్ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్ ఏరియా (PESA) చట్టం 1996 ప్రకారం గ్రామసభకు గిరిజన భూములను కాపాడే అధికారం ఉంది. ఈ చట్టం రూల్స్ 2011 ప్రకారం నోటిఫైడ్ గ్రామసభ ముందు భూమి బదలాయింపుల రికార్డులన్నీ ఉంచి, వాటిని సమీక్షించడం ద్వారా రికార్డ్ ఆఫ్ రైట్స్‌లో ఎంట్రీలు ఖచ్చితంగా ఉండేలా చూడాలి. సమగ్ర భూ సర్వే చేస్తున్న అధికారులు ఎల్.టి.ఆర్., పెసా చట్టాల ప్రకారం గిరిజనేతరుల సాగుబడిలో ఉన్న భూములను క్షుణ్ణంగా పరిశీలించాలి. తెలంగాణ ప్రభుత్వం ల్యాండ్ రికార్డుల లోపాలు తొలగించడానికి, సరళీకరించడానికి, చక్కదిద్దడానికి చేపట్టిన ఈ సర్వే గిరిజనులకు ఉపయోగపడుతుందో లేక షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనేతరుల అక్రమ కబ్జాలకు మరింత తోడ్పడుతుందో వేచి చూడాల్సిందే.



**డా॥ పల్లా త్రినాథరావు,** అడ్వకేట్
మొబైల్ : 96182 96682

**సమగ్ర భూ సర్వేకు సంబంధించి ఇక్కడ కీలకమైన ప్రశ్న ఏమంటే, షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనేతరుల సాగుబడిని గుర్తించడం. హైకోర్టు 2007లో ఇచ్చిన రూలింగ్ ప్రకారం ఎల్.టి.ఆర్.ఆఫ్ 70 ప్రకారం ప్రభుత్వ భూములపై గిరిజనేతరుల కబ్జా చెల్లదు**

**పంచాయత్ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్ ఏరియా చట్టం 1996 ప్రకారం గ్రామసభకు గిరిజన భూములను కాపాడే అధికారం ఉంది. ఈ చట్టం రూల్స్ 2011 ప్రకారం నోటిఫైడ్ గ్రామసభ ముందు భూమి బదలాయింపుల రికార్డులన్నీ ఉంచి, వాటిని సమీక్షించడం ద్వారా రికార్డ్ ఆఫ్ రైట్స్‌లో ఎంట్రీలు ఖచ్చితంగా ఉండేలా చూడాలి.**

**పంది పాత అప్పును, కోడి కొత్త అప్పును తీరుస్తాయి**




## ఆదివాసీల అనారోగ్యానికి వారి అమాయకత్వమే కారణమా?

**పరిచయం :**

వర్షాకాలం వచ్చిందంటే రాష్ట్రంలో ఏజన్సీ ప్రాంతం మొత్తం మలేరియా జ్వరాలతో వణికిపోవడం, ప్రభుత్వాధికారులు ఆ నేరాన్ని ఏకపక్షంగా ఆదివాసీల అమాయకత్వం పైకి నెట్టివేసి, వారు తమ చేతులు దులుపుకోవడం బాధ్యతల నుండి తప్పుకోవడం, ఇది ఎప్పుడూ జరిగేదేనని మనకు చాలా మందికి తెలుసు. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా పాడేరు ఏజెన్సీ ప్రాంతమంతా మలేరియాతో మంచం పట్టింది. దీనిపై విశాఖకు చెందిన **ఫ్రీలాన్స్ జర్నలిస్ట్** (పాత్రికేయులు) **పవన్ కోరాడ** జరిపిన ఒక సర్వే వివరాల సారాంశమే (21/7/2017) ప్రస్తుత వ్యాసం.

**మలేరియా జ్వరాలకు ఏజెన్సీ ప్రాంతం ఒక ప్రధాన కేంద్రం కాగా, సరిపడినంత మంది ఆరోగ్య సిబ్బంది మరియు సరిపడినన్ని మందుల సరఫరా, అలాగే తగు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైన కారణంగా నిరుపేద ఆదివాసీలు తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో నిరంతరంగా మ్రగ్గిపోతున్నారు.**

మలేరియా జ్వరాలకు ఏజెన్సీ ప్రాంతం ఒక ప్రధాన కేంద్రం కాగా, సరిపడినంత మంది ఆరోగ్య సిబ్బంది మరియు సరిపడినన్ని మందుల సరఫరా, అలాగే తగు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైన కారణంగా నిరుపేద ఆదివాసీలు తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో నిరంతరంగా మ్రగ్గిపోతున్నారు.

**వైద్య శిబిరం ఏర్పాటు :** ఒక ఎనిమిది నెలల వయస్సు ఆదివాసీ పసిపాప పాంగి దీవెన. ఈ పాప బలిజపేట గ్రామం పాంగి చిన్ని, పాంగి వెంకీల కూతురు. ఈ గ్రామం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతానికి చెందిన విశాఖ జిల్లా, జి. మాడుగుల మండలం, వంజరి పంచాయితీలో ఉంది. ఈ పసికందు గత పది రోజులుగా ప్రాణాంతకమైన ఫాల్సిఫెరమ్ మలేరియా జ్వరంతో బాధపడుతుంది. ***"మరీ చిన్నపిల్ల కాబట్టి, మా దగ్గరున్న మలేరియా మందులు ఈమెకు ఇవ్వలేము. పాపను వెంటనే పాడేరు ఆసుపత్రికి తరలించి పరిశీలనలో ఉంచాలి. ఏ మాత్రం ఆలస్యం చేసినా వ్యాధి మెదడుకు వ్యాపించి పాప చనిపోతుంది." అని కింగ్ జార్జి ఆసుపత్రికి చెందిన డా॥ ఎం. చంద్రశేఖర్ అన్నారు.*** జిల్లాలోని రెండు స్వచ్ఛంద సంస్థలు **గ్రామీణ అభివృద్ధి సేవా సంస్థ** (రూరల్ డెవలప్‌మెంట్ సర్వీస్ సొసైటీ – RDSS) మరియు **సృజన వాణి సంస్థలు** కలసి ఏర్పాటు చేసిన ఒక వైద్య శిబిరంలో పాల్గొనేందుకు డాక్టరు చంద్రశేఖర్ గ్రామానికి వచ్చారు.



శిబిరాన్ని చూస్తే, ఒక పరస్పర విరుద్ధమైన పరిస్థితి మనకు దర్శనమిస్తుంది. ఒక

ప్రక్క సుందరమైన ప్రకృతి, మరోప్రక్క దుర్భర పరిస్థితుల మధ్య అలమటిస్తున్న ఆదివాసీలు. కాకరాపల్లి గ్రామానికి చెందిన సాలిమితి బన్నిబాబు పన్నెండేళ్ళబ్బాయి, చూడ్డానికి ఏడు సంవత్సరాల పిల్లాడిలా కన్పిస్తున్నాడు. మరొకరు దేవరాపల్లికి చెందిన పాంగి శైలూ, కొండంత నిరాశతో ఒక మూలన పడుంది. ఈదురు గాలికి అటుఇటు ఊగిసలాడుతున్న వర్షపుధారల్లా ఈ ఇద్దరూ చలికి గజగజ వణికిపోతున్నారు. ఇది ఏజన్సీలో ప్రతి వర్షాకాలంలోనూ కనిపించే ఒక సాధారణ దృశ్యం. ఒక భయంకర మృత్యుఘోష మధ్య శవాల నృత్యం ప్రతియేడు కొనసాగుతూనే ఉంది.

**ఎక్కువ మంది బాధితులు చిన్నపిల్లలే :** మలేరియా తీవ్ర విధ్వంసం మొట్ట మొదటిసారిగా 1999లో బాగా వెలుగులోకి వచ్చింది. ఆ ఏడాది 4,000లకు పైబడి ఆదివాసీలు చలిజ్వరాలతో ప్రాణాలు కోల్పోయారు. స్థానిక మీడియాలో విష జ్వరాలుగా ప్రసారం కాబడిన ఈ తీవ్రఅనారోగ్య పరిస్థితి నాడు విశాఖ ఏజన్సీ మొత్తాన్ని చుట్టేసింది. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆదివాసీ ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణ సేవలు ప్రభుత్వ విధాన పత్రం' అనే శీర్షికతో 1998లో "ఎకనమిక్ అండ్ పొలిటికల్ వీక్లీ" వార్తా పత్రికలో ఒక పేపరు ప్రచురితమైంది. దీనిలో రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారుల్లో ఒకరైన కె. సుజాతారావు, మలేరియా జ్వరంతో రాష్ట్రంలో మరణించిన మొత్తం జనాభాలో 75% మంది ఆదివాసీలేనని పేర్కొన్నారు. ప్రతి 1000 మంది ఆదివాసీల్లో 18 మంది మలేరియా బాధితులు. వీరిలో 50% మంది 5 సంవత్సరాల లోపు పిల్లలేనని కూడా ఆమె పేర్కొన్నారు. అప్పుడు రాష్ట్రంలో నేటి తెలుగుదేశం పార్టీయే అధికారంలో ఉంది.

**కె.వి.ఆర్. నివేదిక :** 1999 సం॥లో ఏర్పడినట్లు ఏదైనా ఒక 'అసాధారణ పరిస్థితి' ఏర్పడినప్పుడు మాత్రమే ఏవో కొన్ని ప్రశ్నలు తలెత్తుతాయి తప్పించి, సాధారణ పరిస్థితుల్లో ఎప్పుడూ ఎవరూ ప్రభుత్వాన్ని ప్రశ్నించరు. నిజానికి ఇది సరైన పోకడ కాదు. 2005వ సంవత్సరంలో మరోసారి ఆదివాసీలు 2500 మందికి పైబడి చనిపోయారు. ఆ సమయంలో తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉంది. అప్పటి అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంఖ్యను కేవలం ఏడుకు తగ్గించి చూపించాలని ప్రయత్నించగా, టి.డి.పి. దీనిపై జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్.హెచ్.ఆర్.సి.)కి ఫిర్యాదు చేసింది. టి.డి.పి. నాయకులు శ్రీ కె. యర్రం నాయుడు ఎన్.హెచ్.ఆర్.సి.కి ఇచ్చిన లిఖిత పూర్వక ఫిర్యాదులో ప్రభుత్వం ఈ విధంగా మానవహక్కులను 'సమాధి' చేయడాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తూ, విశ్రాంతి ఐ.ఎ.ఎస్. అధికారి శ్రీ కె.ఆర్. వేణుగోపాల్ గారిచే ఒక పరిశోధన జరిపించి, ఒక సామాజిక నివేదికను రూపొందించాలని డిమాండు చేసారు. దాని ఫలితంగా వచ్చిందే మనందరికీ తెలిసిన కె.వి.ఆర్. నివేదిక.

**కె.వి.ఆర్. నివేదికలోని అంశాలు :** కె.వి.ఆర్ నివేదికలో అనేక విషయాలు చెప్పినప్పటికీ, ఒకటి మాత్రం చాలా ముఖ్యమైనది. అది, మాడుగుల పరిసరప్రాంత రక్త నమూనాల్లో వ్యాధి గుర్తింపు శాతం (స్లైడ్ పోసిటివిటీ రేట్ – ఎస్.పి.ఆర్.). ఇంకా చెప్పాలంటే, పరీక్షించిన మొత్తం రక్త నమూనా (స్లైడ్స్)ల్లో మలేరియా వ్యాధి నిర్ధారణ జరిగిన నమూనాల సంఖ్య. ఒక సీనియర్ ఎన్టోమోలజిస్ట్ (వ్యాధి కారక క్రిమి శాస్త్ర నిపుణుడు) అభిప్రాయం ప్రకారం ఎస్.పి.ఆర్ 1.84 ఉండాలి, ఇది 5%కి మించి ఉంటే, దాన్ని అంటువ్యాధి (ఎపిడమిక్)గా భావించాలి. అయితే ప్రస్తుత వైద్య శిబిరంలో




**రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారుల్లో ఒకరైన కె. సుజాతారావు, మలేరియా జ్వరంతో రాష్ట్రంలో మరణించిన మొత్తం జనాభాలో 75% మంది ఆదివాసీలేనని పేర్కొన్నారు. ప్రతి 1000 మంది ఆదివాసీల్లో 18 మంది మలేరియా బాధితులు. వీరిలో 50% మంది 5 సంవత్సరాల లోపు పిల్లలేనని కూడా ఆమె పేర్కొన్నారు.**




**ఒక సీనియర్ ఎన్టోమోలజిస్ట్ (వ్యాధి కారక క్రిమి శాస్త్ర నిపుణుడు) అభిప్రాయం ప్రకారం ఎస్.పి.ఆర్ 1.84 ఉండాలి, ఇది 5%కి మించి ఉంటే, దాన్ని అంటువ్యాధి (ఎపిడమిక్)గా భావించాలి. అయితే ప్రస్తుత వైద్య శిబిరంలో పరీక్షించిన 32 స్లైడ్స్‌లో, 20 నమూనాల్లో వ్యాధి నిర్ధారణ జరిగింది. వీరంతా కూడా నిరుపేద ఆదివాసీలు.**

**ఓరోరి పాపడా – వొళ్ళెల్ల బొగ్గులు, కారాకు పచ్చన – నీ కంద తియ్యన ? (సీతాఫలం)**

పరీక్షించిన 32 స్లైడ్స్‌లో, 20 నమూనాల్లో వ్యాధి నిర్ధారణ జరిగింది. వీరంతా కూడా నిరుపేద ఆదివాసీలు. వీటిలో 19 ఫాల్సిపెరమ్, ఒకటి వైవాక్స్ రకానికి చెందినవి. అంటే, ఇక్కడ ఎస్.పి.ఆర్. 62.5%. కాబట్టి దీన్ని ఒక తీవ్ర అంటువ్యాధి (సూపర్ ఎపిడమిక్) అనవచ్చేమో?



**వైద్య శిబిరంలో కేసుల నిర్ధారణ :** కిమ్ముడుపల్లి మరియు బలిజపేటల వద్ద నిర్వహించిన వైద్య శిబిరానికి, మాడుగుల మండలానికి చెందిన దేవురపల్లి, ముళ్ళగారు, బలిజపేట, గేధారబంద, కిమ్ముడుపల్లి, కుకురపల్లి మరియు పిడికొండతో సహా ఏడు గ్రామాల నుండి 216 మంది హాజరయ్యారు. అయితే ఇక్కడ సేకరించిన శ్యాంపిల్స్ చాలా తక్కువనే చెప్పాలి. ఎందుకంటే, ఎడతెగని భారీ వర్షం, సమాచారం తెలియకపోవడం, అంతకంటే ముఖ్యంగా ఒకటి లేక రెండు కొండలు కాలినడకన ఎక్కిదిగే ఓపికలేక చాలా మంది రోగులు వైద్య శిబిరానికి రాలేకపోయారు. కాబట్టి జ్వరం, ఇతర అనారోగ్యంతో బాధపడే రోగుల సంఖ్య వాస్తవంగా ఇంకా ఎక్కువే ఉండవచ్చు. డా॥ ఎ. పృధ్వీరాజ్ ఈ శిబిరంలో పాల్గొన్న మరొక కె.జి.హెచ్. వైద్యులు, "ఇది ఊహకు అందని స్థాయిలో ఉన్న అంటువ్యాధి. ఇక్కడ మలేరియా ఒక తీవ్రమైన సమస్య. దీన్ని ఎవరూ కాదనలేరు" అన్నారు. ప్రతి ఒక్క కేసు సమాజంలో దాగివున్న లేక గుర్తించబడని మరో 50 కేసులకు ప్రాతినిధ్యం వహిస్తుంది అని కె.వి.ఆర్. నివేదిక చెప్పిన అంశాన్ని ఇక్కడ గుర్తుంచుకోవాలి.

**రోగుల సంఖ్య గత యేడాది కంటే మరింత పెరిగింది :** జూన్ 30వ తేదిన న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వార్తాపత్రిక ప్రచురించిన నివేదికలో ముఖ్యంగా ఈ మూడు జిల్లాల్లో మలేరియా చాలా తీవ్రంగా ఉంది. కేసుల సంఖ్య ఈ సంవత్సరం గత యేడాది కంటే కూడా ఎక్కువగా ఉంది. విశాఖజిల్లాలో ఇంతవరకూ (జూలై నాటికే) 1680 కేసులు నమోదయ్యాయి. ఈ సంఖ్య గత యేడాది మొత్తం మీద 2,000 మాత్రమే. విజయనగరం జిల్లాలో గత యేడాది 880 మలేరియా కేసులు నమోదు కాగా ప్రస్తుత సంవత్సరం ఇప్పటికే 900 కేసులు, అలాగే శ్రీకాకుళం జిల్లాలో ఇప్పటివరకూ 370 కేసులు నమోదయ్యాయి అని పేర్కొంది.

"చాపరాయిలో మరణాలన్నీ కాకపోయినా, ఎక్కువ భాగం ఫాల్సిఫెరమ్ మలేరియా వల్లే సంభవించాయని నమ్ముతున్నాము. అంటువ్యాధియైన మలేరియాతోనే విశాఖపట్నం డివిజన్ పాడేరు మొదలుకొని, తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం మరియు చింతూరు వరకూ గల 5వ షెడ్యూల్డ్ ప్రాంతం అంతా తుడిచి పెట్టుకుపోతుంది" అని శ్రీ ఎ.రవి (మానవ హక్కుల వేదిక) అన్నారు.

**మలేరియా మరణాలకు ఆదివాసీల అమాయకత్వమే కారణంమంటున్న ప్రభుత్వం :** పాడేరుకు ప్రక్కనే ఉన్న తూర్పుగోదావరి జిల్లా, రంప చోడవరం ఏజన్సీలోని వై. రామవరం మండలం, బొడ్డగండి పంచాయితీలోని చాపరాయి గ్రామంలో మూడు వారాల స్వల్ప వ్యవధిలోనే ఏకంగా 16 మంది మరణించడంతో ఉత్తరాంధ్ర ఏజన్సీ ప్రాంతంలోని తీవ్ర అనారోగ్య పరిస్థితి మరుగున పడిపోయింది. పైగా ప్రస్తుత ప్రభుత్వం దీనంతటికి కేవలం ఆదివాసీల అమాయకత్వమే కారణమని మొదట్లో చాలా తేలిగ్గా కొట్టిపారేసే ప్రయత్నం చేసింది. అయితే స్వతంత్ర నివేదికలు అనేకం ఇది నిజం కాదని రుజువు చేసాయి. "చాపరాయిలో మరణాలన్నీ కాకపోయినా, ఎక్కువ భాగం ఫాల్సిఫెరమ్ మలేరియా వల్లే సంభవించాయని నమ్ముతున్నాము. అంటువ్యాధియైన మలేరియాతోనే విశాఖపట్నం డివిజన్ పాడేరు మొదలుకొని, తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం మరియు చింతూరు వరకూ గల 5వ షెడ్యూల్డ్ ప్రాంతం అంతా తుడిచి పెట్టుకుపోతుంది" అని శ్రీ ఎ.రవి (మానవ హక్కుల వేదిక) అన్నారు.

ప్రభుత్వం చాపరాయి చావులను ప్రక్కదారి పట్టించాలని, ఆదివాసీలంతా ఒక పెళ్ళి వేడుకలో పాడైపోయిన మాంసం తిన్నారని, అలాగే ఒక స్థానిక యేటి బావిలోని కలుషిత నీటిని త్రాగారని ఏవేవో కారణాలు చెబుతూ, వాస్తవాన్ని మరుగుపరచాలని చూస్తుంది. నిజానికి అసలు విషయం అది కాదని



స్పష్టమవుతుంది. ఆదివాసీలు మూర్ఖులు, మూఢనమ్మకాలు ఎక్కువగా నమ్ముతారు కాబట్టి వైద్య సేవలను వారు ఎంతమాత్రం స్వీకరించరనే ఒక తప్పుడు ప్రచారం ద్వారా కూడా జరుగుతుంది. ఈ ప్రచారం అధికారిక వైఫల్యంపై ముసుగువేసే ప్రయత్నం జరుగుతుందని కూడా ఆయన పేర్కొన్నారు.

పాడేరు ప్రాంత సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ వైద్య ఆరోగ్య సంస్థల సిబ్బంది (క్యాడర్) సంఖ్యను లేక బలగాన్ని నిశితంగా పరిశీలించిన కె.వి.ఆర్. నివేదిక ఒక విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పింది. "నేను శాంపిల్‌గా తీసుకొన్న సంవత్సరాలు 2001-2002 నుండి 2004-2005 అంటే నాలుగేళ్ళు. ఈ నాలుగేళ్ళల్లో మూడేళ్ళు టి.డి.పి. ఒక సంవత్సరం కాంగ్రెస్ అధికారంలో ఉన్నాయి. అయితే కమీషన్ దృష్టికి వచ్చిన ఫిర్యాదులనుబట్టి చూస్తే, ఎవరు అధికారంలో ఉన్నా గొప్పగా మార్పు ఏమీ లేదు. ముఖ్యంగా పోస్టుల భర్తీ జరగనేలేదు, ఇది చాలా ముఖ్యాంశం" అన్నారు.

**కె.వి.ఆర్. నివేదిక సిఫార్సులపై పూర్తి నిర్లక్ష్యం :** రాష్ట్ర ఆరోగ్య శాఖకు చెందిన మౌలిక సదుపాయాల కల్పనలో ఏమార్పు కనిపించడం లేదు. ఉదాహరణకు, మల్టీ-పర్పస్ హెల్త్ సూపర్వైజర్స్ ఉద్యోగాలు 56 మంజూరు కాగా 13, స్టాఫ్ నర్సులు 56 కి 11, ఫార్మాసిస్ట్స్ 40కి 15 ఇతర ఉద్యోగాలు అనేకం ఖాళీగానే ఉండిపోయాయి. అలాగే ఐ.టి.డి.ఎ. వెబ్‌సైట్‌ను మనం ఒకసారి శీఘ్ర పరిశీలన చేస్తే, ఆరోగ్య శాఖలో ఖాళీలు చాలా కనిపిస్తాయి. కాకపోతే, ఒకే ఒక మార్పు స్పష్టంగా కనిపిస్తుంది, అది ప్రతి గ్రామంలోనూ ప్రాధమిక ఆరోగ్య సంస్థ పేర్లలో మార్పు. ఉదాహరణకు గ్రామ ఆరోగ్య కార్యకర్తలనే నేడు గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్తలు (ఎక్రిడిటెడ్ సోషల్ హెల్త్ యాక్టివిస్ట్స్)గా పిలుస్తున్నారు.

కొన్ని గ్రామాలలో కనీసం ఒక సి.హెచ్.డబ్ల్యూ అయినా లేకపోవడం నిజంగా ఆశ్చర్యం. దేవురపల్లి గ్రామం, **వంతల రమేష్** "కిమ్ముడుపల్లి మరియు ముళ్ళగరు గ్రామాలకు సి.హెచ్.డబ్ల్యూలే లేరు. ముళ్ళగురులో అంగన్వాడీ కేవలం కాగితాలకే పరిమితం. ఒకవేళ ఎక్కడైనా సి.హెచ్.డబ్ల్యూ ఉన్నా ఆమె అధిక పనిభారం మరియు శిక్షణా లోపంతో ఉంటుంది. ఆమెకు చెల్లించేది కేవలం రూ. 400/- అది కూడా గత ఆరు నెలలుగా లేనేలేదు. అలాంటప్పుడు వారు బాగా పని చేయాలంటే ఎలా చేస్తారు? వాళ్ళు కూడా మనలాంటి పేదలే కదా, వారికి బ్రతకడానికి కొంత సంపాదన కావాలి కదా" అంటున్నారు.

**కె.వి.ఆర్. నివేదికలోని మరికొన్ని ముఖ్యాంశాలు :** "క్షేత్ర పరిశీలనలో నేను చూసిన దాన్ని బట్టి కమ్యూనిటీ హెల్త్ వర్కర్‌కు చెల్లించే గౌరవ వేతనం నెలకు రూ. 400/- రూపాయలు. అది కూడా ప్రతీ నెలా సక్రమంగా ఎక్కడా చెల్లించడం లేదు. వారికిచ్చే ఈ కొద్దిపాటి వేతనాన్ని కూడా ఆరు నెలలకొకసారి మాత్రమే చెల్లిస్తున్నారు. ఇది ఎంతమాత్రం అంగీకరించదగింది కాదు. వారి ఉత్సాహంపై ఇది తప్పక నీళ్ళు చల్లుతుంది. సాక్షాత్తూ కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల ఇళ్ళలోనే తీవ్రమైన ఆకలి, పేదరికం తాండవిస్తుందని, వారు తప్పనిసరై తమ బ్రతుకు తెరువుకోసం వ్యవసాయ పనులకు పోవలసి వస్తుందని నా విచారణలో తేలింది. ఆరు నెలలకు ఒకసారి జీతం తీసుకొంటూ, నిత్యం ఆకలితో అలమటించే సి.హెచ్.డబ్ల్యూ. అదే ఆకలితో మాడిపోతున్న తోటి ఆదివాసీల్లో, అది ఆంధ్రప్రదేశ్ వంటి ఒక అసాధారణ ఏజెన్సీ ప్రాంతంలో ఆరోగ్య విద్యను ప్రచారం చేయడం మరియు మలేరియా వంటి అంటువ్యాధితో పోరాడడమంటే



నాలుగేళ్ళల్లో మూడేళ్ళు టి.డి.పి. ఒక సంవత్సరం కాంగ్రెస్ అధికారంలో ఉన్నాయి. అయితే కమీషన్ దృష్టికి వచ్చిన ఫిర్యాదులనుబట్టి చూస్తే, ఎవరు అధికారంలో ఉన్నా గొప్పగా మార్పు ఏమీ లేదు. ముఖ్యంగా పోస్టుల భర్తీ జరగనేలేదు, ఇది చాలా ముఖ్యాంశం" అన్నారు.



సాక్షాత్తూ కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల ఇళ్ళలోనే తీవ్రమైన ఆకలి, పేదరికం తాండవిస్తుందని, వారు తప్పనిసరై తమ బ్రతుకు తెరువుకోసం వ్యవసాయ పనులకు పోవలసి వస్తుందని నా విచారణలో తేలింది. ఆరు నెలలకు ఒకసారి జీతం తీసుకొంటూ, నిత్యం ఆకలితో అలమటించే సి.హెచ్.డబ్ల్యూ. అదే ఆకలితో మాడిపోతున్న తోటి ఆదివాసీల్లో, అది ఆంధ్రప్రదేశ్ వంటి ఒక అసాధారణ ఏజెన్సీ ప్రాంతంలో ఆరోగ్య విద్యను ప్రచారం చేయడం నిజంగా సాధ్యమయ్యే పని ఎంతమాత్రం కాదు", అని నివేదిక పేర్కొంది.

పతి భక్తి చూపిస్తాను మగడా! చెప్పులు తే, నిప్పులు తొక్కుతాను

నిజంగా సాధ్యమయ్యే పని ఎంతమాత్రం కాదు", అని నివేదిక పేర్కొంది.

"మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ (స్త్రీ)ను కూడా ఎ.ఎన్.ఎం. అనే పిలుస్తారు. అటువంటి ఒక ఎ.ఎన్.ఎం.ను ఒక గ్రామ సబ్-సెంటర్‌లో కలిసినప్పుడు, ఇంకొక ఎ.ఎన్.ఎం. సెలవులో వుంది. ఆమెకే అన్ని వివరాలు తెలుసు. నేను కొద్ది నెలల క్రితమే ఇక్కడికి వచ్చాను. సాధారణంగా ఆరోగ్య సమస్యలు గల ఆదివాసీలెవరూ ఈ ఆరోగ్య కేంద్రాలకు రారు. కాబట్టి వారి మారుమూల గ్రామాలకు నేనే కష్టపడి వెళతాను. అయితే అలా వెళ్ళినప్పుడల్లా వారితో మాట్లాడడం సమస్యగానే ఉంటుంది. వారి భాష నాకు అర్థం కాదు" అంది. గత 15 రోజులలో నీవు నమోదు చేసిన ఫిర్యాదులను చూపించమని అడిగినప్పుడు, సబ్-సెంటర్ ప్రత్యేకించి ఒక రిజిష్టరు అంటూ ఏమీ నిర్వహించదని ఆమె చెప్పింది.

"నిజం చెప్పాలంటే, ఈ ఎ.ఎన్.ఎం.లు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన నియమితులవుతూ, ప్రతీ ఆరు నెలలకు మారిపోతుంటారు, అందువల్ల ఎవరికీ ఉపయోగం ఉండదు. ఈ ఆరోగ్య సిబ్బంది కాంట్రాక్ట్ పద్ధతిపై నియమించబడతారు. వీటన్నిటికి మించి ఎప్పుడూ సరైన సమయానికి వీరికి జీతాలు చెల్లించరు. అందువల్ల వీరికి ఉద్యోగం పట్ల ఏమాత్రం ఆసక్తి ఉండదు. సమయానికి జీతం చెల్లించకపోయినా, కనీసం ఒక శాశ్వత ప్రాతిపదికనైనా వీరిని నియమిస్తే, ఉద్యోగం పోతుందనే భయం లేకుండా, కొంత బాగా పని చేయగలుగుతారు". అని పాడేరుకు చెందిన ఒక సీనియర్ పాత్రికేయుడు మరియు ఆదివాసీ హక్కుల పోరాట కార్యకర్త **రామారావు దొర** అన్నారు.

**సమయానికి జీతం చెల్లించకపోయినా, కనీసం ఒక శాశ్వత ప్రాతిపదికనైనా వీరిని నియమిస్తే, ఉద్యోగం పోతుందనే భయం లేకుండా, కొంత బాగా పని చేయగలుగుతారు". అని పాడేరుకు చెందిన ఒక సీనియర్ పాత్రికేయుడు మరియు ఆదివాసీ హక్కుల పోరాట కార్యకర్త రామారావు దొర అన్నారు.**

మరొక వ్యక్తి **రమేష్** "మేము ఎప్పుడు ఆమె వద్దకు వెళ్ళినా, తలనొప్పికి ఒక పారాసిట్మల్, అలాగే జ్వరానికి ఒక క్లోరోక్విన్ బిళ్ళ ఇస్తుంది. అంతకు మించి మరొక మందు అక్కడ ఉండదు. పైగా మాకు తెలిసినంత కూడా ఆమెకు తెలియదు. సబ్-సెంటర్‌కు వెళ్ళడం వల్ల ప్రత్యేకించి ఒరిగేదేమీ లేదని గ్రామస్థులు భావిస్తారు" అని అన్నారు. ఎ.ఎన్.ఎం. మందుల కొరత గురించి చెబుతూ "సబ్-సెంటర్‌కు మందులు గమ్మెలలోని పి.హెచ్.సి. నుండి సరఫరా కావాలి. మలేరియాను నివారించే క్లోరోక్విన్ బిళ్ళల సరఫరా గత మూడు నెలలుగా ఆగిపోయింది" అని చెప్పింది. తీవ్రమైన మలేరియా జ్వరాల వ్యాప్తికి వర్షాకాలమే చాలా కీలక సమయం. సరిగ్గా ఇప్పుడే మందుల కొరత అంటే నిజంగా ఘోరమైన నేరం మరియు తీవ్ర బాధ్యతారాహిత్యం అని చెప్పవచ్చు. మలేరియా వ్యాప్తిని అరికట్టే కార్యక్రమాలు ఆల్ఫా సైపర్మెథ్రిన్ పిచ్చికారి మరియు దోమ తెరల పంపకం వంటివి సక్రమంగా జరగడం లేదు. కిమ్ముడుపల్లి గ్రామం, **మత్స్య కొండబాబు** "ఈ గ్రామాల్లో పంచాయితీ గత మూడు సంవత్సరాలుగా ఇటు మందుల పిచ్చికారిగానీ, అటు దోమల తెరల పంపకం గానీ చేపట్టడం లేదు" అంటున్నారు. "సాధారణంగా యేడాదికి మూడు సార్లు జూన్, సెప్టెంబరు మాసాల్లో అలాగే ప్రత్యేక దఫా మార్చిలో పిచ్చికారి చెయ్యాలి. కానీ ఇదేమి సరిగా జరగడం లేదు. ఇది కేవలం ఇప్పుడు ప్రారంభించారు" అని కూడా ఆయన అన్నారు. పిచ్చికారి కేవలం ఇళ్ళలోనూ మరియు పశువుల పాకల్లోనూ మాత్రమే జరుగుతుందని, కుళాయిలు, మురుగు కాలువలు లేక నీరు నిలువ ఉండే ప్రదేశాల్లో జరగడం లేదని కె.వి.ఆర్. నివేదిక గుర్తించింది. అలాగే పిచ్చికారిలో తీవ్ర జాప్యమో లేదంటే అస్సలు మానేయడమో జరుగుతుంది.



"పంచాయితీలోని చాలా గ్రామాల్లో సురక్షితమైన మంచి నీటి సదుపాయాలు లేవు. బోరు బావులన్నిటి నుండి మురికి నీరే వస్తుంది. గ్రావిటీ పథకం వెన్నెలకోట మరియు తాడిపాలెంలలో మాత్రమే పని చేస్తుంది.



బలిజపేటలో ఏర్పాటు చేసారుకానీ, అది సరిగా పనిచేయడం లేదు" అని బాబు విచారం వ్యక్తం చేసారు.

వీరు అంటువ్యాధులను తట్టుకోలేక పోవడానికి పౌష్టికాహారలోపమే ముఖ్య కారణం. ఇక్కడ మే నుండి ఆగష్టు నెలల మధ్య ఒకే సమయంలో పౌష్టికాహార లోపం, మలేరియా జ్వరాలు రెండూ తీవ్ర స్థాయిలో ఉంటాయి.

**పేదరికం, పౌష్టికాహారలోపంతో వ్యాధి వ్యాప్తి మరింత తీవ్రతరం :** ఇక్కడ స్పష్టంగా మన కళ్ళకు కనిపించే ప్రభుత్వ వైఫల్యాలు చాలానే ఉన్నాయి. అలాగే ఆదివాసీలను ముంచేస్తున్న కారణాలు కూడా భారీ సంఖ్యలోనే ఉన్నాయి. కె.వి.ఆర్. నివేదిక గుర్తించినట్లు, ఈ ప్రాంత ప్రధాన సమస్య పేదరికం. సంవత్సరంలో దాదాపు 4 నెలల పాటు ఆదివాసీలు ఆకలితోనే ఉంటారు. ఎందుకంటే ఎలాంటి వ్యవసాయమైనా యేడాదిలో కేవలం 4 నెలలే ఇక్కడ సాధ్యం. వీరు అంటువ్యాధులను తట్టుకోలేక పోవడానికి పౌష్టికాహారలోపమే ముఖ్య కారణం. ఇక్కడ మే నుండి ఆగష్టు నెలల మధ్య ఒకే సమయంలో పౌష్టికాహార లోపం, మలేరియా జ్వరాలు రెండూ తీవ్ర స్థాయిలో ఉంటాయి. చివరకు ప్రభుత్వ స్వంత గణాంకాల ప్రకారం చూసిన కూడా, పాడేరు ఐ.టి.డి.ఎ. ప్రాంతంలో నివశిస్తున్న మొత్తం 1,26,013 కుటుంబాల్లో 1,17,834 కుటుంబాలు పేదరికపు గీతకు దిగువనే ఉన్నాయి. అంటే, ఏజెన్సీ ప్రాంతం మొత్తం భయంకరమైన పేదరికంలోనే నివసిస్తుంది. ఈ పేద కుటుంబాల్లో కూడా 57,976 కుటుంబాలవాళ్ళు అత్యంత నిరుపేదలుగా ఉన్నారు. ఈ ప్రాంతంలో అత్యంత దారుణమైన పేదరికానికి ఇంతకంటే రుజువు వేరే ఏమీ అవసరం లేదని కూడా నివేదిక పేర్కొంది.



మందులను ఎ.ఎన్.ఎం. ఒక చిన్న బుట్టలో మోసుకొచ్చే పరిస్థితి. డా॥ రాజేంద్ర మాట్లాడుతూ "ఈరోజు శిబిరానికి వచ్చిన 218 మందిలో దాదాపు అందరూ ఉండాల్సిన బరువు కంటే తక్కువే ఉన్నారు. ముఖ్యంగా వీరిలో కనిపించే పౌష్టికాహారలోపమే రక్తహీనతకు తద్వారా నేడు మనం ఇక్కడ చూస్తున్న టైఫాయిడ్, టి.బి. వంటి ఇతర ఎన్నో వ్యాధుల వ్యాప్తికి కారణం అవుతుంది" అన్నారు.

**ఆచరణ సాధ్యమైన పరిష్కార మార్గాలు :** "ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం చొరవ తీసుకొని పేదరికపు భారాన్ని తొలగిస్తుందని ఎదురుచూడడం ఒక రకంగా అత్యాశనేమో అనిపిస్తుంది. కానీ, అవసరమైన ప్రమాణాలను సరైన రీతిలో ప్రణాళిక చేసి, పూర్తి నిబద్ధతతో అమలు చేస్తే, మార్పును సాధించడం అసాధ్యం కాదు. మొదటిగా సంబంధిత కార్యాచరణను ఒక యుద్ధప్రాతిపదికపై సమాయత్తపరచి, అత్యవసర పరిస్థితుల్లో ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి.) కనీసం 14,000 మందికి చికిత్సను అందించగలిగేలా తయారు చేయాలి. రెండవది, సి.హెచ్.డబ్ల్యూలకు సరైన శిక్షణ కార్యక్రమాలను అందించి, నిర్దిష్ట కాల పరిమితితో కూడిన ఒక శీఘ్ర చికిత్సా (ఫాస్ట్-ట్రాక్) విధానాన్ని అంగన్వాడీ మొదలుకొని, సబ్-సెంటర్, సి.హెచ్.సి. వరకూ గల అన్ని స్థాయిల్లోనూ ఖచ్చితంగా అమలుచేయాలి" అని డా॥ రాజేంద్ర అన్నారు.

సి.హెచ్.డబ్ల్యూలకు సరైన శిక్షణ కార్యక్రమాలను అందించి, నిర్దిష్ట కాల పరిమితితో కూడిన ఒక శీఘ్ర చికిత్సా (ఫాస్ట్-ట్రాక్) విధానాన్ని అంగన్వాడీ మొదలుకొని, సబ్-సెంటర్, సి.హెచ్.సి. వరకూ గల అన్ని స్థాయిల్లోనూ ఖచ్చితంగా అమలుచేయాలి" అని డా॥ రాజేంద్ర అన్నారు.

మౌలిక సదుపాయాలన్నీ సరిగా ఉండి, బాధ్యతాయుతంగా పనిచేస్తూ, అలాగే దీని నివారణకు అత్యంత కీలకమైన ముందస్తు గుర్తింపు మరియు చికిత్సలను చేపట్టినట్లయితే, నివారణ సాధ్యమైన ఒక సాధారణ వ్యాధిగా మలేరియా నియంత్రణ కూడా ఖచ్చితంగా సాధ్యం అవుతుంది. కానీ, మలేరియా ప్రాథమిక నిర్ధారణకు అవసరమయ్యే పెద్దగా ఖరీదు కానీ పేరా-కిట్స్ కూడా కనీసం ఇక్కడ అందుబాటులో లేవు. అందువల్లే ఈ అంటువ్యాధి ఒక చక్రం వలే తిరుగుతూనే వుంది. దాంతో సులభంగా కాపాడగలిగిన ఎన్నో విలువైన జీవితాలు నేల రాలిపోతున్నాయి" అని కూడా ఆయన అన్నారు.



గజ్జి పిర్రలవాడు, నరాలవాడు, నామాలవాడు - ఎవరు వీరు? (కాకరకాయ, బీరకాయ, పొట్లకాయ)

ఏజెన్సీ ప్రాంతంలో పని చేయడానికి మంచి డాక్టర్లు ఎవరూ ఇష్టపడడం లేదని – ఆరోగ్య మంత్రివర్యులు చేసిన ప్రకటనకు స్పందిస్తూ, "ఇదంతా సమస్యను రాజకీయం చేయడం మరియు ప్రక్కకు మళ్ళించడమే. మన ఈ ప్రైవేటైజేషన్ యుగంలో డాక్టర్ల నుండి సేవానిరతిని ఆశించడం అత్యాశ అవుతుంది. కానీ, నిజంగా ఇక్కడకు రావలసింది ప్రభుత్వం. అదే కనుక ఇక్కడకు వచ్చి మంచి మౌలిక సదుపాయాలు నెలకొల్పగలిగినట్లయితే, ఇక్కడ పని చేయడానికి ఇష్టపడే డాక్టర్లు కూడా అప్పుడు ఖచ్చితంగా కనిపిస్తారు" అని ఆయన అన్నారు. ఇదే తెలుగుదేశం పార్టీ ఫిర్యాదు కారణంగా కె.వి.ఆర్. నివేదిక బయటకు వచ్చి 12 సంవత్సరాలు గడిచిపోయింది. కాబట్టి ఇకనైనా వారు నివేదిక దుమ్ము దులిపి, సిఫార్సులను తప్పక ఆచరణలో పెట్టాలి.

**ఇదే తెలుగుదేశం పార్టీ ఫిర్యాదు కారణంగా కె.వి.ఆర్. నివేదిక బయటకు వచ్చి 12 సంవత్సరాలు గడిచిపోయింది. కాబట్టి ఇకనైనా వారు నివేదిక దుమ్ము దులిపి, సిఫార్సులను తప్పక ఆచరణలో పెట్టాలి.**

దీవెన, శైలూ, బాబు వంటి పిల్లలందరి తలరాత మరియు ఈ దేశ భవిష్యత్తు ఏమిటి? అనేదే చివరిగా మన ప్రశ్న. చివరికి ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి వ్యక్తిగత జోక్యమే వారి జీవితాలను కాపాడినట్లు అయింది. అంటే మనం ఎంతో గొప్పగా చెప్పుకొనే 'వ్యవస్థ' నేడు ఈ దశకు చేరింది. జీవితం ఒక హక్కు కాకుండా, ఒక అధికారి దాతృత్వంగా మారింది అని దొర వాపోయారు. ఇక్కడ పరిస్థితి ఇలాగే కొనసాగినంత కాలం మృత్యువు తన నృత్యం కొనసాగిస్తూనే ఉంటుంది. ఇంత జరుగుతున్నా 'ఘనత వహించిన – జాతీయవాద' యుగంలో మేధావులెవరూ అవార్డులను వెనక్కి ఇవ్వరు. కొవ్వొత్తి కాంతుల మధ్య మేలుకొలుపు గీతాలు వినిపించవు. ప్రభుత్వ ఉద్యోగులు, సినీ తారలెవరూ తమ ఒక రోజు సంపాదన విరాళంగా ఇవ్వరు. అయితే ఇవ్వనీ ముఖ్యం కాదని నా ఉద్దేశ్యం కాదు కానీ, ఆదివాసీల జీవితాలు కూడా అంతే ముఖ్యం. బహుశా, మన 'జాతీయత' కూడా ఇదే కావచ్చు.

**జి. బాలు,** డైరెక్టర్
రూరల్ డెవలప్‌మెంట్ సర్వీస్ సొసైటీ
సెల్ : 9948084888 (RDSS)

**(32వ పేజి తరువాయి భాగం...)**

చేసుకొని, వీటిని కాపాడుకోడానికి కృషి చేయాలని కోరారు. మాజి జెడ్.పి.టి.సి. సభ్యులు శ్రీ బిడ్డిక ఆదినారాయణ, ఇతర గ్రామ పెద్దలు, దాదాపు 150 ఆదివాసీ స్త్రీ, పురుషులు సమావేశంలో పాల్గొన్నారు. అదే రోజు సాయంత్రం గ్రామంలో వివిధ ఆదివాసీ కళా రూపాలను ప్రదర్శించడమైంది. దీనిలో ఈతమానుగూడ, మామిడిమానుగూడ కళా బృందాలు పాల్గొన్నాయి.

**పెదరాజపురం గ్రామం :** ఇక్కడ జరిగిన సమావేశంలో సమాఖ్య శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ ఎజ్జి అప్పారావు ఇది మనందరికీ పండుగ రోజని, దీన్ని గ్రామ గ్రామాన జరుపుకోవాలని, ఈ సందర్భంగా అందరం ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. పరిచయ్ కో–ఆర్డినేటర్ టి. కాంతారావు, ప్రపంచంలోని ఆదివాసీలందరి మధ్య ఐక్యమత్యాన్ని చాటి చెప్పేదే ఆదివాసీ దినోత్సవం అన్నారు. ఆదివాసీ యువత తమ హక్కులు, చట్టాల గురించి తెలుసుకొని, గ్రామ అభివృద్ధిలో భాగం పంచుకోవడం ద్వారా స్వయం సమృద్ధి, స్వయం పాలన దిశగా అడుగులు వేస్తూ, ఆదివాసీ సుస్థిర సమాజాల అభివృద్ధికి తోడ్పాడాలని ఆయన కోరారు. గ్రామ పెద్దలతో సహా దాదాపు 50 మంది ఆదివాసీ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మల్లుగూడ గ్రామం :** గ్రామంలో నిర్వహించబడిన వేడుకల్లో దాదాపు 45 మంది ఆదివాసీ యువత, పెద్దలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బిడ్డిక సూర్యం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. సూర్యం సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, జీవన వనరులు, హక్కులు, చట్టాలు మొదలైనవన్నీ పూర్తిగా నిర్వీర్యం అవుతున్నాయని, వీటిని తిరిగి బ్రతికించుకోవలసిన అవసరం, బాధ్యత మనందరిపైనా వుందని, అందుకు మనం ముఖ్యంగా యువత సిద్ధం కావాలని కోరారు. సభలో పాల్గొన్న ఇతర పెద్దలు ఆదివాసీ గ్రామాల ప్రస్తుత పరిస్థితులు, సమస్యలు, రావాల్సిన మార్పుల గురించి చర్చించారు.

**టి. కాంతారావు,** ఫీల్డ్ కో–ఆర్డినేటర్, పరిచయ్, విజయనగరం.




## భరోసానివ్వని హెల్ప్‌లైన్‌లు

రైతులు తమ తక్షణ సమస్యలు తెలుపుకోవడానికి తమకో తోడు, నీడ, అండ ఉందని ధైర్యంగా ఉండటానికి ఒక హెల్ప్‌లైన్ తక్షణ అవసరం. కాని తెలంగాణ ప్రభుత్వం ఈ హెల్ప్‌లైన్‌ల కోసం ఒక్క ప్రత్యేక ఉద్యోగిని కూడా నియమించలేదు.

'అన్నా మా సమస్యలు వినేవారు ఉంటే కదా చెప్పుకోవటానికి'.. ఆత్మహత్య చేసుకున్న యువ రైతు శ్రీధర్ భార్య మంజుల అన్నమాటలివి. నా భర్త వ్యవసాయంలో నష్టాల కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడని, ఆయన బాధలు వినేవారు పరిష్కరించేవారు ఉంటే మా పరిస్థితి ఈ విధంగా ఉండేది కాదని మంజుల పదేపదే చెబుతోంది. న్యూయార్క్ టైమ్స్ పత్రికవారు రైతు ఆత్మహత్యల అధ్యయనంలో భాగంగా కరీంనగర్ జిల్లాలో అప్పుల బాధతో ఆత్మహత్యకు ప్రయత్నించి హాస్పిటల్‌లో చివరి క్షణాలలో బతికి బయటపడ్డ రైతు యాదగిరితో మాట్లాడినప్పుడు కూడా దాదాపు ఇదే అభిప్రాయం ఆయన వెలిబుచ్చారు. మా సమస్యలు వినేవారు లేరు. విన్నా తీర్చేవారు లేరు. అలా మా సమస్యలు పరిష్కరించే వారే ఉంటే కళ్ల ఎదురుగా ఉన్న భార్యా పిల్లలను కాదనుకుని ఇంత అఘాయిత్యానికి ఎందుకు పాల్పడతామనేది యాదగిరి అభిప్రాయం. నిజమే సమస్యలలో ఉన్నవారికి ఆ సమస్యలు చెప్పుకునే అవకాశం, అందుకు పరిష్కారం లభిస్తే అంతకంటే ఏమికావాలి!

> మా సమస్యలు
> వినేవారు లేరు. విన్నా తీర్చేవారు
> లేరు. అలా మా సమస్యలు
> పరిష్కరించే వారే ఉంటే
> కళ్ల ఎదురుగా ఉన్న భార్యా
> పిల్లలను కాదనుకుని
> ఇంత అఘాయిత్యానికి
> ఎందుకు పాల్పడతామనేది
> యాదగిరి అభిప్రాయం.
> నిజమే సమస్యలలో ఉన్నవారికి
> ఆ సమస్యలు చెప్పుకునే
> అవకాశం, అందుకు
> పరిష్కారం లభిస్తే
> అంతకంటే ఏమికావాలి!

రైతుల ఆత్మహత్యల నివారణ కోసం తెలంగాణా ప్రభుత్వం 2015లో హెల్ప్‌లైన్లు ప్రారంభించింది. కానీ ఆ హెల్ప్‌లైన్లు మూగబోయి చాలా కాలమైంది. హెల్ప్‌లైన్ అంటేనే ఏదో చిన్నపాటి సహాయం అందుతుందేమో అన్న ఆశ కలుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారం కోసం హెల్ప్‌లైన్లు ప్రారంభించిన విషయం రైతులకు అటుంచి అధికారులకు కూడా తెలియదంటే అతిశయోక్తి కాదు. 2015 అక్టోబర్‌లో తెలంగాణా అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో రైతుల ఆత్మహత్యలపై ప్రత్యేక చర్చ సందర్భంగా రైతు సమస్యలను వెంటనే పరిష్కరించి వారు ఆత్మహత్యల వైపు వెళ్లకూడదనే సదుద్ధేశంతో హైదరాబాద్ మినహా మిగిలిన తొమ్మిది జిల్లాలలో హెల్ప్‌లైన్లు ప్రారంభం అయ్యాయి.

సమస్యలలో ఉన్న రైతులు ఫోన్ చేస్తే మండల కమిటీ, జిల్లా కమిటీలు ఆ రైతుల సమస్యలకు పరిష్కారం చూపించి, ఆ రైతులను ఆత్మహత్యల నుంచి కాపాడటం హెల్ప్‌లైన్ ప్రధాన ఉద్దేశం. కానీ ప్రభుత్వం ఈ హెల్ప్‌లైన్ల కోసం ఒక్క ప్రత్యేక ఉద్యోగిని కూడా నియమించలేదు. కొన్నిచోట్ల జాయింట్ కలెక్టర్ కార్యదర్శి కూడా హెల్ప్‌లైన్‌కు వచ్చిన

**పనిగలవాడు పందిరివేస్తే, కుక్క తోక తగిలి కూలిపోయిందట!**

ఫోన్లు లిఫ్ట్ చేసి, ఆ సమయానికి ఏదో ఒక సమాధానం చెప్పి ముగించేవారు. ఇక కరీంనగర్ జిల్లా లాంటి చోట్ల కేవలం రెండు నెలల కాలంలో 600 మంది రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేశారంటే రైతు సమస్యలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తుంది. రైతులు చెప్పుకుంటూ పోవటమే కానీ స్థానిక అధికారులు ఆ సమస్యలకు పరిష్కారం చూపలేకపోయారు. ఇక ఈ తంతు కూడా ముచ్చటగా 3 నెలలే కొనసాగింది. ప్రతిపక్ష శాసన సభ్యులు, రైతు సంఘాల నాయకులు స్వయంగా హెల్ప్‌లైన్ల పక్కన నిల్చుండి ఫోన్ ఎత్తే నాధుడే లేడని ఎన్నో ఫిర్యాదులు, కానీ ప్రభుత్వానికి ఇవేమీ పట్టలేదు. ఫలితం మూడు సంవత్సరాలలో మూడు వేలకు పైగా రైతుల ఆత్మహత్యలు. పరిశ్రమల కోసం సింగల్ విండో పద్ధతిన అన్ని వసతులు కల్పించగలిగే ప్రభుత్వానికి రైతుల నుంచి వచ్చే చిన్న సమస్యలకు పరిష్కారం చూపే సామర్థ్యం లేదా?

ఏది ఏమైనా వాస్తవం మాట్లాడుకోవాలి. తెలంగాణ ప్రభుత్వం చేసిన జిల్లాల విభజన మాత్రం అధికారులను ప్రజలకు దగ్గర చేసింది. మరి ఇంత చిన్న జిల్లాలలోనైనా ఈ హెల్ప్‌లైన్లు పునరుద్ధరించగలిగితే రైతుల సమస్యలకు కొన్ని పరిష్కారాలు లభిస్తాయి కదా? ఎలాగూ ప్రతి సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) జరుగుతూనే ఉంది. హెల్ప్‌లైన్‌కు వచ్చిన సమస్యలపై ఒక గంట పాటు సమీక్ష జరిపితే రైతులు ఏ రుతువులో ఎటువంటి సమస్యలు ఎదుర్కుంటున్నారో అర్థమవుతుంది. చిన్న జిల్లాలు కాబట్టి రైతు అవసరాలను బట్టి స్వయంగా అధికారులే రైతుల దగ్గరికి వెళ్లి సమస్యకు పరిష్కారం చూపవచ్చు. లేదా ఆ దిశగా భరోసా ఇవ్వవచ్చు. రైతు ఆత్మహత్యలు లేని సమాజం సాకారం కావాలంటే ప్రతి రైతు సమస్యకు పరిష్కారం దొరకాలి. తన సమస్యకు పరిష్కారం దొరుకుతుందని రైతు ఆశించినపుడే జీవితంపై ఆశలు చిగురించి ఆత్మహత్యవైపు ఆలోచించరు.

వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వారు. రైతు ఆత్మహత్య కుటుంబాల గురించి చర్చిస్తున్నప్పుడు ఆ జిల్లాలో ఈ మూడేళ్ళలో 120 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిసినా జిల్లా అధికారులు కేవలం 18 మండలాలలో ఇన్ని రైతు ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయని ఇంత మంది అధికారులం ఉండి కూడా రైతుల ఆత్మహత్యలకు పరిష్కారం చూపలేమా, చూపే ప్రయత్నమైనా చేద్దామనే కార్యదీక్షతో రైతు స్వరాజ్యవేదిక వారి సాంకేతిక సహకారంతో అంబేద్కర్ జయంతి (14-4-2017) నాడు 1800 120 3244 నంబర్‌ను జిల్లాలో సమస్యల్లో ఉన్న రైతులు ఫోన్ చేయటానికి టోల్ ఫ్రీ నంబర్‌గా ప్రారంభించారు. ఈ హెల్పలైన్‌కు వచ్చిన సమస్యలన్నిటిని ప్రతి సోమవారం నాడు ఒక గంట పాటు ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారు. చిన్న చిన్న సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరిస్తున్నారు. అక్కడ పరిష్కారం కాని సమస్యలు జిల్లా స్థాయిలో పరిష్కరిస్తున్నారు. చాలా సమస్యలు పరిష్కార దిశగా అడుగులు పడుతున్నాయి. సమస్య పరిష్కారమైన రైతులు సంతోషంగా హెల్ప్‌లైన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

2015లో సమస్యల్లో ఉన్న రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన టోల్ ఫ్రీ నంబర్లు ఆదిలాబాద్ 1800 429 1939, వరంగల్ 1800 425 2747, కరీంనగర్ 1800 425 4371, నిజామాబాద్ 1800 425 6644, ఖమ్మం 08742238222, మెదక్ 08455 272525, మహబూబ్‌నగర్ 9866 088 111 రంగారెడ్డి 88866 13887 నల్గొండ 1800 425 1442. ఇవి పనిచేస్తున్నాయా? అన్నదే ప్రశ్న



**బి. కొండల్ రెడ్డి**
(సాక్షి వార్తాపత్రిక సౌజన్యంతో)
మొబైల్ : 9948897734

ప్రతిపక్ష శాసన సభ్యులు, రైతు సంఘాల నాయకులు స్వయంగా హెల్ప్‌లైన్ల పక్కన నిల్చుండి ఫోన్ ఎత్తే నాధుడే లేడని ఎన్నో ఫిర్యాదులు, కానీ ప్రభుత్వానికి ఇవేమీ పట్టలేదు. ఫలితం మూడు సంవత్సరాలలో మూడు వేలకు పైగా రైతుల ఆత్మహత్యలు. పరిశ్రమల కోసం సింగల్ విండో పద్ధతిన అన్ని వసతులు కల్పించగలిగే ప్రభుత్వానికి రైతుల నుంచి వచ్చే చిన్న సమస్యలకు పరిష్కారం చూపే సామర్థ్యం లేదా?

చిన్న జిల్లాలు కాబట్టి రైతు అవసరాలను బట్టి స్వయంగా అధికారులే రైతుల దగ్గరికి వెళ్లి సమస్యకు పరిష్కారం చూపవచ్చు. లేదా ఆ దిశగా భరోసా ఇవ్వవచ్చు. రైతు ఆత్మహత్యలు లేని సమాజం సాకారం కావాలంటే ప్రతి రైతు సమస్యకు పరిష్కారం దొరకాలి. తన సమస్యకు పరిష్కారం దొరుకుతుందని రైతు ఆశించినపుడే జీవితంపై ఆశలు చిగురించి ఆత్మహత్యవైపు ఆలోచించరు.




## ఉత్తమ యువ సామాజిక కార్యకర్త పురస్కారం

సమాలోచన, భాషా ఛారిటబుల్ ట్రస్టు వారిచే ప్రతి సంవత్సరం ఒక ఉత్తమ యువ సామాజిక కార్యకర్తకు అందించబడే భాషా మెమోరియల్ అవార్డు ప్రధానోత్సవం 23.7.2017 తేదీన విశాఖ జిల్లా అనకాపల్లి పట్టణంలోని స్థానిక వివేకానంద ఫంక్షన్ హాలు నందు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని మెగా ఆక్వా పరిశ్రమ కాలుష్యం నుండి స్థానిక వ్యవసాయం, త్రాగునీరు, సాగునీరును కాపాడేందుకు ఉద్యమిస్తున్న విశ్వ మానవ వేదిక వ్యవస్థాపక అధ్యక్షుకు మల్లుల సురేష్ మరియు ఆయన సహవాసి, జీవిత భాగస్వామి అయిన డా॥ జ్ఞాన్వేరి జంటను, ట్రస్టు ఈ సంవత్సరం (2016–17) అవార్డుకు ఎంపిక చేసింది.

ట్రస్టు వ్యవస్థాపక సభ్యులలో ఒకరైన బి. చక్రధర్ వేదికకు అధ్యక్షత వహించగా, స్వరాజ్ అభియాన్, రైతు స్వరాజ్య వేదిక మరియు ఎ.పి.వి.వి.యుల ప్రతినిధి శ్రీ పి.ఎస్. అజయ్‌కుమార్, పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు మరియు శ్రీకాకుళం జిల్లా సోంపేట రైతు ఉద్యమనేత డా॥ వై. కృష్ణమూర్తి, ప్రముఖ సేంద్రీయ వ్యవసాయ శాస్త్రవేత్త, సుస్థిర వ్యవసాయ కేంద్రం స్థాపకుడు డా॥ రామాంజనేయులు మరియు ప్రజాస్వామ్య రచయితల సంఘం ప్రతినిధి శ్రీమతి మల్లీశ్వరి గార్లు ప్రధాన వక్తలుగా సమావేశంలో పాల్గొన్నారు.

**సాధారణంగా ఏదైనా ఒక అవార్డు ఒక వ్యక్తి పేరున నెలకొల్పబడాలంటే ఆ వ్యక్తి రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్యా, వైద్య, సాంకేతిక లేక సాహిత్య రంగాలలో ఏదో ఒక రంగంలో ఎంతో అనుభవజ్ఞుడై ఉండడమో లేక ఆర్థిక ప్రాబల్యంతో సొంత పేరు ప్రతిష్టల కోసం ఎవరైనా స్వయంగానో లేక వారసులచేతనో ఏర్పరచుకోవడమో జరుగుతుంది. కానీ ఇది ఇలా కాదు.**

**అవార్డు విశేషాలు మరియు ప్రత్యేకతలు:**

నిర్వాహకుల సమాచారం ప్రకారం ఈ అవార్డుకు ప్రత్యేకతలు చాలనే ఉన్నాయి. సాధారణంగా ఏదైనా ఒక అవార్డు ఒక వ్యక్తి పేరున నెలకొల్పబడాలంటే ఆ వ్యక్తి రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్యా, వైద్య, సాంకేతిక లేక సాహిత్య రంగాలలో ఏదో ఒక రంగంలో ఎంతో అనుభవజ్ఞుడై ఉండడమో లేక ఆర్థిక ప్రాబల్యంతో సొంత పేరు ప్రతిష్టల కోసం ఎవరైనా స్వయంగానో లేక వారసులచేతనో ఏర్పరచుకోవడమో జరుగుతుంది. కానీ ఇది ఇలా కాదు. పెద్దగా చదువు, డబ్బు, ఉద్యోగం, ఏమీలేని, పైగా ఒక మైనారిటీ వర్గానికి (ముస్లిం) చెందిన యువకుడు, బ్రతికినంత కాలం సమాజ సేవ కోసం తపించి 25 సంవత్సరాలకే అకాలమరణం పొందిన, ఒక సాధారణ వ్యక్తిపేరున అతనితో కలసి పని

గుడిచుట్టూ తెల్లన, గుడిలోన తెల్లన? (అనబకాయ)

చేసిన మిత్రులంతా కలసి అతని సేవా గుణానికి, మానవతకు ఒక నివాళిగా ఏర్పరచుకొన్న ఒక అరుదైన పురస్కారం ఇది.




ఒక నిరుపేద ముస్లిం కుటుంబంలో పుట్టి, పెద్దగా చదువుకోకపోయినా, నేటి సమాజంలోని అత్యధిక యువతకు భిన్నంగా సమాజ సంక్షేమం కోసం కృషి చేసిన యువకుడు భాషా. కుటుంబ పోషణ కోసం ఒక పూట పని చేసుకొంటూ, మరోపూట తనలాంటి మరికొందరు స్నేహితులతోకలసి చుట్టుప్రక్కల పేదలకు చేతనైనంత సాయం చేసేవాడు. తన కొద్దిపాటి ఆదాయం (నెలకు రూ॥ 3000/–లోపు) లోనే కొంత సొమ్ము పేదపిల్లల పుస్తకాలు, ముసలివాళ్ళకు వైద్యం వంటి వాటికి ఖర్చు చేసేవాడు. స్నేహితులంతా కలసి ఒక యువజన సంఘంగా ఏర్పడి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తరువాతి యేడాది నుండి ఒక యువజన పురస్కారాన్ని నెలకొల్పి, దాన్ని సేవా రంగంలో పనిచేసిన ఒక ఉత్తమ యువ కార్యకర్తకు అందించాలని భావించిన తరుణంలో అనుకోని మృత్యువు భాషాను కబళించింది.

**ఈసారి కూడా దేశానికి పట్టెడన్నం పెట్టే రైతన్నల బ్రతుకు తెరువుకు, ప్రజారోగ్యం, ఆహార భద్రత, పర్యావరణాలకు విఘాతం కలిగించే ఒక మానవ ప్రేరేపిత విపత్తుకు వ్యతిరేకంగా తమ సర్వస్వం ధారపోసి పోరాడుతున్న యువ దంపతులను ఎంపిక చేసింది.**

దాంతో ముందుగా నిర్ణయించుకొన్న ఉత్తమ యువ సామాజిక కార్యకర్త పురస్కారాన్ని భాషా పేరు మీదనే ఏర్పాటు చేయాలని భావించి, స్నేహితులంతా 'భాషా మెమోరియల్ ట్రస్టు'ను ఏర్పరచారు. నిరంతరం సరదాలు, షికార్లు, సినిమాలు, తమ సొంత చదువులు, కెరీర్లు తప్పా, సమాజం ఎటుపోతే నాకేమీ అనుకొనే, ఇంకా చెప్పాలంటే ప్రజా సంక్షేమం, సమాజ సేవ వంటి విలువలను తక్కువగా చూసే నేటి యువతరంలో భాషాలాంటి వారు ఎక్కడో గానీ కానరారు. కాబట్టి సరైన యువతకు ఒక నిజమైన ప్రతినిధిగా భాషాను నిలబెట్టాలని, తద్వారా నేటి యువత ఆలోచనల్లో మార్పు తేవాలని, అలాగే మైనారిటీ వర్గానికి తగు ప్రాతినిధ్యం, విలువను ఇవ్వాలనేది భాషా స్నేహితుల సంకల్పం.

ప్రముఖ సామాజిక కార్యకర్తలు పి.ఎస్. అజయ్ కుమార్, సరస్వతి కవుల, చక్రధర్ బుద్ధలతో కూడిన జూరీ ప్రతి సంవత్సరం అవార్డు గ్రహీతను ఎంపిక చేస్తుంది. ఇది వరుసగా 6వ సంవత్సరం. సాధారణంగా ఇటువంటి వ్యవస్థలు ఒకటి రెండు సంవత్సరాలు మించి మన్నవు. క్రమేపీ వ్యవస్థాపక సభ్యులంతా నిష్క్రమించే పరిస్థితి కనిపిస్తుంది. కానీ ఇది ఇందుకు పూర్తి మినహాయింపు నేటికి స్నేహితులంతా ఒకే తాటిపై నిలబడి వుండడమే కాకుండా అదే అంకిత భావంతో పని చేస్తున్నారు. అవార్డు క్రింద అందించే నగదు పురస్కారం రూ॥ 25,000/–, ఇతర ఖర్చులకయ్యే సొమ్ము కోసం బయటి విరాళాలపై ఆధారపడక, తమలో తాము లేక ఆసక్తి కలిగిన ఇతర స్థానికుల ద్వారా మాత్రమే సమకూర్చుకొంటున్నారు.




ఇంతకు ముందు ప్రధానంచేసిన 5 అవార్డులు కూడా, సమాజంలో ఎంతో కీలక సమస్యలపై అహర్నిశలు శ్రమించి, బాధితులకు ఎంతో స్వాంతన చేకూర్చిన యువతకే అందించడమైంది. అలాగే ఈసారి కూడా దేశానికి పట్టెడన్నం పెట్టే రైతన్నల బ్రతుకు తెరువుకు, ప్రజారోగ్యం, ఆహార భద్రత, పర్యావరణాలకు విఘాతం కలిగించే ఒక మానవ ప్రేరేపిత విపత్తుకు వ్యతిరేకంగా తమ సర్వస్వం ధారపోసి పోరాడుతున్న యువ దంపతులను ఎంపిక చేసింది. సాధారణంగా వ్యక్తిగతంగా అందించే నగదు పురస్కారాన్ని వీరి కోరిక మేరకు వారి సంఘం పేరున ఇవ్వడం ఈ యేడాది మరో విశేషం.

**సభకు హాజరైన అతిధుల అభిప్రాయాలు, సలహాలు:**



**డా॥ వై. కృష్ణమూర్తి గారు** పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు

ఈయన మాట్లాడుతూ "పర్యావరణాన్ని పణంగా పెట్టి సాధించే అభివృద్ధి నిజమైన అభివృద్ధి కానేకాదు. మానవాళి మనుగడకు ముందుగా కావలసింది తినడానికి తిండి, పీల్చడానికి స్వచ్ఛమైన గాలి, త్రాగడానికి కలుషితంకాని మంచినీరు. ఆయా ప్రభుత్వాల అండదండలతో కార్పొరేట్ కంపెనీలు ఉద్యోగాలు, ఉపాధి కల్పన, అభివృద్ధి పేరుతో పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతూ ఉన్నాయి. మనిషిలో వివేకం పెరిగే కొలదీ స్వార్థం పెరిగిపోతుందేమో అనిపిస్తుంది. అక్కడక్కడా సురేష్ వంటి యువత ముందుకొచ్చి రైతుల బ్రతుకుతెరువు, పర్యావరణ పరిరక్షణ వంటి వాటి కోసం స్వచ్ఛందంగా పని చేస్తుంటే, ప్రభుత్వాలు వారిపై తప్పుడు కేసులు పెట్టి జైళ్ళకు పంపడం, రకరకాలుగా వేధించడం కడు శోచనీయం. ఇటువంటి వారికి తోటి సమాజం నుండి  సరైన మద్దతు, ప్రోత్సాహం లభించినప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యబద్ధమైన ఇటువంటి ఉద్యమాలు బ్రతికి బట్టకడతాయి. విజయం సాధించగలుగుతాయి" అన్నారు.

**పి.ఎస్. అజయ్‌కుమార్** "ప్రకృతి విధ్వంసం యొక్క దుష్ఫలితాలకు నిన్నమొన్నటి చెన్నై వరదలే ప్రత్యక్ష ఉదాహరణ. మనిషి బ్రతకడానికి నిజమైన ప్రాథమిక అవసరాలు ఏమిటనేది ఇలాంటి విపత్తుల ద్వారా పదేపదే నిరూపితం అవుతూనే ఉంది. అయినా మనలో మార్పు రావడం లేదు. సమాజానికి తిండి పెట్టే రైతన్న తాను బ్రతకలేక ఆత్మహత్య చేసుకోవడం సంవత్సరాల తరబడి నిరంతరంగా జరుగుతానే వుంది. ఇంతవరకు రాష్ట్రంలో 3 లక్షలకు పైబడి రైతులు ప్రాణాలు తీసుకొన్నారు. అయినా ఎవరికీ బాధ కలగడం లేదు, సరైన స్పందన లేదు. ఒక ప్రక్క రైతు నష్టపోయినా, మనకు భోజనం మాత్రం చౌకగానే దొరుకుతుంది. బహుశా అందుకే మన మధ్యతరగతి ప్రజలు ఎవరం దీని గురించి పట్టించుకోట్లేదేమో! దేశంలో రోజురోజుకూ ప్రతి వస్తువుకు ధర పెరుగుతూ ఉండగా, ఒక్క రైతు పండించే పంటకు మాత్రమే గిట్టుబాటు ధరలేక వాటిని రోడ్లపై పారబోసుకోవలసిన పరిస్థితి వస్తుంది. ఎందుకని? అసలు రైతు అప్పుల ఊబిలోకి ఎందుకు కూరుకుపోతున్నాడు? వ్యవసాయం ఎందుకు గిట్టుబాటు కాదు? ఇత్యాది ప్రశ్నలకు మన మధ్యనున్న డా॥ రామాంజనేయుల వంటి వ్యవసాయ శాస్త్రవేత్తలు జవాబులు వివరించాలి" అని కోరారు.



ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త **డా॥జి.వి. రామాంజనేయులు,** ప్రసంగిస్తూ "సమాజంలోని అన్ని వర్గాల ఆదాయాలు పెరుగుతున్నాయి. ఉద్యోగుల వేతనాలైతే ఈ ఇరవై సంవత్సరాలలో మూడు వందల రెట్లు పెరిగాయి. అదే సమయంలో రైతుల ఆదాయాలు మాత్రం తగ్గాయి. మనిషి బ్రతకడానికి అత్యవసరమైన ఆహారాన్ని పండిస్తున్న రైతు ఎందుకు నష్టపోతున్నాడు? అదే పంట వినియోగదారుని చేతికి వచ్చేటప్పటికి ధర ఆకాశాన్ని అంటుతుందే? రైతు ఆత్మహత్య ఎందుకు చేసుకుంటున్నాడు? ఇవన్నీ మనందరం ఆలోచించాలి. తమ ఆదాయాలు యెంతగా పెరిగినా తమకు ఆహారం చౌకగానే లభించాలని కోరుకుంటున్న మధ్య తరగతి వినియోగదారుడు, రైతు ఆదాయాన్ని ఎంతమాత్రం పెంచని ప్రభుత్వ విధానాలు మరియు పెట్టుబడిని బాగా పెంచేసిన వ్యవసాయ పద్ధతులు – ఈ మూడూ వ్యవసాయ సంక్షోభానికి ప్రధాన కారణాలు. 12 రెట్లు వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పెరిగితే, 190 రెట్లు వ్యవసాయ ఖర్చులు పెరిగాయి. పురుగు మందులు, రసాయనిక ఎరువుల వాడకం ఒక్కొక్క రైతుకు భారం కావడమే కాకుండా, మరోప్రక్క కూడు, నేల, గాలి, నీరు కలుషితం కావడానికి కూడా కారణమౌతున్నాయి. ఈ పరిస్థితి మారడానికి



**ఇంతవరకు రాష్ట్రంలో 3 లక్షలకు పైబడి రైతులు ప్రాణాలు తీసుకొన్నారు. అయినా ఎవరికీ బాధ కలగడం లేదు, సరైన స్పందన లేదు. ఒక ప్రక్క రైతు నష్టపోయినా, మనకు భోజనం మాత్రం చౌకగానే దొరుకుతుంది. బహుశా అందుకే మన మధ్యతరగతి ప్రజలు ఎవరం దీని గురించి పట్టించుకోట్లేదేమో!**

**తమ ఆదాయాలు యెంతగా పెరిగినా తమకు ఆహారం చౌకగానే లభించాలని కోరుకుంటున్న మధ్య తరగతి వినియోగదారుడు, రైతు ఆదాయాన్ని ఎంతమాత్రం పెంచని ప్రభుత్వ విధానాలు మరియు పెట్టుబడిని బాగా పెంచేసిన వ్యవసాయ పద్ధతులు – ఈ మూడూ వ్యవసాయ సంక్షోభానికి ప్రధాన కారణాలు.**

**పసుపూ, బొట్టూ పెట్టి పెళ్ళికి పిలిస్తే వెళ్ళక, పెంకు పట్టుకొని పులుసుకు వెళ్ళిందట!**

ప్రజలు, ప్రభుత్వాలు, రైతులు అందరిలోనూ మార్పు ఖచ్చితంగా రావలసిన అవసరం ఉంది” అన్నారు.

**డా॥ కె.ఎస్. మల్లేశ్వరి** వృత్తి రీత్యా రచయిత్రి మరియు ద్వారా ప్రస్తుత అవార్డుకు సురేష్ దంపతులు ఎంపిక కావడానికి తన సమాచారం ద్వారా ముఖ్య కారకురాలు మాట్లాడుతూ “పాలకొల్లుకు చెందిన మల్లుల సురేష్ ఒక యువ సామాజిక సేవా కార్యకర్త. అలాగే డా॥ జ్ఞానేశ్వరి గత ఎనిమిది ఏళ్లుగా బాధితులకు తన వైద్య సేవలతో పాటు, ఇతర సంఘ కార్యక్రమాల్లో కూడా సురేష్ బృందానికి సహకరిస్తూ, ఈమధ్యనే అతన్ని వివాహమాడారు. ఈ దంపతులు పెద్ద మనసుతో ఇద్దరు అనాధ బాలికలను దత్తత తీసుకొనడం నిజంగా అభినందనీయం. తమకు ప్రత్యక్షంగా ఏ సంబంధంలేని కొంతమంది రైతన్నల జీవనోపాధి, పర్యావరణాలను కాపాడేందుకు తమ ఉజ్వల భవితను పణంగా పెట్టి పోరాడుతున్న ఈ యువ విద్యావంతులు సమకాలీన యువతతో పోల్చి చూసినప్పుడు ఎంతో భిన్నమైనవారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో జనావాసాల మధ్య నిర్మించ తలపెట్టిన గోదావరి మెగా ఆక్వాఫుడ్ పార్కుకు వ్యతిరేకంగా ప్రజా పోరాటానికి నాయకత్వం వహించడం వల్ల సురేష్ పై ఒక్కసారిగా 11 కేసులు నమోదుకావడం గమనార్హం. ముప్పై మూడేళ్ళ ఏళ్ల వయస్సు వచ్చేవరకూ ఎలాంటి నేర చరిత్రలేని ఒక యువకుడు ఈ ఉద్యమంతో అకస్మాత్తుగా సంఘ వ్యతిరేక శక్తిగా చిత్రింపబడ్డాడు. అతని భార్య మరియు సహచరులు, వారు నడిపే వృద్ధాశ్రమ భవనం నుండి వెళ్లగొట్టబడ్డారు. వారికి జీవికను ఇచ్చే వనరులు నాశనం చేయబడ్డాయి. ఎన్నో విధాల బెదిరింపులు వచ్చాయి. రాజకీయ శక్తుల మీద పోరాటం అంటే తిరుగులేని ఆధిపత్యం మీద పోరాటమని తెలిసేసరికి ఆ సేవా బృందం చుట్టూ ఒక బలమైన కంచె అల్లుకుపోయింది. అయినా వారు ఏమాత్రం వెరవక, నిలబడి పోరాడుతున్నారు. ఫలితాలు ఎలా ఉన్నా సమస్యను మీడియాతో సహా, వివిధ రాజకీయ పక్షాల దృష్టికి తేవడంలో సురేష్ ఎనలేని కృషిని వ్యూహాత్మకంగా నిర్వహించారని చెప్పాలి” అంటూ ఆమె ఈ దంపతుల మరియు విశ్వమానవ వేదిక కృషిని అభినందించారు.

సురేష్ దంపతులు భాషా ఛారిటబుల్ ట్రస్టు అవార్డుకు తమను ఎంపిక చేసినందుకు తమ సంతోషాన్ని మరియు కృతజ్ఞతలను తెలియజేశారు. భాషా తల్లిదండ్రులను ఓదార్చుతూ కొడుకు లేడని ఏమాత్రం అధైర్యపడవద్దని ఇక నుండి తాను సొంత కొడుకుగా వారి బాధ్యతలు నెరవేర్చడంలో పూర్తి బాధ్యత వహిస్తానని, అలాగే తమ సంఘం కూడా మీలాంటి వారికి ఎప్పుడూ అండగా నిలబడుతుందని సురేష్ అన్నారు.

**సురేష్ ప్రజా ఉద్యమ వివరాలు :** సురేష్ గోదావరి మెగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్టుకు వ్యతిరేకంగా సాగిస్తున్న పోరాటం గురించి వివరిస్తూ, “అప్పటికే మొగల్తూరులోని ఆనందా అక్వా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్టు తన రసాయనిక వ్యర్థాలను స్థానిక ప్రజల వివిధ అవసరాల తీర్చే గొంతేరు కాలువలోకి నేరుగా వదిలిపెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని పసిగట్టిన విశ్వ మానవ వేదిక, మరికొంత మంది స్థానికులతో కలసి అడ్డుకొంది. దాంతో ఫ్యాక్టరీ తన వ్యర్థాలను, భూమిలోపల నిర్మించిన ట్యాంకుల్లో నిల్వ ఉంచింది. ఇలా లోలోపల మురిగిపోయిన కాలుష్యాల ప్రభావంపై ఇటు కార్మికులకు, అటు యజమాన్యానికి కూడా సరైన అవగాహన లేకపోవడం వల్ల ట్యాంకులు శుభ్రం చేయడానికి దిగిన ఐదుగురు కార్మికుల ప్రాణాలు గాలిలో కలసిపోయాయి.



> **“పాలకొల్లుకు చెందిన మల్లుల సురేష్ ఒక యువ సామాజిక సేవా కార్యకర్త. అలాగే డా॥ జ్ఞానేశ్వరి గత ఎనిమిది ఏళ్లుగా బాధితులకు తన వైద్య సేవలతో పాటు, ఇతర సంఘ కార్యక్రమాల్లో కూడా సురేష్ బృందానికి సహకరిస్తూ, ఈమధ్యనే అతన్ని వివాహమాడారు. ఈ దంపతులు పెద్ద మనసుతో ఇద్దరు అనాధ బాలికలను దత్తత తీసుకొనడం నిజంగా అభినందనీయం.**




> **ఫ్యాక్టరీ తన వ్యర్థాలను, భూమిలోపల నిర్మించిన ట్యాంకుల్లో నిల్వ ఉంచింది. ఇలా లోలోపల మురిగిపోయిన కాలుష్యాల ప్రభావంపై ఇటు కార్మికులకు, అటు యజమాన్యానికి కూడా సరైన అవగాహన లేకపోవడం వల్ల ట్యాంకులు శుభ్రం చేయడానికి దిగిన ఐదుగురు కార్మికుల ప్రాణాలు గాలిలో కలసిపోయాయి. దాంతో ఆందోళన మొదలైంది.**




**35 రోజులు జైల్లో పెట్టారు, అయినా నేనేమీ భయం, బాధ, సిగ్గు చెందలేదు. పైగా ఆ 35 రోజుల్లో 40 మంచి మంచి పుస్తకాలు చదవగలిగాను. ప్రతి రోజూ తోటి ఖైదీలను కూర్చోబెట్టి వాటిలోని ఎన్నో మంచి విషయాలు వారికి వివరించే వాడిని. నిజానికి మనమే కనుక దేశ స్వాతంత్ర్య పోరాట సమయంలో ఉండివుంటే, మనలాంటి యువతంతా దానిలో తప్పక పాల్గొని వుండేది కదా! ఆ లోటు నాకు ఇలా తీరిందేమో అనుకొన్నాను.**

దాంతో ఆందోళన మొదలైంది.

అదేసమయంలో ఇక్కడికి సమీపంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చెబుతున్న గోదావరి మెగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్టు నిర్మాణం జరుగుతుంది. తుందుర్రు, కె. బేతపూడి గ్రామాల మధ్య ఇళ్ళను ఆనుకొని ఈ యూనిట్టు సరిహద్దు గోడ నిర్మాణం జరిగింది. అతి చిన్న ప్రాసెసింగ్ యూనిట్టు అయిన ఆనందాలోనే ఇంత ప్రమాదం జరిగితే, దీనికి పది రెట్లు అధికంగా ఉండే గోదావరి మెగా ప్రాజెక్టు ఇంకా ఎంత ప్రమాదకరం అనే గుబులు స్థానిక ప్రజల్లో రేగింది. పైగా అప్పటికే ఇక్కడున్న చిన్న చిన్న ప్రాసెసింగ్ యూనిట్లు చేపలు, రొయ్యల చెరువులను, పంట పొలాలను మురికి కూపాలుగా మార్చి బ్రతుకులు ఛిద్రం చేసిన అనుభవాలు ఉండనే ఉన్నాయి. దీనివల్ల 2 నుండి 5 వేల వరకు ఉద్యోగాలు వస్తే రావచ్చు. కానీ 20 లక్షల రైతుల బ్రతుకు బుగ్గి పాలవుతుంది. దాంతో ఫ్యాక్టరీని ఎక్కడైనా బీడు భూముల్లోకి తరలించాలని కోరుతూ స్త్రీలు ఆందోళనలను ప్రారంభించారు.

సమస్య తీవ్రతను గుర్తించిన మా వేదిక పోరాటంలో చురుకైన పాత్ర పోషించింది. బందులు, ర్యాలీలు, 144 సెక్షన్ల అమలు, పోలీసు కాపలాలు, ప్రజా వేదింపులతో పరిస్థితి తీవ్రతరం అయ్యింది. ఒక స్త్రీ పైట లాగానని, దళితుని కొట్టానని, లంచంగా డబ్బులు అడిగానని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నానని ఇలా ఏవేవో కారణాలతో నాలుగు నెలల కాలంలోనే నాపై 11 అక్రమ కేసులు బనాయించి నన్ను ఎన్నో వేధింపులకు గురిచేశారు. వీటితో పాటు 35 రోజులు జైల్లో పెట్టారు, అయినా నేనేమీ భయం, బాధ, సిగ్గు చెందలేదు. పైగా ఆ 35 రోజుల్లో 40 మంచి మంచి పుస్తకాలు చదవగలిగాను. ప్రతి రోజూ తోటి ఖైదీలను కూర్చోబెట్టి వాటిలోని ఎన్నో మంచి విషయాలు వారికి వివరించే వాడిని. నిజానికి మనమే కనుక దేశ స్వాతంత్ర్య పోరాట సమయంలో ఉండివుంటే, మనలాంటి యువతంతా దానిలో తప్పక పాల్గొని వుండేది కదా! ఆ లోటు నాకు ఇలా తీరిందేమో అనుకొన్నాను. రైతు సౌభాగ్యం, పర్యావరణ పరిరక్షణ, ప్రజా సంక్షేమం, వారి స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం చేసే నా ఈ పోరాటం న్యాయమైనదని, అవసరమని నేను భావించాను నాస్నేహితులు, సహధర్మచారిణి జ్ఞానేశ్వరి మరెందరో సదా నావెన్నంటి నిలిచారు." వారందరికీ సభాముఖంగా నాధన్యవాదాలు" అంటూ సురేష్ తన ప్రసంగం ముగించారు.



భాషా ఛారిటబుల్ ట్రస్టు సభ్యుని వందన సమర్పణతో మధ్యాహ్నం రెండు గంటలకు సభ ముగిసింది.

**– ఎల్. మల్లిక్**

ఎడిటోరియల్ టీం,'మన్నెంలో'

**జోడు గుర్రాల మీద ఒక్కడే రాజు ? (పావుకోళ్ళు)**




## వెబ్ ల్యాండ్ సమస్యలకు పరిష్కారం?

**పరిచయం :** రాష్ట్ర ప్రభుత్వం ఈమధ్యనే రైతుల వెబ్‌ల్యాండ్ భూమి రికార్డుల స్వచ్ఛీకరణను చేపట్టడంపై **'మన్నెంలో' సంపాదక వర్గ సభ్యులు** మరియు రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కో-కన్వీనర్ అయిన **శ్రీ పి.ఎస్. అజయ్‌కుమార్** గారితో 'ఆంధ్రజ్యోతి' తెలుగుదిన పత్రిక ఒక ముఖాముఖీ సంభాషణ (ఇంటర్వ్యూ)ను నిర్వహించింది. ఆ ఇంటర్వ్యూ సందర్భంగా అజయ్ గారు తెలియజేసిన ముఖ్యాంశాలను 'మన్నెంలో' పాఠకుల కొరకు ముద్రిస్తున్నాము.

**ప్రశ్న : ముఖ్యమంత్రి ఆదేశాలపై జాయింట్ కలెక్టరు వెబ్ లెండ్ భూమి రికార్డుల "స్వచ్ఛీకరణ"ను చేపడతారని అంటున్నారు? దీనికి మీ స్పందన ఏమిటి?**

**జవాబు :** వెబ్ లెండ్ భూమి రికార్డులలో లోపాలు వున్నాయని ముఖ్యమంత్రి గుర్తించడం సంతోషం. కానీ ఇది యేలావుందంటే, 'గొంగడిలో అన్నం తింటూ వెంట్రుకలు ఏరడంలా వుంది'. కనుక సమస్య మూలాలలోకి వెళ్లకుండా పై పూత చర్యలు ఎన్ని చేపట్టినా అవి సమస్యకు పరిష్కారాన్ని ఇవ్వవు.

**ప్రశ్న : మీ ప్రకారం అసలు సమస్య ఏమిటి?**

**జవాబు :** భూమి రికార్డులు అనేవి భూ పరిపాలన మరియు హక్కుల నిర్ధారణకు అత్యంత కీలకమైన పత్రాలు. వాటిని డిజిటల్ రికార్డులుగా మార్చి వాటికి చట్టబద్ధతను కల్పించడం మంచిదే, ఐతే వాటిలో మార్పులు, చేర్పులు చేయడానికి ప్రస్తుతం చేసిన ఏర్పాట్లలోనే అసలు సమస్య వుంది. పలు కోణాలలో పరిశీలన చేయకుండానే ప్రభుత్వం ముందుకు పోయిందని నా అభిప్రాయం.

**ప్రశ్న: అంటే భూమి రికార్డులను డిజిటల్ రికార్డులుగా మార్చకూడదని అంటారా?**

**జవాబు :** భూమి రికార్డులను కంప్యూటర్లలోకి ఎక్కించ వద్దని ఎవరు అనలేదు. ఈ ప్రతిపాదన చాలా కాలంగా వుంది. కోనేరు రంగారావు కమిటీ కూడా ఈ సూచన చేసింది.అయితే సమస్య ఏమిటంటే మండల రెవెన్యూ కార్యాలయం భూమి రికార్డును ఎలక్ట్రానిక్ డేటాగా మార్చిన తరువాత వీటికి చట్టబద్ధత కల్పించే ముందు ఈ సమాచారం అసలు సరిగ్గా వుందా? లేదా? అని ఎవరైనా సరి పోల్చిచూసి, ధృవీకరించారా?లేదు. అటువంటప్పుడు ఒకవేళ రెవెన్యూ కార్యాలయం రికార్డుకు ఎలక్ట్రానిక్ రికార్డుకు తేడా వుంటే దేనిది పైచేయి అవుతుంది? ఇది అసలు ప్రశ్న.

**భూమి రికార్డులు అనేవి భూ పరిపాలన మరియు హక్కుల నిర్ధారణకు అత్యంత కీలకమైన పత్రాలు. వాటిని డిజిటల్ రికార్డులుగా మార్చి వాటికి చట్టబద్ధతను కల్పించడం మంచిదే, ఐతే వాటిలో మార్పులు, చేర్పులు చేయడానికి ప్రస్తుతం చేసిన ఏర్పాట్లలోనే అసలు సమస్య వుంది.**

**ప్రశ్న : రైతుల వద్ద కూడా రికార్డు వుంది కదా! వాటి పరిస్థితి ఏమిటి?**

**జవాబు :** 25 సంవత్సరాల కృషి ఫలితంగా 1989లో వచ్చిన ఆంధ్రప్రదేశ్ భూమి హక్కులు పట్టాదారు పాసుపుస్తకాల నియమాల కారణంగా అటు తెలంగాణ ఇటు ఆంధ్ర రాష్ట్రాలలోని రైతుల చేతికి పట్టాదారు పాసు పుస్తకం, టైటిల్ డీడ్ అనే రెండు పుస్తకాలు వచ్చాయి.

అయితే ఆన్ లైన్ వెబ్ ల్యాండ్‌లో వున్న వివరాలు, రైతు పాసు పుస్తకంలోని వివరాలు వేరు వేరుగా వుంటే ఇప్పుడు దేనిని నమ్మాలి? వెబ్ లెండ్ వివరాలను రిజిస్ట్రేషన్ శాఖ, బ్యాంకులకు అనుసంధానం చేయడంతో రైతుల వద్దవున్న భూమి రికార్డుకు విలువలేకుండా పోయింది. అంటే వీటిని చట్టబద్ధంగా రద్దు చేయకుండానే రద్దు చేసినట్లు అయ్యింది.

ఆన్ లైన్ వెబ్ ల్యాండ్‌లో వున్న వివరాలు, రైతు పాసు పుస్తకంలోని వివరాలు వేరు వేరుగా వుంటే ఇప్పుడు దేనిని నమ్మాలి? వెబ్ లెండ్ వివరాలను రిజిస్ట్రేషన్ శాఖ, బ్యాంకులకు అనుసంధానం చేయడంతో రైతుల వద్దవున్న భూమి రికార్డుకు విలువలేకుండా పోయింది. అంటే వీటిని చట్టబద్ధంగా రద్దు చేయకుండానే రద్దు చేసినట్లు అయ్యింది.

**ప్రశ్న : భూమి రికార్డులలో మార్పు చేయాలంటే దానికి పద్ధతి వుంది కదా?**

**జవాబు :** తన భూమి రికార్డు మారిపోయిందని రైతుకు ఎలా తెలుస్తుంది? అతను రుణం కోసం బ్యాంకుకో, రిజిస్ట్రేషన్ ఆఫీసుకో వెళ్ళినప్పుడు మాత్రమే తెలుస్తుంది.ఎందుకంటే అతని వద్దవున్న పాసు పుస్తకంలో మార్పులు జరగలేదు కదా? అప్పటికిగాని రైతుకు ఏమి జరిగిందో తెలియదు. మండల రెవెన్యూ కార్యాలయంలోని 1-(బి) రిజిస్టరులోని సమాచారమే రైతుల వద్ద వుండే పాస్ పుస్తకాల సమాచారం. అయితే ఈ 1-(బి), నెంబర్ 3 అడంగళ్ళను కంప్యూటర్స్‌లోకి ఎక్కించేటప్పుడే తప్పులు జరిగాయి. ఈ రెండింటినీ సరిపోల్చి అధికారికంగా ధృవీకరించకుండానే వెబ్ లెండ్ రికార్డుకు చట్టబద్ధత కల్పించారు.

**రెండవది :** వెబ్ లేండ్ 1-(బి), నెంబర్ 3 అడంగల్స్‌ను మార్చే లేక సవరించే వెసులుబాటు డిజిటల్ 'కి' ద్వారా తాశీల్దార్లకు వుంది. ఎం.ఆర్.ఒ. కార్యాలయంలోని కంప్యూటరు సహాయకుని వద్ద ఈ డిజిటల్ 'కి' వుంటుంది.వీరు ఔట్‌సోర్సింగ్ (ఒప్పందంపై పనిచేసే తాత్కాలిక) సిబ్బంది అంతేగాక మన తాశీల్దార్లకు కంప్యూటరు పరిజ్ఞానం అంతగా లేదు. దాంతో వీరికి క్షణాలలో రికార్డు మార్చేసే అవకాశం దొరికింది. భూ మాఫియాకి పని సులువయ్యింది. ఆంధ్రప్రదేశ్ భూమి హక్కులు పట్టాదారు పాసుపుస్తకాల నియమాల ప్రకారమే రికార్డులలో ఏ మార్పులైనా చేయాలి. కానీ నేడు వాటిని పట్టించుకునేవారు ఎవరు?

**ప్రశ్న : రైతు వద్దగల పాసుబుక్‌లోని వివరాలు, వెబ్ లేండ్ 1-(బి)లో వున్న వివరాలు వేరుగా, తప్పుగా వుంటే రైతులు ఏం చెయ్యాలి?**

**జవాబు :** ఇక్కడే రెవెన్యూ ఉద్యోగులు రైతును నిలువుదోపిడి చేయడానికి ప్రభుత్వమే వీలు కల్పించింది. వెబ్‌ల్యాండ్‌లో తప్పులు ఉన్నాయని తెలుసుకున్న రైతు ముందు 'ఈ సేవ' కు వెళ్ళి చలానా కట్టాలి. ఇక అక్కడ నుండి వి.ఆర్.ఒ. మొదలుకొని తాశీల్దారుల వరుకూ అందరి చేతులు తడపాలి.ఒక గ్రామంలో ఒక రైతు తన అవసరం కోసం భూమి అమ్మడానికి సిద్ధం అవుతున్నాడని తెలుసుకొని, ఆన్‌లైన్ 1-బిలో రాత్రికి రాత్రి మార్పులు చేసి, దానిని సరిచేసే పేరుతో  దోపిడి చేస్తున్నారు. ఇలా ఇంకా యెన్నో అక్రమాలు!!

వెబ్‌ల్యాండ్‌లో తప్పులు ఉన్నాయని తెలుసుకున్న రైతు ముందు 'ఈ సేవ' కు వెళ్ళి చలానా కట్టాలి. ఇక అక్కడ నుండి వి.ఆర్.ఒ. మొదలుకొని తాశీల్దారుల వరుకూ అందరి చేతులు తడపాలి.ఒక గ్రామంలో ఒక రైతు తన అవసరం కోసం భూమి అమ్మడానికి సిద్ధం అవుతున్నాడని తెలుసుకొని, ఆన్‌లైన్ 1-బిలో రాత్రికి రాత్రి మార్పులు చేసి, దానిని సరిచేసే పేరుతో  దోపిడి చేస్తున్నారు.

**ప్రశ్న : దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చెయ్యవచ్చు కదా?**

**జవాబు :** ఒక కలెక్టరు లేదా జాయింట్ కలెక్టరు ఎంతమంది రెవెన్యూ ఉద్యోగులపై చర్యలు తీసుకోగలరు? కలెక్టరు ఆఫీసులో ఏదైనా ఒక సోమవారం వెళ్ళి కూర్చుంటే మనకు తామర తంపరగా వెబ్‌ల్యాండ్ బాధితులు కల్పిస్తారు. ఒక  తాశీల్దారుపై మీరు ఉదయం కలెక్టరుకు ఫిర్యాదు చేస్తే, సంబంధిత సెక్షన్ సూపరింటెంట్ వెంటనే ఆ తాశీల్దారుకు ఫోన్ చేసి సమాచారం ఇస్తారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న వెబ్‌ల్యాండ్ వ్యవస్థ చివరకు మొత్తం రెవిన్యూ భూ పరిపాలన వ్యవస్థనే నాశనం చేసి తీరుతుంది.



**ప్రసూతి వైరాగ్యం, పురాణ వైరాగ్యం, శ్మశాన వైరాగ్యం ఒక్కటే**

**ప్రశ్న : ఎలక్ట్రానిక్ భూమి రికార్డులకు చట్టబద్ధత వుందా?**

**జవాబు :** భూమి రికార్డు పట్ల ప్రస్తుత పాలకులకున్న తేలికతనానికి ఇది నిదర్శనం. 2014 నుండి 2016 వరకు ఎలాంటి చట్టబద్ధత లేకుండానే వీటిని ముందుకు నెట్టారు. 2016లో ఇందాక నేను చెప్పిన చట్టానికి సవరణ తెచ్చి జి.ఒ. 271 ద్వారా వీటికి చట్టబద్ధత ఇచ్చారు. మన జిల్లాలో నాకు తెలిసి గత 6 సంవత్సరాలుగా జమాబందీ జరగలేదు. అయినా అడంగల్స్‌కు పబ్లిక్ నఖలు 'ఈసేవ' ద్వారా ఇస్తున్నారు. కోర్టులు వాటిని సాక్ష్య పత్రాలుగా స్వీకరిస్తున్నాయి.

భూమి మీదకు వెళ్ళి కొలతలు వేయకుండా, హద్దులు చూడకుండా నోషనల్ సబ్-డివిజన్ నెంబరుతో, ఒక నోషనల్ ఖాతా లేదా పట్టానెంబరుతో మీరు ఎన్ని కొత్త ఖాతాలైనా సృష్టించడానికి వెబ్‌లేండ్ సాఫ్ట్‌వేర్‌లో వీలు కలిపించారు. దానితో ఖాతాలసంఖ్య హనుమంతుని వాలంలా పెరిగిపోవడం మొదలయ్యింది.

**ప్రశ్న : నోషనల్ ఖాతా నెంబరు అంటే ఏమిటి?**

**జవాబు :** నోషనల్ అంటే 'ఊహాత్మక' లేదా 'తాత్కాలిక' అని అనుకోవచ్చు. ఇదొక బ్రహ్మ పదార్థం. భూమి మీదకు వెళ్ళి కొలతలు వేయకుండా, హద్దులు చూడకుండా నోషనల్ సబ్-డివిజన్ నెంబరుతో, ఒక నోషనల్ ఖాతా లేదా పట్టానెంబరుతో మీరు ఎన్ని కొత్త ఖాతాలైనా సృష్టించడానికి వెబ్‌లేండ్ సాఫ్ట్‌వేర్‌లో వీలు కలిపించారు. దానితో ఖాతాలసంఖ్య హనుమంతుని వాలంలా పెరిగిపోవడం మొదలయ్యింది. ప్రభుత్వం భూసేకరణ చేయాలనుకునే చోట ప్రభుత్వ భూములకు ఈ నోషనల్ నెంబరులు ఇచ్చి దొంగ డి-పట్టాలు వెబ్‌ల్యాండ్‌లో సృష్టించడానికి కూడా వీలయింది. అసలు ఈ నోషనల్ ఖాతాకు శాశ్వత ఖాతాకు వున్న తేడా యేమిటో, ఈ నోషనల్ ఖాత శాశ్వత ఖాతగా యెప్పుడు, ఎలా మారుతుందో ప్రభుత్వం ఇప్పటివరకు వివరించలేదు. రావికమతం మండలం, బావనపాడు గ్రామంలో ఆనందపురం మండలానికి చెందినవారు 11 ఎకరాల భూమి కొన్నారు. అమ్మిన వారిది నోషనల్ ఖాతా నెంబరు, కొన్నవారికి మాత్రం వెంటనే శాశ్వత ఖాతా నెంబరు వచ్చేసింది. వెబ్‌ల్యాండ్ 1-(బి)లో ఇలాంటివన్నీ సాధ్యమే. ఇది సివిల్, క్రిమినల్ వివాదాలకు, బ్యాంకులు, ప్రభుత్వ నిధుల దోపిడికి, అవధులు లేని అవినీతికి దారి తీస్తుంది. ప్రభుత్వం ఇప్పటికైనా మేలుకోవడం మంచిది.

**ప్రశ్న :పరిష్కారానికి మీరిచ్చే సూచనలు ఏమిటి?**

**జవాబు:** మేము ఒక ప్రజా వేదిక నిర్వహించాం. ఇందులో ముగ్గురు సీనియరు విశ్రాంతి ఐ.ఎ.ఎస్. అధికారులు సభ్యులుగా పాల్గొన్నారు. వేదిక తరపున ఇరవై పేజీల నివేదికను భూమి శిస్తు కమీషనరు అందజేసాం. దాన్ని వారు చదవరని నేను అనుకోవటం లేదు. అయితే నా ప్రకారం ముందుగా జరిగిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేయాలి.

1. వెబ్‌ల్యాండ్ భూమి రికార్డులకు ఇచ్చిన చట్ట బద్ధతను తొలగించాలి. దాన్ని సమాచారం చూసుకోవడానికి మాత్రమే పరిమితం చేయాలి. రైతువద్ద వున్న పాసుపుస్తకాలకే ప్రాధాన్యత వుండాలి.
2. ఏదైనా ఒక గ్రామపు వెబ్ ల్యాండ్ రికార్డులకు చట్టబద్ధత ఇవ్వాలంటే జాయింట్ కలెక్టరు స్థాయి అధికారిచే వాటిలో తప్పులు లేవని ధృవీకరించమనండి. ఆ ధృవీకరణను జిల్లా గజిట్‌లో తప్పక ప్రచురించాలి. జరిగిన తప్పులకు ప్రభుత్వం బాధ్యత వహించాలి గానీ, రైతులు కాదు.
3. వెబ్ ల్యాండ్స్‌లోచేసే మార్పుల సమాచారం కూడా ప్రజలు చూసేందుకు వీలుగా బహిర్గత పర్చాలి. దానివల్ల తన రికార్డు ఎప్పుడు, ఎవరు, ఎందుకు మార్చారో రైతుకు తెలుస్తుంది.
4. పదమూడు జిల్లాల్లోనూ సమగ్రమైన రీ-సర్వే సెటిల్మెంట్ నిర్వహించాలి. భూమి రికార్డులను తిరిగి కొత్తగా నిర్మించాలి.



**- పరిచయ్ టీం**

ఏదైనా ఒక గ్రామపు వెబ్ ల్యాండ్ రికార్డులకు చట్టబద్ధత ఇవ్వాలంటే జాయింట్ కలెక్టరు స్థాయి అధికారిచే వాటిలో తప్పులు లేవని ధృవీకరించమనండి. ఆ ధృవీకరణను జిల్లా గజిట్‌లో తప్పక ప్రచురించాలి. జరిగిన తప్పులకు ప్రభుత్వం బాధ్యత వహించాలి గానీ, రైతులు కాదు.






# భవన నిర్మాణ కార్మికుల అవగాహన సదస్సు

విశాఖ జిల్లా, అనకాపల్లి మండలం, అచ్చియ్యపేట గ్రామంలోని ఎస్.ఆర్. శంకరన్ శ్రామిక విద్య & శిక్షణా కేంద్రం నందు 22-7-2017 తేదీన మహిళా భవన నిర్మాణ కార్మికులకు ఒక అవగాహనా సదస్సు యువ సామాజిక కార్యకర్త పి. రామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. మాజీ మంత్రి శ్రీ దాడి వీరభద్రరావు సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేశారు. మన్నెంలో పత్రిక సంపాదక వర్గం నుండి శ్రీ ఎల్. మల్లిక్ సదస్సుకు అధ్యక్షత వహించగా, శ్రీ పి.ఎస్. అజయ్‌కుమార్ ముఖ్య వక్తగా పాల్గొన్నారు. అలాగే స్థానిక వైద్యులు ఐ.ఆర్. గంగాధర్, మొండిపాలెం మరియు అచ్చియ్యపేట గ్రామాల నుండి దాదాపుగా 50 మంది మహిళా నిర్మాణ కార్మికులు సదస్సుకు హాజరయ్యారు.

అసంఘటిత రంగానికి చెందిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం క్రింద 'ఆంధ్రప్రదేశ్ నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి' ఏర్పాటు జరిగి నేటికి దశాబ్ద కాలం పైనే గడిచిపోయినప్పటికీ సంబంధిత శాఖల నిర్లక్ష్యం, కార్మికుల అవగాహనా రాహిత్యం కారణంగా నిర్మాణ కార్మికులు ఎవరూ ఈ మండలిలో సభ్యులుగా చేరడంలేదని, తద్వారా తమకు కల్పించబడిన సౌకర్యాలు ఏవీ వారు పొందలేక పోతున్నారని సదస్సు నిర్వాహకురాలు రామ లక్ష్మి అన్నారు. సంవత్సరానికి రూ॥12/- చొప్పున 5 సం॥రాలకు రూ॥ 60/- మరియు రిజిస్ట్రేషన్ ఫీజు రూ॥ 50/- మొత్తం రూ॥ 110/- చెల్లించి, సంక్షేమ మండలిలో సభ్యులుగా చేరిన కార్మికులకు చట్టం క్రింద వివిధ ప్రయోజనాలు కల్పించబడుతున్నాయని, కార్మికుడు/కార్మికురాలి కుమార్తె వివాహానికి ఆర్థిక సహకారం, ఆమె మొదటి మరియు రెండు కాన్పులకు ఒక్కొక్క దానికి 10 వేల చొప్పున ప్రసూతి ప్రయోజనం, పని ప్రదేశాలలో ప్రమాదవశాత్తూ మరణించిన వారికి నష్ట పరిహారం వంటివి దీనిలో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.

తాను ఇంతవరకూ సుందరయ్యపేట పంచాయతిలో సుమారుగా 200 మంది భవన నిర్మాణ కార్మికులను 'ఏ.పి. నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి'లో సభ్యులుగా చేర్చగలిగానని, నేటికి 4,90,000 రూపాయలు వివిధ క్లైమ్స్ క్రింద సభ్యులకు ఇప్పించగలిగానని అన్నారు. క్లైమ్స్ విషయంలో కొంతమంది అధికారుల బాధ్యతారాహిత్యం మరియు సభ్యుల అజాగ్రత్త

**అసంఘటిత రంగానికి చెందిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం క్రింద 'ఆంధ్రప్రదేశ్ నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి' ఏర్పాటు జరిగి నేటికి దశాబ్ద కాలం పైనే గడిచిపోయినప్పటికీ సంబంధిత శాఖల నిర్లక్ష్యం, కార్మికుల అవగాహనా రాహిత్యం కారణంగా నిర్మాణ కార్మికులు ఎవరూ ఈ మండలిలో సభ్యులుగా చేరడంలేదని, తద్వారా తమకు కల్పించబడిన సౌకర్యాలు ఏవీ వారు పొందలేక పోతున్నారు.**

డొంకలో ఇంపైన మెలికల పాము? (దారి)

వల్ల ఎదురవుతున్న సమస్యలను ఈ సందర్భంగా ఆమె మహిళలకు వివరించారు. గుర్తింపు కార్డులను, ముఖ్యంగా రుసుము చెల్లించిన రశీదులను భద్రపరచుకోకపోవడం, పెళ్లి శుభలేఖల్లో పేర్లు మార్చి వేయడం, ప్రసవ, ప్రమాద మరియు ఇతర ధృవీకరణ పత్రాలను సరిగా జత చేయలేక పోవడం మొదలైన సమస్యలు, వాటికి సంబంధించి సభ్యులు తీసుకోవలసిన జాగ్రత్తలను రామలక్ష్మి ఎంతో విపులంగా వివరించారు.

సంక్షేమ మండలిలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా వేరు వేరు పథకాల క్రింద లబ్ధిపొందిన నిర్మాణ కూలీలు మొండిపాలెం నుండి వై. నాగేశ్వరరావు, పి. లక్ష్మి, వై. సత్యవతి, అలాగే అచ్చియ్యపేట నుండి లక్ష్మమ్మ మరియు రమణమమలు తమ అనుభవాలను తోటి మహిళలకు వివరించారు. రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వల్ల తాము ఎంతో ప్రయోజనం పొందగలిగామని అన్నారు. రిజిస్ట్రేషన్ చేయించడం దగ్గర నుండి, క్లైమ్స్ పెట్టించడం, మంజూరు అయ్యేవరకు ఆఫీసుల చుట్టూ తిరగడం మొదలైన అన్ని విషయాల్లోనూ రామలక్ష్మి సహకారం వల్లే ఇది తమకు సాధ్యపడిందని పేర్కొన్నారు. అందుకు ఆమెకు ధన్యవాదాలు తెలుపుతూ, మిగిలిన వారిని కూడా ఇందులో చేరమని, మనకు తెలిసిన వారికి కూడా దీని గురించి తెలియజేస్తే బాగుంటుందని అభిప్రాయ పడ్డారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వినియోగిస్తున్న ఆర్థిక వనరులు ఇటు రాష్ట్ర ప్రభుత్వంకానీ, అటు కేంద్ర ప్రభుత్వంకానీ కేటాయించిన నిధులు ఎంతమాత్రం కావని, ఇవి ఒక రకంగా చెప్పాలంటే నిర్మాణ కార్మికుల కష్టార్జితమని, అది ఎలాగంటే, చట్టం ప్రకారం 10 లక్షల రూపాయలు నిర్మాణ వ్యయం మించి ఎవరు ఏ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టినా, ఆ యజమాని 1 శాతం సెస్ (పన్ను) ను దానిలో పనిచేసే కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వానికి చెల్లించాలి. చట్టం వచ్చిన దగ్గర నుండి నేటి వరకూ ఆ విధంగా ప్రభుత్వం వద్ద ప్రోగుపడిన నిధులనే వీరి సంక్షేమానికి వినియోగించడం జరుగుతుందని ప్రధాన వక్త అజయ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా చట్టం అమలు విషయంలో మొదటి నుంచీ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న అలసత్వం, అధికార్ల నిర్లక్ష్య దోరణి, సుప్రీంకోర్టు ఆదేశాల తరువాత తప్పనిసరై నిర్మాణ కార్మిక సంక్షేమ మండలుల ఏర్పాటును చేపట్టడం, నిధుల నిరుపయోగాన్ని అరికట్టి సద్వినియోగం కొరకు చేపట్టాల్సిన చర్యలు వంటి వివిధ అంశాలను ఆయన ప్రస్తావించారు.

అలాగే చట్టానికి ఈ మధ్య కాలంలో సంభవించిన మరో ప్రమాదాన్ని కూడా అజయ్ ముఖ్య అతిథి దృష్టికి తీసుకువచ్చారు. అది ఏమిటంటే, ఉపాధి హామీ పథకం కార్మికులను సహితం ఈ పథకం క్రిందికి తీసుకొనివస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సరిక్రొత్త నిర్ణయం. దీని ద్వారా ఈ సంక్షేమ కార్యక్రమాలను ఎక్కువ మంది అసంఘటిత కార్మికులకు విస్తరింపచేయడం ఆహ్వానింపదగ్గ పరిణామమే అయినప్పటికీ, దీనిలో సాంకేతికపరమైన లోపాలు కొన్ని ఉన్నాయి. ఇవి అంతిమంగా నిర్మాణ కార్మికులపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. ఉదాహరణకు చట్ట నిర్వచనం ప్రకారం సంవత్సరంలో 90 రోజులకు తక్కువ కాకుండా పనిచేసిన నిర్మాణ కార్మికులను సభ్యులుగా చేర్చుకోవాలి. కానీ ఉపాధి హామీ పథకం క్రింద కుటుంబానికి 100 రోజులు పని అంటే, ఒక్కొక్క కుటుంబంలో కనీసం ఇద్దరు పనిచేసే వ్యక్తులు ఉన్నారనుకుంటే, వారికి పూర్తి పని దినాలు కల్పించబడ్డాయి అనుకొన్నా కూడా వారి సగటు పని దినాలు 50 కి మించి ఉండవు. అదే ముగ్గురు ఉంటే, 30 కంటే తక్కువే ఉంటాయి.



చట్టం ప్రకారం
10 లక్షల రూపాయలు
నిర్మాణ వ్యయం మించి ఎవరు
ఏ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టినా,
ఆ యజమాని 1 శాతం సెస్
(పన్ను) ను దానిలో పనిచేసే
కార్మికుల సంక్షేమం కోసం
ప్రభుత్వానికి చెల్లించాలి. చట్టం
వచ్చిన దగ్గర నుండి నేటి వరకూ
ఆ విధంగా ప్రభుత్వం వద్ద
ప్రోగుపడిన నిధులనే వీరి
సంక్షేమానికి వినియోగించడం
జరుగుతుందని ప్రధాన వక్త
అజయ్‌కుమార్ అన్నారు.

ఉపాధి హామీ పథకం
కార్మికులను సహితం
ఈ పథకం క్రిందికి
తీసుకొనివస్తూ రాష్ట్ర ప్రభుత్వం
తీసుకున్న సరిక్రొత్త నిర్ణయం.
దీని ద్వారా ఈ సంక్షేమ
కార్యక్రమాలను ఎక్కువ మంది
అసంఘటిత కార్మికులకు
విస్తరింపచేయడం
ఆహ్వానింపదగ్గ పరిణామమే
అయినప్పటికీ, దీనిలో
సాంకేతికపరమైన
లోపాలు కొన్ని ఉన్నాయి.

ఒకవేళ పని దినాలను ప్రక్కన పెట్టినా కూడా నిధుల దృష్ట్యా మరొక ముఖ్య సమస్య ఎదురవుతుంది. చట్ట ప్రకారం 10 లక్షల వ్యయానికి మించిన ప్రతి నిర్మాణ పనికి 1 శాతం పన్నును విధిగా ప్రభుత్వానికి ఆ శాఖ చెల్లించాలి. కానీ ఉపాధి హామీ పనుల్లో సంబంధిత శాఖ ఆ విధమైన సెస్ చెల్లింపులు విధిగా జరిపేటట్లు తగు చర్యలు ఏమీ తీసుకోకుండా, కేవలం ఒక సంతకమే కదా అని ఉపాధి కార్మికులందరినీ నిర్మాణ కార్మికులుగా మార్చేయడమంటే అదేదో రాజకీయ లబ్ది కొరకు చేసినదే తప్పా, కార్మికుల నిజమైన ప్రయోజనానికి కదా అనిపిస్తుంది. మరి వీరందరికి నిధుల మాటేమిటి? నిర్మాణ కార్మికుల నిధులతోనే వీరికి కూడా సంక్షేమాన్ని చేకూర్చడం అంటే 'అత్త సొమ్ము అల్లుడు దానధర్మం అన్నట్లుగా' ఉంటుందని, అజయ్ విమర్శించారు.

ఉపాధి హామీ పనుల్లో
సంబంధిత శాఖ ఆ విధమైన
సెస్ చెల్లింపులు విధిగా
జరిపేటట్లు తగు చర్యలు
ఏమీ తీసుకోకుండా, కేవలం
ఒక సంతకమే కదా అని
ఉపాధి కార్మికులందరినీ
నిర్మాణ కార్మికులుగా
మార్చేయడమంటే అదేదో
రాజకీయ లబ్ది కొరకు చేసినదే
తప్పా, కార్మికుల నిజమైన
ప్రయోజనానికి కదా అనిపిస్తుంది.
మరి వీరందరికి
నిధుల మాటేమిటి?

అసంఘటిత రంగంలో కార్మికుల సంక్షేమం విషయంలో దేశంలో కావలసినంతగా అభివృద్ధి జరగలేదనే చెప్పాలి. అయితే ఇందుకు సంబంధించినంతవరకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం ఒక శుభ పరిణామం, కానీ దీనిని గురించి ప్రజల్లో అవగాహన, ప్రచారాలు చాలా తక్కువగా ఉన్నాయి. నిజానికి ఈ బాధ్యతను సంబంధిత శాఖ చేపట్టాల్సివుంది. అది ఎక్కడా జరగడం లేదు. అదే సమయంలో ఒక సాధారణ యువతి (రామలక్ష్మి) యూనివర్సిటీ చదువు చదివి, మంచి ఉద్యోగం పొందే అవకాశం ఉన్నా, కాదనుకొని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పనిచేస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని, ముందుకు వచ్చి ముఖ్య అతిథి మాజీ మంత్రి దాడి వీరభద్రరావు గారు ఆమెను అభినందించారు.

ఈ విషయంలో నిర్మాణ కార్మికులంతా రామలక్ష్మి సహాయసహకారాలను చక్కగా అందిపుచ్చుకొని, లబ్దిపొందవలసిందిగా, అలాగే సభ్యులుగా తాము నిర్వర్తించవలసిన బాధ్యతలను కూడా కచ్చితంగా పాటించాలని ఆయన కోరారు. నిజానికి ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ పార్టీలు చేపట్టాల్సిన ఈ బాధ్యతలను వీరు కేవలం ఒక సేవా ధృక్పదంతో తమ భుజాన వేసుకొని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పని చేస్తున్నారన్న అంశాన్ని ప్రజలు తప్పక గుర్తించాలని అన్నారు. అలాగే చట్టం అమలు విషయానికి సంబంధించి అజయ్ గారు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రయత్నాల విషయంలో తన వంతు కృషి చేస్తానని మాజీ మంత్రి సభా ముఖంగా హామీ ఇచ్చారు. మధ్యాహ్నం 2 గంటలకు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.






**ఎం. రామలక్ష్మి,** M.S.W.
కార్యదర్శి, ప్రజాచేతన
మొబైల్ : 8886446982


**పాండవుల వారి సంపాదన దుర్యోధనుల వారి పిండాకూళ్ళకు సరి**




## పరిచయ్ కార్యక్రమాలు

లయ సంస్థలోని యువత మరియు మహిళా సాధికారత విభాగమైన, పరిచయ్' గత మూడు నెలల్లో చేపట్టిన ముఖ్య కార్యక్రమాల సమాచారం. ఈ విభాగం మూడు ప్రధాన ఆదివాసీ ప్రాంతాలలో (తూర్పు గోదావరి, విశాఖ / పాడేరు మరియు శ్రీకాకుళం & విజయనగరం జిల్లాలు) కార్యక్రమాలను చేపడుతుంది.

**తూర్పుగోదావరి జిల్లా:**

**సంప్రదాయ చిరు ధాన్యాల విత్తన పంపిణీ కార్యక్రమం :** లయ సంస్థ తన " మండల దశాబ్ది ప్రణాళిక" (డికేడల్ ప్లాన్)లో భాగంగా ఎంపిక చేసిన మూడు గ్రామ పంచాయితీలలో (సోమన్నపాలెం, దాకోడు, ధాన్యంపాలెం) ఆదివాసీ రైతులకు సంప్రదాయ విత్తనాలైన చోళ్ళు, గంటెలు, జొన్నలు, కొర్రలు సామలు, మొ॥వి రకానికి 40 కేజీల చొప్పున 90 మందికి ఆదివాసీ జూలై నెలలో పంపిణీ చేసింది. అంతరించిపోతున్న ఆదివాసీ సంప్రదాయ విత్తన రకాలను కాపాడాలి మరియు పునరుద్దరించాలనే ప్రధాన ఉద్దేశ్యంతో సంస్థ ఈ కార్యక్రమం ప్రారంభించింది. ముందు సంవత్సరం ఒక రైతుకు విత్తనం సరఫరా చేసి, పంట వచ్చిన తరువాత అతని వద్ద నుండి రెట్టింపు అంటే కే.జి. కి అదనంగా మరో కే.జి. చొప్పున రెండు కే.జీ.లు వసూలు చేసి, వాటిని విత్తన బ్యాంకులలో భద్రపరచాలని, తదుపరి సంవత్సరం వాటిని మరింతమంది రైతులకు, గ్రామాలకు అందించాలని, తద్వారా అంతరించిపోతున్న విత్తన పరిరక్షణ, అభివృద్ధిని సాధించాలని సంస్థ భావించింది. అయితే ఈ విషయాన్ని ముందుగా ఆయా గ్రామాల్లోని రైతులకు తెలియజెప్పి సంప్రదాయ విత్తనాల విలువను, ఆవశ్యకతను వీటిని భద్రపరచుకోవలసిన అవసరాన్ని వివరించి వారి అంగీకారంతోనే ఈ దీన్ని ప్రారంభించడమైంది.

**ఎన్.టి.ఎఫ్.పి. మొక్కలు మరియు కూరగాయ విత్తనాల పంపిణీ:** డికేడల్ ప్లాన్‌లో భాగంగానే పైన పేర్కొనబడిన మూడు గ్రామ పంచాయతీలలో పర్యావరణ పరిరక్షణ మరియు కమ్యూనిటీ ఫారెస్ట్ డెవలప్మెంట్ల లక్ష్యంగా గత ఆగస్టు నెలలో మొక్కల పంపిణీ మరియు పౌష్టికాహార భద్రతకు కూరగాయ విత్తనాల పంపిణీ జరిగాయి. గ్రామాల్లో ఖాళీగావున్న ఉమ్మడి భూముల్లోనూ, సొంత భూముల్లోనూ, రహదారులకు ఇరువైపులా పచ్చదనాన్ని పెంపొందించడానికి ఒక్కొక్క పంచాయితీకి 1000 చొప్పున మొక్కల పంపిణీ జరిగింది. వీటిలో ఎక్కువ మొక్కలు స్థానిక ప్రజలకు అవసరమయ్యే వివిధ రకాల కలపేతర అటవీ ఉత్పత్తులనిచ్చే మొక్కలే ఉన్నాయి. (పనస, కరక, గానుగ, ఉసిరి, జాఫ్రా, సీతాఫలం, చింత వంటి మొక్కలు). 130 మంది స్థానిక మహిళా రైతులకు ఆకు కూరలు మరియు కూరగాయ విత్తనాల పంపిణీని చేపట్టడమైంది.

**బోర్-వెల్ మరామత్తులపై ఆదివాసీ యువతకు శిక్షణ:** తూర్పు గోదావరి జిల్లా, అడ్డతీగల గ్రామంలోని లయ సంస్థ వనమూలికా వైద్య కేంద్రమైన 'వనంతరం' నందు పరిచయ్ విభాగం ఆదివాసీ యువతకు బోర్-వెల్ మరమత్తుల (మెకానిజం)పై ఒక వారం రోజుల పాటు (28-7-2017 నుండి 04-8-2017 వరకు) శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ధాన్యంపాలెం, దాకోడు మరియు సోమన్నపాలెంపంచాయితీలకు చెందిన 9 మంది ఆదివాసీ యువత శిక్షణలో పాల్గొన్నారు. సంస్థ క్షేత్ర స్థాయిలో ఆదివాసీ యువతకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసి, తద్వారా వారి స్వయం ఉపాధి కల్పనకు తోడ్పడాలనే ఉద్దేశ్యంతో వివిధ శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుంది. ప్రస్తుత కార్యక్రమం ద్వారా స్వయం ఉపాధితో పాటు గ్రామాల్లోని మంచినీటి సమస్యను పరిష్కరించడం కూడా సంస్థ మరో లక్ష్యం. అడ్డతీగల మండలం మొత్తం 22 పంచాయతీలలో, మూడు పంచాయితీల నుండి ఒక్కొక్క దాని నుండి

ముగ్గురు చొప్పున 9 మందిని ఎంపిక చేయడమైంది.

ఈ రంగంలో అనుభవశాలి (డి. భీమవరం) నెమలిపురి సత్యన్నారాయణ గారు ఈ 8 రోజుల శిక్షణా కార్యక్రమానికి ట్రైనర్‌గా బాధ్యత వహించారు. ఆయన శిక్షణలో భాగంగా బోర్‌వెల్ నిర్మాణం, దాని అమరిక, ప్రధాన భాగాలు, పనిచేసే విధానం, తరచూ ఎదురయ్యే సమస్యలు రిపేర్లు, రిపేరు సాధనసామగ్రి మొదలైన అంశాలను ఎంతో వివరంగా అభ్యర్థులకు వివరించడంతో పాటు, మోటారును విప్పడం, బిగించడం, రిపేరును గుర్తించి సరిచేయడం మొదలైనవన్నీ విద్యార్థులచే స్వయంగా చేయించారు. అభ్యర్థులంతా తాము స్వయంగా బోరుబావి మరామత్తులు చేయగలమనే విశ్వాసాన్ని పొందగలిగారు. శిక్షణ అనంతరం పంచాయతీకి ఒకటి చొప్పున మూడు టూల్ కిట్స్ (రిపేరు సామాగ్రి)ను, అలాగే శిక్షణ పూర్తి చేసిన ప్రతిఒక్క అభ్యర్థికి సర్టిఫికెట్టును సంస్థ అందించింది. శిక్షణా కార్యక్రమ ముగింపు సభలో పాల్గొన్న వనములికా వైద్య విభాగ అధిపతి మరియు వనంతరం నిర్వాహకులు జి. బుల్లియ్య గారు “మన ఆదివాసీ ప్రాంతాల్లో చాలా చోట్ల బోరుబావులు చిన్న చిన్న రిపేరుల కారణంగా పనిచేయకుండా వృదాగా పడి ఉన్నాయి. వాటిని బాగు చేసే మెకానిక్స్ కొరత చాలా ఎక్కువగా ఉంది. అదే సమయంలో గ్రామాల్లోని ఆదివాసీ యువత ఏవిధమైన ఉపాధి అవకాశాలు లేక పనులు వెతుక్కుంటూ వేరే ప్రాంతాలకు వలస పోతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ శిక్షణను కల్పించడం ద్వారా కొంతమంది యువతకైనా మంచి ఉపాధి లభిస్తుందని భావించి, సంస్థ దీన్ని ఏర్పాటు చేసింది. దీని ద్వారా గ్రామాల్లో మంచి నీటి సమస్య కూడా కొంత వరకు తీరుతుంది” అన్నారు.

**ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు :** ఆగష్టు 9వ తేది ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయ సంస్థలోని యువత మరియు మహిళా సాధికారిత విభాగం రెండు పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది అవి. వై. రామవరం మండలం దాలిపాడు గ్రామం, బాలికల ఆశ్రమ పాఠశాల మరియు బాలుర ఆశ్రమ పాఠశాల, దాలిపాడు గ్రామం, వై. రామవరం మండలం. కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులతోపాటు, వారి తల్లిదండ్రులు, గ్రామ పంచాయితీ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు మరియు పూర్వ విద్యార్థులు సహితం హాజరయ్యారు. రెండు పాఠశాలల్లో కలిపి సుమారుగా 400 మంది సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, ఆటలు, నృత్యాలు ప్రదర్శించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు సంస్థ బహుమతుల ప్రధానం చేసింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు పెద్దలు వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేసారు. విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్క ఆదివాసీ తన పుట్టుక, జీవన విధానం, పూర్వీకుల జీవన విధానం, ప్రత్యేక ఆచార, వ్యవహారాలు, సంప్రదాయాలు, కట్టుబాట్లు, తమ ఆటపాటలు, నైతిక విలువలు మొదలైనవి తెలుసుకునే ప్రయత్నం చేయాలి. తమ సంస్కృతి సంప్రదాయాలు అంతరించి పోకుండా కాపాడుకోగలగడం ద్వారా తమ విలువైన వారసత్వ సంపదను బయటి ప్రపంచానికి, రాబోయే తరాల వారికి అందించగలిగే వీలు కలుగుతుంది. మారుతున్న పరిస్థితులలో ప్రతి ఒక్క ఆదివాసీ తమ హక్కులు, చట్టాలు తెలుసుకొని, వాటి అమలుకు కృషి చేయాలి. బాలబాలికలిద్దరూ తమకు గల అవకాశాలను అందిపుచ్చుకొని, అభివృద్ధిని సాధించాలని వక్తలు అభిప్రాయపడ్డారు.

**ఆదివాసీ యువత నాయకత్వము మరియు పంచాయితీ రాజ్ (పెసా) అమలుపై సదస్సు :** 2017 సెప్టెంబరు 13 మరియు 14వ తేదిలలో 18 మంది ఆదివాసీ యువతతో నాయకత్వ లక్షణాలు మరియు ఆదివాసీ ప్రాంతాలలో పంచాయితీ రాజ్ చట్టం (పెసా) అమలు అనే అంశంపై అడ్డతీగలలోని ‘వనంతరం’లో ఒక సమావేశం జరిగింది. లయ సంస్థ తూర్పుగోదావరి ఏరియా కో-ఆర్డినేటర్ జి. బుల్లియ్యగారు ముఖ్య అతిథిగా విచ్చేసారు. “ఆదివాసీ ప్రాంతాల్లో నేడు ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఉదాహరణకు ఆరోగ్యం, విద్య, పోషకాహారం, మూలికా వైద్యంతోపాటు ఇతర వైద్య సౌకర్యాల అందుబాటు, మంచినీటి సదుపాయాలు, మౌలిక వసతులు ఇలా అన్ని రంగాల్లోనూ ఎన్నో సమస్యలు ఉన్నాయి. మరోప్రక్క ఆదివాసీల స్వయం పాలనకు ఎంతో అవకాశం కల్పించే పెసా చట్టం అమలులో వుంది. అయితే మన ప్రాంతాలలో సరైన నాయకత్వం లేకపోవడం వల్ల ఎంతో సులభంగా పరిష్కరించుకోగలిగిన సమస్యలు అనేకం రోజురోజుకూ పేరుకుపోతున్నాయని” ఆయన అన్నారు. అలాగే ‘పెసా’ చట్టం ఆవశ్యకత ప్రాముఖ్యత, అవకాశాలు, అనుకూలతలు, గ్రామసభ అధికారాలు, చట్ట అమలులో లోపాలు వంటి వివిధ అంశాలను ఈ సందర్భంగా యువతకు వివరించారు.

కార్యక్రమ నిర్వాహకులు, పరిచయ్ ఫీల్డ్ కో-ఆర్డినేటర్ ఇ. గౌరీశంకర్, పెసాచట్టం, గ్రామసభ రూపంలో ఆదివాసీల స్వయం పాలనకు ఎంతో అవకాశం కల్పిస్తుంది. గ్రామంలోని ఓటర్లంతా కలసి గ్రామసభను ఏర్పాటు చేసుకొని, తీర్మానాలను రూపొందించుకొని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను తమకు తాముగా చెపట్టుకోవచ్చన్నారు. గ్రామసభ ఏర్పాటు, అధికారాలు, నిధులు, అధ్యక్ష, సెక్రటరీల ఎన్నిక, తీర్మానాలు, కోరమ్ వంటి పలు అంశాలను ఆయన యువతకు వివరించారు.

**ఇ. గౌరీశంకర్,** ఫీల్డ్ కో-ఆర్డినేటర్, పరిచయ్, అడ్డతీగల

**దబదబ వర్షం కురిసె, తమ్మనాయుడు చెరువు నిండె, తాగబోతే నీరు లేదు (ఉప్మా)**

**విశాఖ జిల్లా (పాడేరు ప్రాంతం)**

**గ్రామ సమస్యల పరిష్కారంలో ప్రజల విజయం :** విశాఖపట్నం జిల్లా, హుకుంపేట మండలం, సుకూరు పంచాయితీ 'మేఖ' గ్రామంలో కొండదొర తెగకు చెందిన 53 కుటుంబాలు 2006 నుండి రేషన్ డిపోకు సంబంధించిన వివిధ సమస్యలతో బాధపడుతున్నారు. ఉదాహరణకు రేషన్ కార్డులో పేరు ఉన్నా, ఆన్‌లైన్‌లో అది చూపించకపోవడం, కుటుంబ సభ్యులు ఎంతమంది ఉన్నా 5 కేజీలు బియ్యమే రావడం, క్రొత్త కార్డులు మంజూరు కాకపోవడం, వేలిముద్రలు పడక సరుకులు తిరిగి వెళ్ళిపోవడం, డిపో సరిగా పని చేయకపోవడం వంటి సమస్యలతో పాటు ఉపాధి హామి పనుల అమలు, బడి పిల్లల ఉపకార వేతనాల మంజూరు, ఫింఛన్ల పంపిణీ వంటి ప్రభుత్వ పథకాల వైఫల్యం, అపరిష్కృతంగా పడివున్న ఆర్.ఓ.ఎఫ్.ఆర్. క్లైమ్స్ మొదలగునవి అనేకం ఉన్నాయి. ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా అధికార్ల స్పందన కరువైంది. చివరకు పరిచయ్ కార్యకర్తల సహకారంతో ప్రజల మీడియాను ఆశ్రయించారు. దాంతో స్థానిక సమస్యలపై టి.వి.లో 10 నిమిషాలపాటు ఒక వార్తా కథనం పత్రికల్లో సమాచారం ప్రచురించబడింది. అయినా మండల స్థాయి అధికార్లుల్లో సరైన స్పందన రాకపోవడంతో కార్యకర్తలు ఎం.ఆర్.ఒ., పి.ఒ., సబ్-కలెక్టరు, కలెక్టర్ సంబంధిత అధికారులందరికీ మెమోరాండమ్స్, దానితోపాటు ఆహార భద్రతకు సంబంధించి సుప్రీంకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను జతచేసి సమర్పించారు. అలాగే ఆదివాసీ సంఘాల సమాఖ్య మరియు ఆదివాసీ మహిళా సి.బి.ఒ.ల సంఘీభావంతో మండల, జిల్లా స్థాయిల్లో ధర్నాలు, ర్యాలీలు, విజ్ఞాపనలను చేపట్టారు. ఈ విధంగా సమస్యలపై ఒక పెద్ద ప్రచారం వల్ల అధికార్లపై ఒత్తిడి పెరగడం, ఉన్నతాధికార్లు విచారణలు చేపట్టడం వల్ల చివరకు అధికార్లు దిగిరాక తప్పలేదు. ఫలితంగా ప్రస్తుతం ఎక్కువ మందికి రేషన్ సక్రమంగా అందుతుంది. మిగిలిన పథకాల అమలులో చాలా వరకూ ప్రగతి కనిపిస్తుంది. ప్రజలు కూడా తమ కష్టానికి ఫలితం దక్కినందుకు సంతోషిస్తున్నారు.

**గ్రామస్థాయి సంఘాల (విలేజ్ లెవెల్ కమిటీస్) పునరుద్ధరణ :** క్షేత్రస్థాయిలో సమస్యల సత్వర పరిష్కారం, స్థానిక భాగస్వామ్యం ముఖ్యంగా స్త్రీల సమర్ధవంతమైన నాయకత్వ అభివృద్ధికి లయసంస్థ గతంలో ఆదివాసీ మహిళా కార్యకర్తలతో ఆయా ప్రాంతాలలో గ్రామస్థాయి సంఘాలను (వి.ఎల్.సి.లు) ఏర్పాటుచేసింది. వీరిలో ఎక్కువ మంది యువత మరియు మహిళా సాధికారత విభాగమైన పరిచయ్ కార్యక్రమం ద్వారా ఎదిగిన ఆదివాసీ యువతులు కావడం విశేషం. వీరు ప్రతీ నెలా క్రమం తప్పక సమావేశం జరుపుతూ, గ్రామంలోని వివిధ సమస్యలను, అవసరాలను శిక్షణా, సమాచారాలు, నైపుణ్యాలను అందించడంలో లయ సంస్థ తన పాత్ర పోషిస్తూ ఉంటుంది. అయితే క్రమేపీ వీటి పనితీరు, చైతన్యం విషయంలో కొంత స్తబ్దతను యూనిట్ గుర్తించింది. పాత కార్యకర్తలు చాలామంది తప్పుకోవడం, క్రొత్త వారు ఈ ఖాళీని భర్తీ చేయకపోవడం కూడా ఇందుకు కొంత కారణమని గ్రహించబడింది. కాబట్టి, ఉత్సాహవంతులైన ఆదివాసీ యువతులను గుర్తించి, ఖాళీలను భర్తీ చేయడం, సంఘాల పునర్నిర్మాణం ద్వారా పాత సంఘాల పునరుద్ధరణ జరిగింది. గతంలో ఒక కమిటీలో 5 గురు యువతులు మాత్రమే ఉండేవారు. దాన్ని ప్రస్తుతం 15కు పెంచడం, క్రొత్తగా కార్యాచరణ ప్రణాళికల తయారీకి ప్రయత్నం, నూతన ఉత్తేజం, అవగాహనాల అభివృద్ధికి అవసరాలను గుర్తించడం వంటి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఫలితంగా ఇకమీదట వి.ఎల్.సి.ల పని తీరులో కొంత మార్పు కనిపిస్తుందని ఆశించవచ్చు.

**ఎన్. శ్రీనివాస్,** ఫీల్డ్ కో-ఆర్డినేటర్, పరిచయ్, పాడేరు

**శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లాలు**

**ప్రపంచ ఆదివాసీ దినోత్సవం :** శ్రీకాకుళం జిల్లా, సీతంపేట మండలం మానాపురం మరియు కొత్తూరు మండలం పెదరాజపురం గ్రామాల్లోనూ, అలాగే విజయనగరం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం మల్లుగూడ గ్రామంలోనూ లయ సంస్థ, పరిచయ్ విభాగం ఆధ్వర్యంలో ఆగష్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు నిర్వహించబడ్డాయి.

**మానాపురం గ్రామం :** ఉదయం జెండా వందనంతో ఇక్కడ కార్యక్రమం ప్రారంభమైంది. స్థానిక ఎం.పి.టి.సి. శ్రీమతి బిడ్డిక లక్ష్మి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో స్థానిక ఆదివాసీ యువత, మహిళా సంఘాల సభ్యులు మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పరిచయ్ శిక్షణ పొందిన పూర్వ అభ్యర్థి శ్రీ బిడ్డిక దుర్గారావు మాట్లాడుతూ, ఆదివాసీ దినోత్సవం అనేది మన ఆదివాసీల గుర్తింపును పెంపొందించుకోవడానికి, మన హక్కులు, చట్టాల అమలును సాధించుకోడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఎం.పి.టి.సి. సభ్యురాలు శ్రీమతి బి. లక్ష్మి, ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వం సహితం గుర్తించి, ప్రోత్సహిస్తుందని, ఇది ప్రపంచంలోని ఆదివాసీలందరికీ ఒక పడుగ రోజని, దీన్ని మనమంతా కలసి ఆనందంగా జరుపుకోవాలన్నారు.

గిరిజన సేవా సంఘం అధ్యక్షులు మరియు ఎ.పి. ఆదివాసీ సంఘాల సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీ ఆరిక కృష్ణారావు ఆదివాసీ దినోత్సవం మన ఆదివాసీల ఐక్యత, జీవనం మరియు సంస్కృతి, సాంప్రదాయాలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. నేడు మనకున్న భాష, వ్యవసాయ విధానం, కళలు వంటివి పూర్తిగా అంతరించిపోయే స్థితిలో ఉన్నాయి. మన గుర్తింపు ప్రశ్నార్థకంగా మారిపోబోతుంది. మన హక్కులు, చట్టాలు అమలుకు నోచుకోవడం లేదు. ఈ విషయాలను ప్రతిఒక్కరూ ముఖ్యంగా యువత అర్థం

**(తరువాయి భాగం 16వ పేజిలో...)**

# పర్యావరణ పరిరక్షణలో పిల్లలు




"చాలా కాలం పత్రికల్లో సబ్ ఎడిటర్‌గా, కార్టూనిస్ట్‌గా పనిచేశాక మరికొంత కాలం యానిమేషన్ (కార్టూన్ చిత్రాల నిర్మాణం) లో పనిచేస్తున్నప్పుడు ఒక రోజు ఒక మిత్రుడి దయవల్ల 'గడ్డిపరకతో విప్లవం' (మునసోబు ఫుకుఓకా – జపనీస్ రైతు) పుస్తకం చదివాను. ఆ హైదరాబాద్ మహానగరంలో నిత్యం ట్రాఫిక్ జామ్‌లో, కాలుష్యంతో, ఆఫీసుకు వస్తే ఎయిర్ కండిషన్ రూమ్‌లో ఆరేళ్ళుగా పనిచేస్తోన్న ఉద్యోగ జీవితం మీద ప్రకృతికి విరుద్ధంగా చేస్తోన్న ప్రయాణం మీద ప్రశ్నలు మొదలయ్యాయి. స్వేచ్ఛగా జీవించాలి. స్వతంత్రంగా బ్రతకాలి అనే ఆలోచనలు మొదలయ్యాయి. స్వస్థలం విశాఖపట్నం చేరి నా వృత్తిని ఫ్రీలాన్సర్‌గా కొనసాగిస్తూ 2006లో ధరణి అనే స్వచ్ఛంధ సంస్థను ప్రారంభించాను. మొదట్లో మిత్రుల సహకారంతో పాఠశాలల విద్యార్థులకు పర్యావరణ అంశాలపై పోటీలు నిర్వహించేవారం. 2009 నుంచి 'నేషనల్ గ్రీన్ కోర్' అనే సంస్థ ద్వారా పాఠశాలల్లో ఎనిమిది, ఆపై చదివే పిల్లలతో పనిచేయడం ప్రారంభించాము. ఎంపిక చేసిన యాభై పాఠశాలల్లో విద్యార్థులతో నేల కమిటీ, నీటికమిటి, జీవవైవిధ్య కమిటి తదితర ఒక ఐదు కమిటీలను ఏర్పాటుచేసి ఈ పిల్లలు ప్రతిరోజూ పాఠశాలను పర్యావరణ స్నేహపూర్వకంగా మలిచేలా పిల్లలను తయారుచేయడం మా పని. ఇందులో టీచర్, హెడ్మాస్టర్ సహకారం పిల్లలకు ఇవ్వమని చెప్పడం. ఇలా ఎంపిక చేసిన 50 పాఠశాలల్లో కార్యక్రమాలు ప్రారంభించాము. అలా అన్ని రకాల పర్యావరణ దినోత్సవాలు, ఓజోన్ డే, ఇంధన పొదుపు పక్షోత్సవాలు, నీటి దినోత్సవం వంటివి పాఠశాలల్లో చేసే వారం. ఇంకా పిల్లలతో పర్యావరణ అసెంబ్లీ, ర్యాలీలు, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పర్యావరణ సమావేశాలలో పాల్గొనడం వంటివి చేసేవారం. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలితో కలిసి 'మట్టి వినాయకుల ప్రతిమల తయారీ' పర్యావరణ హిత దీపావళి' వంటి కార్యక్రమాలు చేసేవారం. బాలలకు ఏదైనా ఒక అంశం నేర్పిస్తే బలంగా వారి మనసులో నాటుకుంటే జీవితాంతం దానిని ఆచరిస్తారనేది ఒక నమ్మకం. పర్యావరణ విద్య, నేచర్ కేంప్స్ (పిల్లలు ప్రకృతితో దగ్గరగా గడపడం) వంటి కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషిచేస్తారనేది అప్పటి నేషనల్ గ్రీన్‌కోర్ డైరెక్టర్ డబ్ల్యు జి. ప్రసన్న కుమార్ గారి ఆలోచన.

ఈ మధ్యకాలంలో తీసుకుంటే పాఠశాలల్లో పర్యావరణ కార్యక్రమాలు రెట్టింపుకంటే ఎక్కువయ్యాయి. అయితే పిల్లలకు రోజువారీ జీవితంలో పర్యావరణ పరిరక్షణ అనేది ఎలా చేయాలో నేర్పగలుగుతున్నామా అనేది ఒక ప్రశ్న... సోషల్ ఆడిట్‌లా మనం చేస్తోన్న కార్యక్రమాలను పునర్నిర్వచించుకుని అవి ఎంతవరకు పిల్లల మనసులకు చేరుతున్నాయన్నది గమనించుకోవాలి. లేకపోతే కార్యక్రమాలు మిగులుతాయి కానీ ఎవరి మనసులలోకి ఏమీ ఎక్కదు. ఇప్పుడు ప్రభుత్వాలే ఈవెంట్‌లు చేస్తున్నాయి. ఒక పెద్ద ఈవెంట్ అవుతుంది. కానీ ఫలితం శూన్యంగా మిగులుతోంది. పర్యారణ పరిరక్షణ కార్యక్రమాలు కూడా రాను రాను చాలా హాస్యాస్పదంగా తయారవుతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించాలని మనం వేలల్లో పాంప్లెట్లు వేయడం, ఫ్లెక్సీలు, బేనర్లు, కేలండర్లు చేయడం ఈ ఆధునిక కాలంలో హాస్యాస్పదంగా అనిపించడం లేదూ? పర్యావరణ పరిరక్షణ చేయాలని అనే అందరూ నినాదాలు చేసేవారే.. కానీ ముందుకు వచ్చి చేసేదెవరు?

పర్యావరణం కాపాడటం ఏ ఒక్కరి బాధ్యతో కాదు. అది అందరి బాధ్యత, ముఖ్యంగా పిల్లలు ఈ అంశాలను అర్థం చేసుకుని పెద్దలకు సైతం చెప్పాలి. పర్యావరణ పరిరక్షణ కోసం మనం గుండెలు బాదేసుకుని అప్పులపాలు అయిపోవలసిన అవసరం లేదు...మన నిత్యజీవితంలో పర్యావరణాన్ని ఎలా కాపాడాలో ఆలోచిచుకోవాలి. ఇంట్లో కరెంటు ఆదా చేయటం, అవసరం లేనపుడు స్విచ్‌లు ఆఫ్ చేయడం, ప్రకృతి సిద్ధమైన గాలీ, వెలుతురు ఉపయోగించుకోవడం, ప్రజా రవాణా వ్యవస్థ ఉపయోగించుకోవడం, 45 నుండి 55 కిలోమీటర్ల వేగంతో మాత్రమే ప్రయాణించమని పెద్దలకు చెప్పడం (పెట్రోల్ ఆదా కొరకు), అధిక బరువులు వాహనాల మీద వినియోగించవద్దని సూచించడం, సిగ్నల్ వద్ద వేచి ఉండేటపుడు వాహనాన్ని ఆపుచేయమని చెప్పడం, ఇంకా ఇంటిలో వంట చేసేటపుడు ఎల్పీజి సిలిండర్‌ని పొదుపు చేయడానికి రాత్రిపూట రెగ్యులేటర్ ఆఫ్ చేయడం, వంట చేసేటపుడు మూతల పెట్టడం, కుక్కర్ ఉపయోగించడం, వండుకునే ముందు బియ్యం, పప్పులు నానబెట్టటం, చిన్న బర్నర్‌ని ఉపయోగించడం వంటి దైనందిన చర్యల ద్వారా చాలా గ్యాస్‌ని ఆదాచేయవచ్చు. అలాగే ఫంక్షన్లు చేసేటపుడు ప్లాస్టిక్ గ్లాసులు ఉపయోగించకుండా ఉండటం, అరిటాకులు ఉపయోగించడం, క్యారీ బ్యాగుల వినియోగం తగ్గించడం, డియోడ్రెంట్లు, సెంట్లు వాడకుండా ఉండటం, పెరటితోటలు (పట్టణాలలో అయితే కుండీలలో) వంటివి మన జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా పిల్లలు పర్యావరణ పరిరక్షణలో భాగం కాగలుగుతారు. అయితే ఇవన్నీ వ్యక్తిగత స్థాయిలో చేయదగినవి మాత్రమే. ప్రభుత్వాలు కాలుష్య పరిశ్రమలను మూసివేయడం, మైనింగ్‌ని ప్రోత్సహించకపోవడం, అడవుల సంరక్షణ, నదుల, సముద్రాల సంరక్షణ పూర్తిస్థాయిలో గ్లోబల్ వార్మింగ్‌ని తగ్గించడానికి తోడ్పడే అంశాలు. వ్యక్తిగత స్థాయిలో మనం రోజువారీ కర్బన ఉద్గారాలు (మన చర్యలద్వారా విడుదల అయ్యే కాలుష్యం) తగ్గించడం కూడా ప్రాధాన్యత కల అంశం. అప్పుడు సంవత్సరమంతా ఎండాకాలం ఉండకుండా మనం హాయిగా గడపగలిగే అన్ని కాలాలు ఉంటాయన్నది నా అభిప్రాయం."

**బి. హరి**, కార్టూనిస్టు



సర్ ఆర్థర్ కాటన్ జీవిత సాఫల్య పురస్కారం గ్రహీత

**శ్రీమతి కర్రా వెంకటలక్ష్మి** గారికి

# పరిచయ్ అభినందనలు

శ్రీమతి కర్రా వెంకటలక్ష్మిగారు 2014కు ముందు లయ సంస్థలో దాదాపు నాలుగు సంవత్సరాలపాటు ఒక చురుకైన సామాజిక సేవా కార్యకర్తగా పని చేశారు. ఈ క్రమంలో సంస్థలోని యువత మరియు మహిళా సాధికారత విభాగం (పరిచయ) ద్వారా వివిధ శిక్షణలను పొంది, సేవా రంగంలో ఒక చైతన్యవంతమైన కార్యకర్తగా ఎదిగారు. పరిచయ్ విభాగం తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి అభివృద్ధి చేసిన ఒక ఆదివాసీ మహిళా గ్రామాభివృద్ధి సంఘం (సి.బి.ఒ), అయినటువంటి వన నారీ జాగృతి (వనజా)లో సభ్యురాలుగా చేరి, సంస్థ నిర్వహించే అనేక మహిళా మరియు గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో ఒక క్రియాశీలక పాత్రను పోషించడం ద్వారా తన తోటి ఆదివాసీ మహిళలకు ఎన్నో సేవలను అందించారు. ముఖ్యంగా సంస్థ చేపట్టిన ఆదివాసీ మహిళల్లో అక్షరాస్యత అభివృద్ధి కార్యక్రమం ద్వారా తాను చదువు నేర్చుకోవడమే కాకుండా, తరువాత ఆ శిక్షణా కార్యక్రమానికి తానే ఒక రిసోర్స్ పర్సన్ (బోధకురాలు)గా కూడా ఎదిగారు.




గ్రామాల్లో ఎంతో మంది చదువురాని తన తోటి ఆదివాసి మహిళలను గుర్తించి, వారికి చదువు యొక్క ఆవశ్యకతను తెలియజేసి, వారిలో ఆసక్తిని పెంపొందించి, సంస్థ నిర్వహించే అక్షరాస్యతా కార్యక్రమాల్లో వారు పాల్గొనేలా ప్రేరేపించడం ద్వారా, ఎందరో ఆదివాసి మహిళలు నేడు అక్షరాస్యులు కావడానికి ప్రత్యక్ష కారకురాలు అయ్యారు. అలాగే గ్రామాల్లో సంస్థ చేపట్టే సుస్థిర వ్యవసాయం, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల అభివృద్ధి, మహిళా సంక్షేమం, ఆరోగ్యం, మహిళా నాయకత్వ పెంపు వంటి అనేక అంశాలలో కృషి చేశారు. ఒక ప్రక్క సోషల్ వర్కర్‌గా వివిధ పనులను చేపడుతూ, మరో ప్రక్క రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకొని, భర్త బాలరెడ్డి అందించిన ప్రోత్సాహంతో ఒక సమర్థవంతురాలైన రాజకీయ నాయకురాలిగా ఎదిగి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందున్నారు. తన తోటి ఆదివాసి మహిళలకు ఆదర్శప్రాయులు అయ్యారు.

వెంకటలక్ష్మి సామాజిక సేవలను రంపచోడవరం ఆర్.డి.ఒ. 2010లోనే గుర్తించి తగు విధంగా సత్కరించారు. 2014లో ఎం.పి.టి.సి.గా గెలుపొందిన వెంకటలక్ష్మి గారు, తన సమర్థత కారణంగా మండల పరిషత్ అధ్యక్షురాలిగా కూడా ఎంపిక కాబడ్డారు. ఈమె అధ్యక్షురాలిగా ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టారు. మండలంలోని ఆయా గ్రామాల్లో గల ఎన్నో సమస్యలను పరిష్కరించారు. తద్వారా ఎక్కువ మంది ప్రజల మన్ననలను పొందగలిగారు. ఈనేపథ్యంలో వెంకటలక్ష్మి సేవా నిరతిని గుర్తించిన తెలుగు విశ్వ విద్యాలయం మరియు ఫిలాంత్రొఫిక్ సొసైటీ రెండూ కలసి ఈమెకు సర్ ఆర్థర్ కాటన్ జీవిత సాఫల్య పురస్కారం అందజేయడం నిజంగా సంతోషించదగిన విషయం. ఈమె భవిష్యత్తులో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ, మరింతగా ఎదగాలని మరింత మంది ఆదివాసీలకు తన సేవలను అందించగలగాలని ఆశిస్తూ.....



వెంకటలక్ష్మి గారికి ఇవే మా శుభాకాంక్షలు.